అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 12-03-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 | సంచిక : 70 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



గత లోక్‌సభ ఎన్నికల వరకే ఇండియా బ్లాక్

2024 తర్వాత ఎలా ఉండాలనే ఆలోచనలేం లేవు

సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్

కొల్లాం : గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటం జరపాలన్న ప్రత్యేక ప్రయోజనంతోనే 26 బీజేపీయేతర పార్టీలతో కలిసి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్, ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా) రూపొందిందని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పారు. 2024 తర్వాత అది ఎలా వుండాలనే అంశంపై ఎవరికీ ఎలాంటి ఆలోచనలు లేవని అన్నారు. కొల్లాంలో ఆదివారం కేరళ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని హిందూ పత్రికకు ప్రకాశ్ కరత్ ఇంటర్వ్యూ ఇచ్చారు.

"మా పార్టీ సీపీఐ(ఎం) ఇటువంటి తరహాలో సంస్థాగత నిర్మాణాన్ని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే విభిన్నమైన విధానాలు, సిద్ధాంతాలు, వ్యక్తులు కలిగిన 26పార్టీలు కలిసి కేంద్ర స్థాయిలో అటువంటి ఏకీకరణ నిర్మాణాన్ని కలిగి వుండలేవు." అని కరత్ చెప్పారు. సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడానికి ఆ పార్టీలు ప్రయత్నించాయి. కానీ అది సరిగా పనిచేయదని మేం చెప్పాం. కేవలం నేతలందరూ సమావేశమవుతున్నారు అంతే. కొన్ని కమిటీలను ఏర్పాటు చేసినా వాటిల్లో ఏదీ పనిచేయడం లేదు. అఖిల భారత స్థాయిలో చర్చలు జరపడం సాధ్యం కాదు కాబట్టే ఎన్నికల అవగాహన లేదా సీట్ల సర్దుబాటు అనేది రాష్ట్రాలవారీగా వుండాలని మేం చెప్పాం. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ(ఎం) కలిసి పనిచేయలేవు. అలాగే కేరళలో సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు కలిసి పనిచేయలేవు. కాబట్టి, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే రాష్ట్రాల స్థాయిలో ఎన్నికల అవగాహన వుండాలని భావించాం. దానివల్ల మంచి ఫలితాలే వచ్చాయి. బీజేపీ మెజారిటీని కోల్పోయింది. 240సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందువల్ల ఇండియా బ్లాక్ దార్శనికత లేదా దృక్పథం అనేది కేవలం లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే." అని కరత్ స్పష్టం చేశారు.

లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వెనుకపట్టు పట్టింది. ఎందుకంటే గ్రూపులోని పార్టీల మధ్య కలహాలే ...15లో

నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఉదయం 11 గంటలకు ప్రారంభం

- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్




వివరాలు 16లో

ఆర్థిక మాంద్యంలో అమెరికా

కుదేలవుతున్న స్టాక్ మార్కెట్లు | మదుపరుల సంపద రూ.350 లక్షల కోట్లు ఆవిరి | ట్రంప్ వాణిజ్య విధానాలే కారణం

దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో అమెరికా స్టాక్ మార్కెట్ కకావికల మవుతోంది. మదుపరుల సంపద నిలువునా ఆవిరైపోతోంది. ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధంతో అమెరికా స్టాక్ మార్కెట్లు నాలుగు ట్రిలియన్ డాలర్ల మేర నష్టపోయాయి. ఇది బ్రిటన్, ఫ్రాన్స్ జీడీపీల కంటే ఎక్కువేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ అనాలోచిత నిర్ణయాల కారణంగా నాస్‌దాక్ సూచీ నాలుగు శాతం, ఎస్ అండ్ పీ -500 సూచీ 2.7 శాతం నష్టపోయాయి. ఒక దశలో 3.6 శాతం నష్టపోయిన ఎస్ అండ్ పీ -500 సూచీ ఆ తర్వాత కొద్దిగా తేరుకుంది. 2022 తర్వాత అమెరికా స్టాక్ మార్కెట్‌లో ఇదే అత్యంత దారుణమైన రోజని నిపుణులు వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో చిక్కుకుపోతోందని, వాణిజ్య యుద్ధాన్ని ఎదుర్కొంటోందని ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్ అనేక ట్రిలియన్ డాలర్లు నష్టపోతోంది.

తోసిపుచ్చని ట్రంప్... ఇది పరివర్తన దశ అంటూ మేకపోతు గాంభీర్యం



వాషింగ్టన్ : 2022 తర్వాత అమెరికాలో టెక్నాలజీ షేర్ల ధరలు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటిసారి. కేవలం షేర్ల విలువ మాత్రమే కాదు...కార్పొరేట్ బాండ్లు, అమెరికా డాలర్, క్రిప్టో కరెన్సీలు కూడా భారీగా నష్టపోతున్నాయి. ఇంత జరుగుతున్నా ట్రంప్ మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని వీడడం లేదు. సుంకాలకు సంబంధించి తాను అనుసరిస్తున్న విధానాలు దేశానికి ఎంత చేటు తెస్తున్నాయో ఆయన అర్థం చేసుకోవడం లేదు. సుంకాలతో అమెరికాకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందో తెలియదు కానీ అగ్రరాజ్యం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ కూడా దీనిని తోసిపుచ్చడం లేదు. దీంతో మదుపరుల నమ్మకం సడలిపోతోంది. ఫిబ్రవరి 19న జీవితకాల గరిష్ట స్థాయిని తాకిన ఎస్ అండ్ పీ -500 సూచీ ఆ తర్వాత 8 శాతానికి పైగా విలువను కోల్పో యింది. అమెరికా మార్కెట్ల పతనానికి అనేక కారణాలు కన్పిస్తున్నప్పటికీ వాణిజ్య విధానంలో ట్రంప్ తెచ్చిన మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు ప్రధాన కారణాలని లాజర్డ్ సీఈఓ పీటర్ ఓర్స్‌జాగ్ అభిప్రాయపడ్డారు.

అమెరికాకు ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలైన కెనడా, మెక్సికో, యూరో పియన్ యూనియన్ ఇప్పుడు తమ వ్యాపార వ్యూహాలను మార్చు కుంటున్నాయని ఆయన చెప్పారు. మార్కెట్లలో అనిశ్చితి కారణంగా మదుపరులు సురక్షితమైన ట్రెజరీ బాండ్లలో పెట్టుబడులు పెట్టేం దుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అమెరికాలో రాబోయే సంవత్సర కాలంలో మాంద్యం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ అంచనా వేసింది. గతంలో వేసిన వృద్ధి రేటు అంచనా 2.2 శాతాన్ని ఆ సంస్థ 1.7 శాతానికి తగ్గించింది.

ట్రంప్ ఏమన్నారు?

ట్రంప్ వాణిజ్య విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఎంత దారుణమైన ప్రభావం చూపుతున్నాయో తాజా పరిణామాలను గమనిస్తే అర్థమవుతుంది. వాణిజ్య యుద్ధం అమెరికాను మాంద్యంలోకి నెడుతుందని ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ట్రంప్ కూడా ఏమీ చెప్పడం లేదు. అమెరికా మాంద్యం దిశగా వెళుతోందా అని ఫాక్స్ న్యూస్ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానాన్ని దాటవేశారు. 'అలా అంచనాలు వేయడాన్ని నేను ఇష్టపడను. ఇది పరివర్తన దశ. మేము చాలా పెద్ద పని పెట్టుకున్నాము. సంపదను తిరిగి అమెరికాకు తీసుకువస్తున్నాము. అందుకు సమయం పడుతుంది' అని చెప్పుకొచ్చారే తప్ప మాంద్యం అవకాశాలను తోసిపుచ్చలేదు.

హామీలేవీ ఇవ్వలేదు : భారత్

అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తానని తాను ఎలాంటి హామీ ఇవ్వలేదని భారత్ స్పష్టం చేసింది. సుంకాలను తగ్గించేం దుకు భారత్ అంగీకరించిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కేంద్రం స్పందించింది. అలాంటి హామీ ఏదీ ఇవ్వలేదని ఓ పార్లమెంటరీ కమిటీకి తెలియజేసింది. 'సమస్య పరిష్కారానికి సెప్టెంబర్ వరకూ గడువు కావాలని మాత్రమే అడిగాము' అని వివరించింది. రెండు దేశాలు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం దిశగా కృషి చేస్తున్నాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్వాల్ తెలిపారు. తక్షణం సుంకాల సర్దుబాటు కుదుర్చుకునే కంటే దీర్ఘకాల వాణిజ్య సహకారంపై దృష్టి సారిస్తున్నామని ఆయన చెప్పారు.

మాంద్యం చుట్టే చర్చలు

ట్రంప్ స్నేహితుడు, అమెరికా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ షేర్ల ధరలు కూడా పది శాతానికి పైగా పతనమయ్యాయి. అమెరికాలో ఇప్పుడు ఎక్కడ చూసినా మాంద్యం పైనే చర్చలు సాగు తున్నాయి. కెనడా, మెక్సికో, చైనాపై ట్రంప్ విధిం చిన సుంకాలు గత వారమే అమలులోకి వచ్చాయి. దీంతో తన విధానాలపై ట్రంప్ వెనక్కి తగ్గబోరని అందరికీ అర్థమై పోయింది. ఫలితంగా స్టాక్ మార్కెట్‌లో కుదుపులు మొదలయ్యాయి. ఇది ఇన్వెస్టర్లలో అనిశ్చితికి కారణమవుతోంది. బుధవారం విడుదలయ్యే ద్రవ్యోల్బణ సమాచారం కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది తమ సంపద కండ్ల ముందే భారీగా ఆవిరైపోతుండడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.



గ్రూప్-2 టాపర్ ఎన్‌వి హరవర్థన్

447.088 మార్కులతో అగ్రస్థానం

- వడ్లకొండ సచిన్‌కు రెండోస్థానం
- మహిళల్లో వినిషారెడ్డి ప్రథమం
- గ్రూప్-2 జీఆర్‌ఎల్ విడుదల
- 2.36 లక్షల మంది అర్హత : టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం వెల్లడి

వివరాలు 7లో

పేదల భూముల్ని కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

- ఫార్మాసిటీపై సీఎం స్పష్టమైన హామీ ఇవ్వాలి
- భూములను నిషేధిత జాబితాలో పెట్టడమే చట్టవిరుద్ధం : కుర్మిద్దలో బాధిత రైతు సదస్సులో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- రైతు సమస్యలపై కార్యాచరణ రూపొందిస్తాం
- ఫార్మా బాధిత గ్రామాల్లో 20, 21 తేదీల్లో పాదయాత్ర
- 21న కలెక్టరేట్ ముట్టడికి పిలుపు



నవతెలంగాణ-యాచారం

ఫార్మాసిటీ, ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫీల్డ్ రకరకాల పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం పేద రైతుల భూములను గుంజుకొని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్ర చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని, ఫార్మాసిటీపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ...7లో



యువత కోసం రాజీవ్ యువ వికాసం

- మార్చి 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 6 నుంచి పరిశీలన, లబ్దిదారుల ఎంపిక
- ఎంపిక చేసిన వారికి జూన్ 2న మంజూరు పత్రాలు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రూ.6వేల కోట్లతో 5 లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు

దశాబ్ద కాలంగా విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం 15లో.



డిప్యూటీ లీడర్లను నియమిస్తాం

- సభలో సమన్వయంతో ముందుకెళ్లాలి
- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభ, మండలిలో ప్రజాసమస్యలపై ఇంకా ప్రతిభావంతంగా పోరాడేందుకు, సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం మూడు గంటల పాటు జరిగింది. అందులో ఆయన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ...15లో




పాల రైతులకు బకాయి బిల్లులు చెల్లించాలి

మదర్‌డెయిరీ సంస్థ ఆస్తులను నష్టాల పేరుతో విక్రయించొద్దు

- రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మదర్‌డెయిరీ నాలుగు బిల్లులు, విజయ డెయిరీ రెండు బిల్లుల బకాయి మొత్తం రూ.85 కోట్లను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద పాడి రైతులు మంగళవారం పెద్దఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద జీవనోపాధి వనరుగా ఉన్నదన్నారు. ఉపాధినిస్తున్న పాడి ...15లో



పాకిస్తాన్‌లో రైలు హైజాక్

బందీలుగా 182 మందికిపైగా ప్రయాణికులు

- ఆపరేషన్‌లో 20 మంది సైనికులు మృతి?
- ఎయిర్ స్ట్రైక్‌కు రంగం సిద్ధం
- తమదే బాధ్యత అన్న బీఎల్‌ఏ

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లోని వాయవ్య బెలూచిస్తాన్‌లో ప్రయాణికుల రైలును మంగళవారం సాయుధ తీవ్రవాదులు హైజాక్ చేశారు. 182మందికిపైగా ప్రయాణికులను బందీలుగా చేశారు. క్వెట్టా నుంచి పెషావర్‌కు రైలు ప్రయాణిస్తుండగా, బోలన్ జిల్లాలో ఈ దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ తెలిపారు. రైలు డ్రైవర్‌నూ గాయపర్చడంతో నిర్జన ప్రదేశంలో రైలు ఆగిపోయిందని చెప్పారు. కాగా సైనిక బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోగా.. ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో 20 మంది సైనికులు మృతి చెందినట్టు మీడియా కథనాలు వస్తున్నాయి. బందీలను విడిపించు కోవటానికి పాక్ ప్రభుత్వం ఎయిర్ స్ట్రైక్‌కు రంగం సిద్ధం చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. అయితే రైలులో ప్రయాణికుల పరిస్థితి ఎలా వుందో వెంటనే తెలియరాలేదు. మంగళవారం ఉదయం 9గంటల ప్రాంతంలో రైలు క్వెట్టా నుంచి బయలుదేరింది. పెషావర్‌కు చేరుకోవడానికి 30 గంటలకు పైగా సమయం పడుతుంది. పాకిస్తాన్‌లో ఏండ్ల తరబడి తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వేర్పాటువాద బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. అత్యవసర చర్యలు చేపట్టాల్సిందిగా బలూచిస్తాన్ ప్రభుత్వం స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రైలుకు 9 బోగీలు వున్నాయని, దాదాపు 500మంది ప్రయాణికులు వుంటారని రైల్వే కంట్రోలర్ తెలిపారు. అయితే సొరంగం నెంబరు 8లో రైలును సాయుధులు ఆపేశారు. ట్రాక్‌ను పేల్చేసి.. ట్రైన్‌ను హైజాక్ చేశారు. ప్రయాణికులు, సిబ్బందితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నామని కంట్రోలర్ చెప్పారు. సైనిక ఆపరేషన్ ప్రారంభిస్తే బందీలందరినీ ఊచకోత కోస్తామని ముందస్తుగా బీఎల్‌ఏ హెచ్చరించింది. ఈ రక్తపాతానికి పూర్తిగా ప్రభుత్వం, సైన్యానిదే బాధ్యత అవుతుందని ప్రకటించింది. మరోపక్క హోం మంత్రి మొహిసిన్ నక్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకులైన ప్రయాణికులపై దాడులు చేసిన వీరు ఎలాంటి క్షమాభిక్షకు అర్హులు కాదని విమర్శించారు. సీబీ ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితిని విధించారు. అంబులెన్సులు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి వెళుతున్నాయి. రాకెట్లు, రిమోట్ కంట్రోల్ బాంబులు ఉపయోగించి గతంలో రైలు పట్టాలను పేల్చివేసిన చరిత్ర బీఎల్‌ఏకు వుంది. గతేడాది కాలంలో పాకిస్తాన్‌లో తీవ్రవాద దాడుల్లో 1600మంది మరణించారని ఇస్లామాబాద్ కేంద్రంగా పని చేసే విశ్లేషక గ్రూపు పేర్కొంది.

ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం



పార్లమెంట్ సమావేశాలు వదిలి.. విదేశీ టూర్లా..! : ప్రతిపక్షాలు 15లో

కేంద్ర విద్యాశాఖమంత్రి క్షమాపణ చెప్పాలి

- పార్లమెంట్‌లో డీఎంకే ఎంపీల ఆందోళన
- ఆయనకు వ్యతిరేకంగా కనిమొళి ప్రివిలేజ్ నోటీస్

వివరాలు 15లో

యూపీఐ చెల్లింపులపైనా ఫీజు..

కేంద్రం యోచన

వివరాలు 15లో..

ప్రజారోగ్యం కోసం ఎనలేని కృషి చేసిన సురేశ్

జేవీవీ ప్రధాన కార్యదర్శి రాజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజారోగ్య ఉద్యమ నిర్మాణంలో అనుమకొండ సురేశ్ ఎనలేని కృషి చేశారని జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అందించేందుకు నిర్విరామంగా కృషి చేశారని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆరోగ్య సబ్ కమిటీ రాష్ట్ర మాజీ కన్వీనర్ సురేశ్ ప్రథమ వర్ధంతిని జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వరప్రసాద్ అధ్యక్షతన హైదరాబాదులో నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర నాయకత్వం, కుటుంబ సభ్యులు, బంధువులు సురేశ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజా మాట్లాడుతూ పేదలం దరికీ వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యతనీ, దాని సాధన కోసం సురేశ్ ఎంతగానో పోరాడారని గుర్తు చేశారు. వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యతరగతి, సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో లేదని విమర్శించారు. వైద్యాన్ని "కొనలేక" చాలామంది పేదలు జీవితాన్ని అర్థాం తరంగా ప్రాణాలు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న రోగం వచ్చిన కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రులు వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు కూడా కార్పొరేట్ శక్తులకే వంత పాడుతున్నాయనీ, పేదలందరికీ ఉచిత వైద్యం అందించే బాధ్యతల నుంచి క్రమంగా తప్పుకుం టున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఉచితంగా ప్రభుత్వ వైద్యం అందించేందుకు సైన్స్ కార్యకర్తలు కృషి చేయడమే సురేశ్ కు ఘనమైన నివాళి అని అన్నారు.

జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ సురేశ్ తన జీవితాంతం ప్రజా సైన్స్ ఉద్యమానికి పాటు పడ్డారని కొనియాడారు. పేదల వైద్యం కోసం నిస్వార్థంగా సేవ చేశారని చెప్పారు. జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వరప్రసాద్ మాట్లాడుతూ అనేక ఉచిత వైద్య శిబిరాల నిర్వహణకు సురేశ్ చేసిన కృషిని వివరించారు. కరోనా కాలంలో అంతర్జాలం వేదికగా పలువురు వైద్యులతో అనేక వైద్య సెమినార్లు నిర్వహించి, ప్రజలకు ధైర్యాన్ని అందించడంలో సురేశ్ చేసిన సేవలను మరచిపోలేమన్నారు.

ఈ సందర్భంగా సురేశ్ కుటుంబ సభ్యులు, బంధువులు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు సురేశ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సురేశ్ సతీమణి గీత, కూతురు సునయన, అల్లుడు లోక్‌నాథ్ ప్రజా సైన్స్ ఉద్యమానికి తమ వంతు సహకారంగా రూ.ఒక లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, ఎస్వీ లింగస్వామి, ఆనంద్ కుమార్, నాగరాజు, జేవీవీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బురాన్, నాయకులు జెన్నీ, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, నాయకులు చంద్రశేఖర రావు, ఎన్.శ్రీనివాస్, రాహుల్ , విద్యాసాగర్, చాగంటి సాయి, యాదగిరి, పవన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్‌రావుకు హైకోర్టులో ఊరట

నవతెలంగాణ -హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన కేసులో మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం. రఘునందన్ రావుకు హైకోర్టులో ఊరట లభించింది. అధికార యంత్రాంగం నుంచి అనుమతి లేకుండానే నాగార్జున సాగర్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వుట్లపల్లి, పులిచెర్ల గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారని పెద్దవూర ఎంపీడీవో దుబ్బా శ్యామ్ ఫిర్యాదు మేరకు 2021లో కేసు నమోదైంది. ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసులు విచారణ చేపట్టే ప్రత్యేక కోర్టులో కేసు విచారణలో ఉంది. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రఘునందన్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే.లక్ష్మణ్ మంగళవారం విచారించారు. కింది కోర్టులోని కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో బీజేపీ నాయకునిపై ఉన్న కేసును కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేశారు.

ములుగు ఘటనపై రైతు కమిషన్ సీరియస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన సాగుచేసే రైతులు అకారణంగా అనారోగ్యానికి గురవటాన్ని రైతు కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నది. అక్కడ మొక్క జొన్న సాగు చేస్తున్న రైతులు అనారోగ్యానికి గురవుతున్నారు. పశువులు చనిపోతున్నాయి. మొక్క జొన్న సాగుచేసే రైతులకే ఈ విధంగా జరగడంపై రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మొక్క జొన్న సాగుచేసే రైతుల వివరాలు, వేసిన విత్తనం, వాడిన పురుగుమందుల కంపెనీల వివరాలతో కూడిన సమాచారం వెంటనే కమిషన్‌కు చేర్చాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశించింది. దీనిపై బుధవారం కమిషన్ సమీక్షించి ప్రభుత్వానికి ఓ నివేదికను ఇవ్వనున్నట్టు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడే పీజీఈసెట్ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ/ ఎంటెక్‌తోపాటు ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా-డీ(పీబీ) కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్) నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. పీజీఈసెట్ కన్వీనర్ ఎ అరుణకుమారి మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు తుది గడువు మే 19 వరకు ఉందని వివరించారు. జూన్ 16 నుంచి 19 వరకు పీజీఈసెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://pgecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సవాలుగా మారిన ఎన్ఈపీ-2020 అమలు

'త్రిభాషా ఫార్ములా'తో రాజుకున్న వివాదం

తమిళనాడు, కేంద్రం మధ్య మాటల యుద్ధం

పలు రాష్ట్రాల నుంచి వ్యతిరేకత

న్యూఢిల్లీ : కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ, 2020) ప్రస్తుతం దేశంలో తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. మోడీ సర్కారుకు దాని అమలు సవాలుగా మారింది. ముఖ్యంగా, ఎన్ఈపీ తప్పనిసరి చేసిన 'త్రిభాషా ఫార్ములా' తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఆందోళనకు కారణమవుతున్నది. హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రాన్ని తప్పుబడుతున్నది. అయితే, ఏ రాష్ట్రం పైనా హిందీని బలవంతంగా రుద్దటం ఉండదని కేంద్రం అంటున్నది. ప్రస్తుతం ఇది 'కేంద్రం వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం'గా మారింది.

భాషాబోధన గురించి ఎన్ఈపీ ఏం చెప్తోంది?

ఇప్పటి వరకూ అమలులో ఉన్న 1986 విద్యా విధానం స్థానంలో కేంద్రంలోని మోడీ సర్కారు ఎన్ఈపీ, 2020ను తీసుకొచ్చింది. 2030 నాటికి భారతదేశ విద్యా వ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఐదో తరగతి వరకు (ప్రాధాన్యంగా ఎనిమిదో తరగతి మరియు అంతకు మించి) బోధనా మాధ్యమం స్థానిక లేదా మాతృ లేదా ప్రాంతీయ భాషల్లో ఇది తప్పనిసరి చేసింది.

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ చైర్మెన్ కె.కస్తూరీరంగన్ నేతృత్వంలోని నిపు ణులు ఎన్ఈపీ,2020ని రూపొందిం చారు. చిన్నపిల్లలు తమ మాతృ భాషలో చిన్న విషయాలు కాని భావ నలను మరింత త్వరగా నేర్చుకుని గ్రహిస్తారని సూచించారు. "రెండు నుంచి ఎనిమిది సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు భాషలను చాలా త్వరగా నేర్చుకుంటారని పరిశోధన స్పష్టంగా చూపిస్తున్నది. బహుభాషా విధానం యువ విద్యార్థులకు గొప్ప అభిజ్ఞా ప్రయోజనాలను కల్పిస్తుంది" అని ఎన్ఈపీ 2020 డాక్యుమెంట్ తెలియజేస్తున్నది.

ఏఐఎస్ఈఎస్ కనుగొన్నదేమిటి?

భాషలు, బోధనా మాధ్యమం గురించి దేశవ్యాప్తంగా ఎనిమిదో ఆలిండియా స్కూల్ ఎడ్యుకేషన్ సర్వే (ఏఐఎస్ఈఎస్)ను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎన్సీఈఆర్టీ) నిర్వహించింది. మెజారిటీ సంఖ్యలోని స్కూళ్లు బోధనా మాధ్యమంగా తమ మాతృభాషను కలిగి ఉన్నప్పటికీ.. 2022 నుంచి 2009 మధ్య ఈ సంఖ్య పడిపోయిందని ఈ సర్వే గుర్తించింది.

86.62 శాతం స్కూళ్లు ప్రాథమిక దశలో మాతృ భాష ద్వారా బోధన జరుపుతున్నాయి. ఏడో సర్వేలో గుర్తించిన స్కూళ్ల సంఖ్య 92.07 శాతం కావటం గమనించాల్సిన అంశం. గ్రామీణ ప్రాంతాల్లో 87.56 శాతం స్కూళ్లు, పట్టణ ప్రాంతాల్లో 80.99 శాతం పాఠశాలలు బోధనా మాధ్యమంగా తమ మాతృభాషను కలిగి ఉన్నాయి. ఏడు సర్వే ప్రకారం.. ఈ సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో 92.39 శాతం, పట్టణ ప్రాంతాల్లో 90.39 శాతంగా ఉండటం గమనార్హం.



'అమలు తీరు పేలవం'

కేంద్రం, రాష్ట్రాల మధ్య చిచ్చు రేపుతున్న త్రిభాషా ఫార్ములా అమలు పేలవంగా ఉన్నదని విద్యావేత్తలు, నిపుణులు అంటున్నారు. ఉదాహరణకు, 1969లో తమిళంను అప్పటి హర్యానా ముఖ్యమంత్రి బన్సీలాల్ రెండో భాషగా చేశారు. అయితే, తమిళం మాట్లాడేవారు లేకపోవటంతో ఆ భాషను 2010లో దాని హోదా నుంచి తొలగించారు. ఇదేవిధంగా, ఉపాధ్యాయులు దొరకని కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లోని రాష్ట్ర విద్యా శాఖాధికారులు తెలుగు, తమిళంలను లాంగ్వేజ్ ఆప్షన్లుగా అందించలేకపోతున్నారు.

విదేశీ భాషల సంగతి ఏమిటీ?

సెకండరీ స్థాయిలో విదేశీ భాషలు ఉంటాయని ఎన్ఈపీ-2020 పేర్కొంటున్నది. ఇందులో కొరియన్, జపనీస్, థాయ్, ఫ్రెంచ్, జర్మన్, స్పెయిన్, పోర్చ్‌గీసు, రష్యన్ వంటి లాంగ్వేజేస్ ఉంటాయని వివరించింది. వాస్తవానికి విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉన్నది. కాబట్టి, కేంద్రం తీసుకొచ్చిన ఎన్ఈపీ-2020 అమలుపై రాష్ట్రాలు కూడా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాలు ఎన్ఈపీ-2020ని వ్యతికిస్తుండటంతో కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదం నెలకొన్నదని విద్యావేత్తలు అంటున్నారు.

త్రిభాషా విధానం అంటే ఏమిటి?

ప్రస్తుతం దేశంలో, ముఖ్యంగా కేంద్రం, తమిళనాడు మధ్య వివాదానికి దారి తీసిన త్రిభాషా విధానాన్ని ఎన్ఈపీ-2020 ప్రతి పాదిస్తుంది. ఇది 1968లో ప్రకటించిన విధానానికి భిన్నంగా ఉన్నది. ఆనాటి విధానం హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో హిందీ, ఇంగ్లీష్, ఒక ఆధునిక భారతీయ భాష (ప్రధానంగా దక్షిణ భాషల్లో ఒకటి), హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో హిందీ, ఇంగ్లీష్, ఒక ప్రాంతీయ భాషలను స్టడీ చేయటాన్ని నొక్కి చెప్పింది. ఎన్ఈపీ-2020 త్రిభాషా సూత్రం ప్రకారం విద్యార్థులు తమ పాఠశాలలో మూడు భాషలను నేర్చుకోవాలని సిఫారసు చేస్తున్నది. మూడు భాషల్లో కనీసం రెండు భాషలైనా భారత్‌లో ఉండాలని వివరిస్తున్నది. దేశంలోని ఏ రాష్ట్రం పైనా భాషను బలవంతంగా రుద్దటమనేది ఉండదని స్పష్టం చేస్తున్నది. కొన్ని భాషలను ప్రోత్సహిస్తుందని వివరించింది. త్రిభాషా సూత్రంలో ఒక ఆప్షన్‌గా సంస్కృతానికీ ప్రాధాన్యతనిస్తూ స్థానం కల్పించింది. తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం, ఒడియా, అదనంగా పాలీ, పర్షియన్, ప్రాకృతి వంటి క్లాసికల్ లాంగ్వేజేస్ ఆప్షన్లుగా అమలులో ఉంటాయని పాలసీ డాక్యుమెంట్ వివరిస్తున్నది.



మాతృభాషలో నేర్చుకోవటాన్ని ప్రమోట్ చేయటానికి సైన్స్ వంటి హైక్వాలిటీ పుస్తకాలను మాతృ, స్థానిక భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఎన్ఈపీ-2020 పేర్కొన్నది. ఇందుకోసం ఎన్సీఈఆర్టీ 2004లో 104 ప్రాంతీయ భాషలు, మాండలికాలలో డిజిటల్ పుస్తకాల సెట్‌ను విడుదల చేసింది. తమ భాషల్లోకి అనువదించటమనేది సంబంధిత రాష్ట్ర విద్యా పరిశోధక, శిక్షణ కౌన్సిల్ (ఎస్సీఈఆర్టీలు)ల బాధ్యత అని ఎన్సీఈఆర్టీ అధికారులు అంటున్నారు.

కనీసవేతనాల సవరణ గెజిట్లను ప్రచురించండి

హైకోర్టు ఆదేశాలను వెంటనే అమలు పర్చాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కనీస వేతనాల గెజిట్‌లను రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వారాల్లోగా విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించిన నేప థ్యంలో వెంటనే వాటిని ప్రచురించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లలో పదేండ్లకుపైగా కనీస వేతనాల సవరణ జరగలేదనీ, దీనిపై కార్మిక సంఘాలు పోరాడుతున్నా రాష్ట్ర సర్కారు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవోలు సవరించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు వేతనాలు పెంచకుండా డీఏలను కలిపి వేతనాలు పెంచినట్టు మొక్కు బడిగా కొన్ని ముసాయిదా గెజిట్‌లను ప్రచురించిందని తెలిపారు. కనీస వేతనాలు పెంచితే ప్రభుత్వాలపై పైసా భారం పడకున్నా ఎందుకు ముందుకు



రావడం లేదని ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలకు అధిక లాభాలు గడించిపెట్టేందుకు కార్మికులకు వేతనాలు పెంచకుండా పొట్టగొడుతారా? అని నిలదీశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసవేతనాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన కార్మికులకు ప్రయోజనం చేకూరేలా కనీస వేతనాల జీవోలను సవరించాలని కోరారు.

సిబ్బంది కొరతతో ఇబ్బంది

సాంస్కృతిక శాఖలో భర్తీకి నోచని 42 శాతం పోస్టులు



న్యూఢిల్లీ : కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతోంది. దేశవ్యాప్తంగా మ్యూజియంలు, లైబ్రరీలు, అనుబంధ సంస్థలు సహా 42 సబార్డినేట్ కార్యాలయాలను పర్యవేక్షిస్తున్న ఈ మంత్రిత్వ శాఖ తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. ఈ శాఖలోని 42 శాతం పోస్టులు నేటికీ భర్తీ కాలేదు. మంత్రిత్వ శాఖకు మొత్తం 280 పోస్టులు మంజూరు కాగా వీటిలో 79 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. సాంస్కృతిక శాఖకు అనుబంధంగా ఉండే ఏజెన్సీలలో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) కీలకమైనది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న 3,698 వారసత్వ కట్టడాలను పరిరక్షించాల్సి ఉంది. ఈ ఏజెన్సీ కూడా సిబ్బంది కొరతతో కూనారిల్లుతోంది. ఈ నెల 10వ తేదీ నాటికి ఏఎస్ఐలోని 45 శాతం పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దేశ రాజధానిలో ఉన్న నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ (ఎన్‌జీఎంఏ)లో 82, నేషనల్ మ్యూజియంలో 103 పోస్టులు భర్తీకి నోచుకోలేదు.

మంత్రిత్వ శాఖ పరిధిలో దేశంలోని 42 సబార్డినేట్ కార్యాలయాలు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, అనుబంధ సంస్థల్లో మొత్తం 15,276 పోస్టులు ఉండగా వాటిలో 6,516 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తీవ్రంగా ఉన్న సిబ్బంది కొరతను మజ్లిస్ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లోక్‌సభలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఏఎస్ఐలో ఖాళీలను ఆయన ఎత్తిచూపుతూ అరకొర సిబ్బందితో స్మారక చిహ్నాలను పరిరక్షిస్తామని ఎలా హామీ ఇవ్వగలుగుతున్నారని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పందిస్తూ ఖాళీల సమాచారాన్ని యూపీఎస్సీ, ఎస్ఎస్సీ దృష్టికి తీసికెళ్లామని, వాటిపై పరిశీలన జరుగుతోందని తెలిపారు. ఖాళీల భర్తీకి త్వరలోనే నియామకాలు చేపడతామని చెప్పారు.

హిందూత్వ సిద్ధాంతాన్ని ఏఎస్ఐ అమలు చేస్తోందంటూ వస్తున్న ఆరోపణలను షెకావత్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత పది సంవత్సరాల ఎనిమిది నెలలుగా మోడీ ప్రభుత్వం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ (అందరి మద్దతుతో అందరి అభివృద్ధి) అనేతత్వంతో పనిచేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.

జెడ్డాలో అమెరికా, ఉక్రెయిన్ చర్చలు ప్రారంభం



జెడ్డా : అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య ఉన్నత స్థాయి చర్చలు మంగళవారం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో ప్రారంభమయ్యాయి. రెడ్‌సీ ఓడరేవు నగరమైన జెడ్డాలో విలాసవంతమైన హోటల్‌లో సమావేశం ప్రారంభం కాగానే అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో జర్నలిస్టులను చూసి చిరునవ్వు నవ్వగా, ఉక్రెయిన్ అధికారులు మాత్రం ముఖాల్లో ఎలాంటి భావ ప్రకటన లేకుండా కూర్చున్నారు. గత నెల 28న ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య అసాధారణ రీతిలో వాదన జరిగిన నేపథ్యంలో కొత్త దౌత్యానికి నాందీ ప్రస్తావనగా ఈ చర్చలు జరుగుతున్నాయి. నల్ల సముద్రంలో నౌకల రాకపోకలకు వీలుగా కాల్పుల విరమణ, ఖైదీల విడుదల, ఉక్రెయిన్‌లో పౌరుల స్థావరాలపై జరుగుతున్న దీర్ఘశ్రేణి క్షిపణుల దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తాము కోరనున్నట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. కాగా ఎలాంటి రాయితీలను ఇస్తున్నట్లు క్రెమ్లిన్ బహిరంగంగా ప్రకటించలేదు. నాటోలో చేరాలన్న ఆలోచనలను ఉక్రెయిన్ విడనాడితేతనే తాము దాడులు విరమిస్తామని రష్యా తేల్చి చెప్పింది. రష్యా ఆక్రమించిన ప్రాంతాలన్నీ రష్యన్ ప్రాంతాలుగా గుర్తించాలని కూడా డిమాండ్ చేస్తోంది. తాము ప్రత్యేకంగా ఎలాంటి ప్రతిపాదనలతో ఇక్కడకు రాలేదని మార్క్ రూబియో చెప్పారు. ఉక్రెయిన్ ఏం చెబుతుందో వినాలనే వచ్చామన్నారు. ఏం చర్యలు చేపట్టడానికి వారు సుముఖంగా వున్నారో తెలియాలని అన్నారు.

పునర్విభజనపై డీఎంకే సదస్సుకు బీజేడీ

భువనేశ్వర్ : లోక్‌సభ స్థానాల పునర్విభజనపై 22న డీఎంకే నిర్వహించనున్న సదస్సుకు బీజేడీ హాజరుకానుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని డీఎంకే నాయకులు దయానిధి మారన్, తమిళనాడు మంత్రి టిఆర్‌బి రాజాజ శ్రీ పట్నా యక్ స్వయంగా అందించిన ఆహ్వానం తరువాత బీజేడీ అధ్యక్షులు నవీన్ పట్నాయక్ ఈ సదస్సులో పాల్గొనడానికి అంగీకారం తెలిపారు. ఈ విషయాన్ని బీజేడీ ఉపాధ్యక్షులు దేబీ ప్రసాద్ మిశ్రా విలేకరులకు తెలిపారు. 'ఇద్దరు సభ్యుల డీఎంకే ప్రతినిధి బృందం మంగళవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సందేశాన్ని నవీన్ పట్నాయక్‌కు తెలియజేసింది, డీలిమిటేషన్ సమస్యపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశాలపై చర్చల్లో పాల్గొనాలని కూడా అభ్యర్థించారు. కాబట్టి మార్చి 22న జరిగే సమావేశానికి హాజరు కావడానికి నవీన్ తన సమ్మతిని తెలిపారు' అని తెలిపారు. దయానిధి మారన్ మాట్లాడుతూ 'సదస్సుకు పట్నాయక్‌ను సమావేశానికి ఆహ్వానించడానికి వచ్చాం. అన్యాయమైన డీలిమిటేషన్ మన రాష్ట్రాలకు మంచిది కాదనే మా ఆందోళనలు, భయాలను పట్నాయక్‌కు వెల్లడించాం. తమిళనాడు, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పంజాబ్ అనే ఏడు రాష్ట్రాలు డీలిమిటేషన్ ద్వారా తీవ్రంగా నష్టపోతాయి. ఎంపీ స్థానాల్లో మా వాటా తగ్గుతుంది, ఉత్తరాది రాష్ట్రాల వాటా పెరుగుతుంది' అని తెలిపారు.

డైట్ చార్జీలు రూ.96 కోట్ల బకాయిలను

విడుదల చేయండి

సీఎం రేవంత్‌రెడ్డికి జూలకంటి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డైట్, ఇతర చార్జీలు రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ.96 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంగళవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం (బీఏఎస్) ద్వారా ఎస్సీ,ఎస్టీ పేద పిల్లలను జిల్లాల్లో గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం చదివిస్తున్నదని వివరించారు. ఈ స్కీం 1990 నుంచి కొనసాగుతున్నదనిగుర్తు చేశారు. ఒకటి నుంచి పదో తరగతి వరు ప్రయివేటు విద్యాసంస్థల్లో సీట్లు పొందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు పాఠ్యపుస్తకాలు, నోటిపుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు వంటి వాటిని విద్యాసంస్థలే సమకూరుస్తున్నాయని తెలిపారు. మెరిట్ లేకున్నా, ప్రవేశ పరీక్ష పెట్టకుండా నేరుగా లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రయివేటు విద్యాసంస్థల్లోకి రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్నదని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా వాటిని అధిగమించి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని వివరించారు. ఒక్కో విద్యార్థికి గురుకులాల్లో ఏడాదికి రూ.42 వేలు, డేస్కాలర్‌కు రూ.28 వేల చొప్పున చెల్లిస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు ఈ పథకం కింద విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏడాదికి మూడు దఫాలుగా ప్రయివేటు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, ఇతర చార్జీలను సుమారు రూ.96 కోట్లు బకాయిలున్నట్టు తెలుస్తున్నదని వివరించారు. ప్రభుత్వానికి దళిత, గిరిజన విద్యార్థి సంఘాలతోపాటు ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అనేకసార్లు విన్నవించుకున్నా ఇంత వరకు చెల్లించడం లేదని తెలిపారు. ఈ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెల్లించేంత వరకు తల్లిదండ్రులే ఫీజులను చెల్లించాలంటూ ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారనీ, చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదముందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.96 కోట్ల బకాయిలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



కులదురహంకారులకు

తగిన గుణపాఠం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- చిట్యాల

ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు కులదురహంకారులకు గుణపాఠం చెబుతుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయస్థానం, పోలీసు అధికారుల కృషి వల్ల ఈ కేసులో న్యాయం గెలిచిందన్నారు. హంతకుడికి ఉరి శిక్ష, సహకరించిన వారికి యావజ్జీవ శిక్ష పడిందని చెప్పారు. ప్రణయ్ కుటుంబానికి రక్షణగా, దోషులకు శిక్ష పడే విధంగా పని చేసిన వారందరికీ ధన్యవాదాలు, అభినం దనలు తెలిపారు. అయితే, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017లో జరిగిన అంబోజు నరేష్, స్వాతి ఘటనలో పోలీసులుగానీ, ప్రభుత్వంగానీ సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేసు కోర్టులో కొట్టేయబ డిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును హైకోర్టులో అప్పీలు చేసి, కేసు మిస్టరీని ఛేదించాలని డిమాండ్ చేశారు. రాష్టంలో 126 కులదురహంకార హత్యలు జరిగినా, కేసుల దర్యాప్తు విషయంలో ప్రణయ్ హత్య కేసులో తీసుకున్న జాగ్రత్తలు లేకపోవడం విచారకం మన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహిం చాల్సిన బాధ్యత ప్రజాసంఘాల మీదనే కాకుండా, ప్రజా ప్రతినిధులపై, ప్రభుత్వ యంత్రాంగంపై ఉన్నదని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంక రయ్య, నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహా, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్ ఉన్నారు.

సేవ చేస్తుంటే శిక్షిస్తారా ?

- మస్క్ చేసిన తప్పేమిటి?
- 'టెస్లా' బహిష్కరణపై ట్రంప్ ఆక్రోశం
- కారు కొంటున్నానని ప్రకటన

భారీగా పతనమైన టెస్లా షేర్ల ధరలు



వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్)కి నేతృత్వం వహిస్తున్న ఎలన్ మస్క్‌పై అమెరికాలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మస్క్‌కు ట్రంప్ మద్దతు ప్రకటించారు. మస్క్ నిజమైన గొప్ప అమెరికన్ అంటూ కొనియాడారు. బుధవారం ఉదయమే టెస్లా కారు కొనుగోలు చేస్తానని ప్రకటించారు.

'రిపబ్లికన్లు, కన్సర్వేటివ్‌లు, ఘనమైన అమెరికన్లు...అందరికీ నేను చెప్పేదేమంటే మన దేశానికి సాయపడేందుకు ఎలన్ మస్క్ ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన అద్భుతమైన పని చేస్తున్నారు. అయితే రాడికల్ వామపక్ష పిచ్చివాళ్లు తరచుగా చేస్తున్నట్లుగానే ఇప్పుడు కూడా కుమ్మక్కై ప్రపంచంలో అతి గొప్ప కార్ల తయారీ సంస్థల్లో ఒకరైన టెస్లాను చట్టవిరుద్ధంగా బహిష్కరించారు. అది ఎలన్ సంస్థ. ఎలన్‌పై దాడి చేసి ఆయనకు నష్టం కలిగించేందుకు వారు ఈ చర్యకు పూనుకున్నారు' అని ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.గత సంవత్సరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో కూడా తనను దెబ్బ తీసేందుకు వారు ఇలాగే ప్రయత్నించారని ట్రంప్ ఆరోపించారు. కానీ అది ఫలించిందా అని ఎద్దేవా చేశారు. ఎలన్ మస్క్ పట్ల విశ్వాసం వ్యక్తపరచేందుకు, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు కొత్త టెస్లా కారును కొనుగోలు చేయబోతున్నట్లు తెలిపారు. దేశానికి ఎంతో సేవ చేస్తున్న మస్క్ ఇలాంటి పరిణామాలను ఎందుకు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేక్ అమెరికా గ్రేట్ అమెరికా'కు సాయపడేందుకు తన అమోఘమైన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్న మస్క్‌ను ఎందుకు శిక్షించాలని ఆక్రోశించారు. కాగా ట్రంప్ ప్రకటనకు ఎలన్ మస్క్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏం జరుగుతోంది?

ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ నిర్వహిస్తున్న పాత్రను వ్యతిరేకిస్తున్న అమెరికన్లు టెస్లాపై పెద్ద ఎత్తునఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని వివిధ టెస్లా కేంద్రాలు, వాహనాలపై దాడులు జరుగుతున్నాయి. నిరసనకారులు టెస్లా కేంద్రాల వద్ద శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మస్క్ నేతృత్వంలోని డోజ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బడ్జెట్లలో కోత విధించడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వారంతా ప్లకార్డులు చేబూని 'ఇక మస్క్ ఇంటికి పోవాలి' అని నినాదాలు చేస్తున్నారు. ఇదిలావుండగా టెస్లా షేర్ల విలువ ఒక్క సోమవారం నాడే 15 శాతం పతనమైంది. గత కొన్ని సంవత్సరాల కాలంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అమెరికాను మాంద్యం ముంచెత్తబోతోందన్న వదందులు కూడా ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సుంకాల విధానం మార్కెట్‌ను కుదిపేస్తోంది. 2020 తర్వాత టెస్లా షేర్ల ధరలు భారీగా పడిపోయాయి. గత సంవత్సరం డిసెంబర్ 17న ఈ సంస్థ షేర్లు రికార్డు స్థాయిలో 479 డాలర్ల వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇప్పుడు ఆ విలువ సగానికి సగం పడిపోయింది.

అత్యంత కాలుష్య రాజధానిగా ఢిల్లీ

టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లోనే



న్యూఢిల్లీ : భారతదేశంలో అత్యంత కాలుష్యంగా వున్న టాప్ 20 నగరాల్లో 13 నగరాలు భారత్‌లోనే వున్నాయి. వాటిల్లో అస్సాంలోని బైర్నిహట్ ప్రథమ స్థానంలో వుందని మంగళవారం ప్రచురితమైన కొత్త నివేదిక పేర్కొంది. ప్రపంచ నగరాల్లోని వాయు నాణ్యతపై స్విస్ ఎయిర్ టెక్నాలజీ కంపెనీ ఐక్యు ఎయిర్ 2024 సంవత్సరానికి వెలువరించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అంతర్జాతీయంగా ఢిల్లీ అత్యంత కలుషితమైన రాజధాని నగరంగా వుందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన దేశంగా భారత్ 2023లో మూడో స్థానంలో వుండగా, 2024నాటికి మరింత దిగజారి ఐదవ స్థానంలోకి వచ్చింది. ప్రపంచంలోని టాప్ 20నగరాల్లో పొరుగునున్న పాకిస్తాన్‌లో నాలుగు నగరాలుండగా, చైనాలో ఒకటి వుంది. క్యూబిక్ మీటర్‌కు 50.6 మైక్రోగ్రాములు చొప్పున గతేడాది భారత్‌లో పిఎం 2.5 కాన్‌సెంట్రేషన్‌ల్లో ఏడు శాతం క్షీణత నమోదైంది. 2023లో ఇది 54.4 మైక్రోగ్రామ్స్‌గా వుంది. గాలి నాణ్యత ఢిల్లీలో చాలా అధ్వాన్న స్థితికి చేరుకుంది. 2023లో క్యూబిక్ మీటర్ గాలిలో 102.4 మైక్రో గ్రాములుండగా, 2024కి వచ్చేసరికి అది 108.3కి చేరుకుంది. భారత్‌లోని అత్యంత కలుషితమైన నగరాల్లో బైర్నిహట్, ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లాన్‌పూర్, ఫరిదీబాద్, లోని, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్‌నొయిడా, భివాండి, ముజఫర్‌నగర్, హనుమాన్‌ఘడ్, నొయిడాలు వున్నాయి. డబ్ల్యుహెచ్‌ఓ పరిమితి విధించిన కాలుష్యం కన్నా 10రెట్లు అధికంగా వున్న నగరాలు భారత్‌లో 35శాతం వున్నాయని నివేదిక పేర్కొంది. డిస్టిలరీలు, ఉక్కు, స్టీల్ ప్లాంట్లతో సహా స్థానిక ఫ్యాక్టరీల కారణంగా అస్సాం, మేఘాలయ సరిహద్దుల్లో వున్న బైర్నిహట్ నగరంలో అధిక స్థాయిలో కాలుష్యం నెలకొంది.

సంపాదకీయం

కొత్త నిబంధనల దారెటూ?

పైనుండి నరుక్కొచ్చే పనిలో బీజేపీ ఉంది. అందుకు యూజీసీని వాడుకుంటోంది. యూనివర్సిటీల్లో కుల వివక్షపై ఏనాటి నుండో చర్చ ఉన్నా రోహిత్ వేముల, పాయల్ తడ్వీల ఆత్మహత్య తర్వాత దేశంలో ఇది తీవ్రమయ్యింది. 2012 నాటి థోరట్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తుండగా, సంఘ్‌పరివార్ కనుసన్నల్లో రూపొందించిన కొత్త నిబంధనలు అమలు చేయడానికి యూజీసీ ప్రయత్నిస్తోంది. కడుపు కోతకు గురైన తల్లులేమో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

యూనివర్సిటీల్లోని కులవివక్షను తట్టుకోలేక రోహిత్ వేముల, పాయల్ తడ్వీ ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అప్పట్లో దేశం యావత్తును శోక సంద్రంలో ముంచేశాయి. తమలా మరే తల్లీ కడుపు కోతకు

> 2012లో యూజీసీ మాజీ చైర్మెన్ డాక్టర్ సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ ఆనాటి నిబంధనలను రూపొందించింది. విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష అనే అంశంపై విస్తృతంగా అధ్యయనం చేసిన వ్యక్తి ఆయన. కానీ నేడు కొత్త నిబంధనలను రూపొందించిన కమిటీని పరిశీలిస్తే ఇందులోని సభ్యులందరూ కాషాయ దళానికి వారసులే అని తేలింది. పైగా కమిటీలో ఒక్క దళితుడుకి మాత్రమే అవకాశం కల్పించారు. అలాంటప్పుడు ఆ ముసాయిదా ఎవరికి అనుకూలంగా ఉంటుందో ఇట్టే ఊహించవచ్చు. అందుకే మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు ముక్తకంఠంతో దీన్ని వ్యతిరేకిస్తున్నారు.

గురికాకూడదని వారి తల్లులు పోరాటానికి దిగారు. అందులో భాగంగానే 2019 ఆగస్టులో విద్యాసంస్థల్లో వివక్షను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని కొన్ని డిమాండ్లను రూపొందించి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది 2012లో యూజీసీ రూపొందించిన నిబంధనను పటిష్టంగా అమలు చేయడం. ఆరేండ్ల తర్వాత పిటిషన్ ఈ జనవరిలో రెండోసారి విచారణకు వచ్చింది. పిటిషనర్ల డిమాండ్లపై సమాధానం ఎందుకు చెప్పలేదని యూజీసీపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో యూజీసీ గత నెలలో హడావుడిగా తన ముసాయిదా నిబంధనలు విడుదల చేసింది. పాత నిబంధల స్థానంలో వీటిని అమలు చేస్తామంటూ ప్రకటించింది.



తమ పిటిషన్‌లో ఆ తల్లులు గత యూజీసీ నిబంధనలను విశ్వవిద్యాలయాల్లో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అయితే నేటి యూజీసీ వారేమో ఉన్న నిబంధనలను మార్పులు చేసి వాటిని అమలు చేస్తామంటున్నారు. ఇక్కడే అసలు కిటుకు దాగుంది. నిజానికి కొత్త నిబంధనలు రూపొందించాలని వారు కోరలేదు. కోర్టు కూడా కొత్త నిబంధనలను రూపొందించమని యూజీసీకి చెప్పలేదు. సరే, చేసిన ఆ మార్పులైనా కులవివక్షను అంతం చేసేలా ఉన్నాయా అంటే అదీ లేదు. ఉన్న నిబంధనలను కూడా నీరుకారుస్తున్నాయి.

కొత్త నిబంధనల ప్రకారం, చేసిన ఫిర్యాదు తప్పని తేలితే ఫిర్యాదుదారుపై చర్యలు తీసుకోవచ్చంటూ విద్యా సంస్థలకు యూజీసీ ఆదేశాలు జారీ చేసింది. ఇది అత్యంత ప్రమాదకరం. యూనివర్సిటీల్లో వివక్షను రూపుమాపడం కంటే, తప్పుడు కేసులకు జరిమానాలు విధించాలన్న తపనే యూజీసీలో ఎక్కువగా ఉన్నట్టు దీన్ని బట్టి కనిపిస్తోంది. పైగా ఈ నిబంధనను అడ్డుపెట్టుకొని ఫిర్యాదులో వాస్తవం ఉన్నప్పటికీ తప్పుడు ఫిర్యాదుగా చిత్రీకరించే అవకాశం ఉంటుంది. అంతేకాదు అసలు ఫిర్యాదు చేయడానికే భయపడే ప్రమాదమూ లేకపోలేదు. ఇక ఓబీసీల ప్రస్తావనే ముసాయిదాలో లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సమానత్వం సాధించడం కోసం ఏర్పాటు చేసే ఈక్విటీ కమిటీలకు సంబంధించిన నిబంధనలు కూడా ఆందోళన కలిగించేలా ఉన్నాయనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఇలా ఎవరికీ అక్కరకు రాని ఈ కొత్త మార్పులను యూజీసీ ఎవరి ప్రయోజనం కోసం చేసినట్టో!

2012 నాటి నిబంధనల్లో కుల వివక్షను రూపుమాపేందుకు అవసరమైన ఎన్నో క్లాజులు ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో వివక్ష ఎన్ని రకాలుగా జరుగుతుందో స్పష్టంగా వివరించారు. అంతేకాదు కులతత్వం ఎలా వేళ్లూనుకుంటోందో కూడా చెప్పారు. అయితే కొత్త నిబంధనల్లో వీటి ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. నిజానికి మేధావులకు నిలయాలైన విశ్వవిద్యాలయాలను తమ గుప్పెట్లో పెట్టుకొని దేశ వ్యాప్తంగా మతోన్మాదాన్ని పెంచి పోషించాలని బీజేపీ ఎప్పటి నుండో పావులు కదుపుతోంది. ఇప్పటికే యూనివర్సిటీలలో తమకు అనుకూలమైన వారిని వీసీలుగా నియమించుకొని యధేచ్ఛగా తన ఎజెండాను ముందుకు తీసుకెళుతోంది. ఇక యూజీసీనైతే తన ఆధీనంలో ఉంచుకుని ఇష్టానుసారం వాడుకున్నది. దీనికి నిదర్శనమే ఈ కొత్త నిబంధనలు.

వాస్తవానికి 2012లో యూజీసీ మాజీ చైర్మెన్ డాక్టర్ సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ ఆనాటి నిబంధనలను రూపొందించింది. విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష అనే అంశంపై విస్తృతంగా అధ్యయనం చేసిన వ్యక్తి ఆయన. కానీ నేడు కొత్త నిబంధనలను రూపొందించిన కమిటీని పరిశీలిస్తే ఇందులోని సభ్యులందరూ కాషాయ దళానికి వారసులే అని తేలింది. పైగా కమిటీలో ఒక్క దళితుడుకి మాత్రమే అవకాశం కల్పించారు. అలాంటప్పుడు ఆ ముసాయిదా ఎవరికి అనుకూలంగా ఉంటుందో ఇట్టే ఊహించవచ్చు. అందుకే మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు ముక్తకంఠంతో దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా యూజీసీ తన తప్పును సరిదిద్దుకోవాలి. కాషాయ పాలకులకు జీ హుజూర్ అనకుండా స్వతంత్రంగా వ్యవహరించాలి. ఎలాంటి మార్పులు లేకుండా ఆ తల్లులు కోరినట్టు 2012 నాటి నిబంధనలనే పటిష్టంగా అమలు చేయాలి. మరో రోహిత్ వేములను బలికాకుండా, మరో తల్లి కడుపు కోతకు గురికాకుండా చూడాలి.

మెయిల్ @ నవతెంగాణ

రేషన్ కార్డులకు మోక్షమెప్పుడు?

పేదల సంక్షేమం, వివిధ పథకాల అర్హుల గుర్తింపు కోసం ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది. అలాంటి ప్రాధాన్యత ఉన్న రేషన్ కార్డుల మంజూరు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వమైన రేషన్ కార్డులిస్తుందేమోనని ప్రజలు గంపెడాశతో ఎదురుచూస్తుంటే కాలయాపనే కనిపిస్తున్నది. రేషన్ కార్డులు కావాలంటే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఆర్భాటం చేసింది. దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా కార్డుల జారీలో అతీగతి లేదు. దీని మూలంగా పేదలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నలభై లక్షల మందికి పైగారేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా రేషన్ కార్డుల సంఖ్య మాత్రం పెరగటం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాటలు పేపరు ప్రకటనకే పరిమితమయ్యాయి తప్ప కార్డులు మాత్రం వచ్చింది లేదు. రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులను చేసుకోవాలని సర్కార్ చెప్పగా అక్కడ కూడా వంద రూపాయలు ఖర్చు చేసి దరఖాస్తు చేసుకుంటే రేపు,మాపు, ఉగాది పండగకు కార్డులిస్తామంటూ వాయిదాలు వేస్తున్నారే తప్ప పేద ప్రజల సమస్యల్ని అర్థం చేసుకోవడం లేదు.

ఈ పదకొండు సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది నూతనంగా వివాహం చేసుకున్నవారు పెళ్లి తర్వాత ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన కుటుంబాలు లక్షల సంఖ్యలో ఉన్నవి.కాని వారికి నేటికీ రేషన్ కార్డులు లేవు. రేషన్ కార్డు కావాలని తహసీల్దార్ మీసేవా కేంద్రాల చుట్టూ పేదలు చెప్పులు అడిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొత్తగా వివాహం చేసుకుని పిల్లలు పుట్టి సంవత్సరాలు గడుస్తున్నా రేషన్ కార్డులు వారికి లేకపోవడం వల్ల పౌరసరఫరాల ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యం అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టామంటున్న ఆరు గ్యారెంటీ స్కీములతో పాటు పలు సంక్షేమ పథకాలకు అర్హతకు కూడా ఇదే రేషన్ కార్డు తప్పనిసరి చెబుతున్నారు.మరి అలాంటడప్పుడు రేషన్‌కార్డులు ఇవ్వకపోవ్వడం ప్రభుత్వ వైఫల్యమేనని దరఖాస్తుదారులు వాపోతున్నారు.ముఖ్యంగా ప్రభుత్వ సబ్సిడీ స్కీములు, విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫ్యామిలీ, ఇన్కమ్ సర్టిఫికెట్, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ ఇవి గాక అనేక ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే అనేక అవసరాలకు రేషన్ కార్డులేక పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు.పేదలకు ఎంతో అవసరమైన రేషన్ కార్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకుని తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇకనైనా కార్డులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

- మట్టిపెల్లిసైదులు, 8106778287

ట్రంప్ యాభై రోజుల పాలన : మాంద్య భయంతో స్టాక్‌మార్కెట్ల పతనం!



ఎం కోటేశ్వరరావు
8331013288

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారానికి వచ్చి యాభై రోజులు దాటింది. రోజుకొక మాట, ఎప్పుడేం చేస్తాడో తెలియని అనిశ్చితి ప్రపంచాన్నే కాదు, అమెరికాను సైతం ఆవరించింది. ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు 'చెప్పలేను, ఇప్పుడు సంధికాలంలో ఉన్నాం' అన్న ట్రంప్ వ్యాఖ్యతో సోమవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర సంపద విలువ పడిపోయింది. ఈ ప్రభావంతో చైనా, హాంకాంగ్ స్టాక్ మార్కెట్లు కూడా మంగళవారం నాడు పతనమైనా తిరిగి కోలుకున్నట్లు వార్తలు. గత ఏడాది కాలంగా కొంతమంది మాంద్య భయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే ట్రంప్ గెలిస్తే నివారిస్తాడని అనేక మంది ఆర్థికవేత్తలు ఆశలు పెట్టుకున్నారు. వర్తమాన పరిణామాలను బట్టి సందేహమే అని పెదవివిరుస్తున్నారు." జోశ్యాలను నేను అసహ్యించుకుంటాను. మనం చాలా పెద్ద కసరత్తు చేస్తున్నాం గనుక సంధికాలం ఉంటుంది. అమెరికాకు సంపదలను తిరిగి తీసుకువస్తున్నాం, అదే పెద్ద విషయం. అది కొంత సమయం తీసుకోవచ్చు గానీ మనకు ఎంతో గొప్పది." అని ఆదివారం నాడు ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. చైనాపై సుంకాల గురించి మాట మార్చలేదు గానీ మెక్సికో, కెనడాల మీద అమలు జరుపుతానని ఒక మాట, నెల రోజుల వాయిదా అని మరో మాట, అంతలోనే అబ్బే అదేం లేదంటూ చేస్తున్న ప్రకటనలు కొంత గందరగోళానికి దోహదం చేస్తున్నాయి. రానున్న పన్నెండు నెలల కాలంలో మాంద్య అవకాశాలు 15 నుంచి 20శాతానికి పెరిగినట్లు శుక్రవారం నాడు గోల్డ్‌మన్ శాచస్ ప్రకటించింది. ట్రంప్ ప్రకటించిన సుంకాలు అమల్లోకి వస్తే ధరలు,ద్రవ్యోల్బణ పెరుగుదలతో వృద్ధి రేటు దెబ్బతిని మాంద్యంలోకి పోవచ్చని స్టాక్‌మార్కెట్‌లో మదుపుదార్లు భయపడుతున్నారు.

ఉక్రెయిన్ సంక్షోభ ముగింపుకోసం అమెరికా,ఉక్రెయిన్ ప్రతినిధులు మరోసారి మంగళవారం నాడు సౌదీ అరేబియా నగరం జెద్దాలో సమావేశం జరిపారు. సంప్రదింపులకు తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు సోమవారం నాడే అక్కడకు చేరుకున్న జెలెన్‌స్కీ ప్రకటించాడు. యుద్ధం ప్రారంభమైన మరుసటి రోజునుంచే తాము శాంతిని కోరుతున్నామని, కొనసాగటానికి రష్యాయే కారణమని సామాజిక మాధ్యమంలో ఆరోపించాడు. ఒకవైపు మిలిటరీ సాయం, గూఢచార సమాచార అందచేత నిలిపివేసి ఉక్రెయిన్ మీద, దారికి రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తానని రష్యాను ట్రంప్ బెదిరించాడు. తాము ఇరుపక్షాల పట్ల సమవైఖరితో ఉన్నట్లు కనిపించేందుకు ఒక ఎత్తుగడగా ఇలా చేసినట్లు కొందరు చెబుతున్నారు. పుతిన్ దాడులను మరింతగా పెంచినట్లు కనిపిస్తోంది.తమ కురుస్కు ప్రాంతంలో తిష్టవేసిన జెలెన్స్కీ సేనలను అదుపులోకి తెచ్చుకొనేందుకు రష్యా ఏడువైపుల నుంచి చక్రబంధాన్ని బిగిస్తున్నట్లు వార్తలు. దీన్ని బ్రిటన్ మిలిటరీ గూఢచారులు కూడా ధృవీకరించారు. ఉక్రెయిన్ వైపు నుంచి కురుస్కు వచ్చే రోడ్లను మూసివేసినట్లు చెబుతుండగా తమకు ఎలాంటి ముప్పులేదని జెలెన్స్కీ మిలిటరీ ప్రకటించింది. కొద్ది నెలల క్రితం ఉక్రెయిన్ సేనలు ఈ ప్రాంతంలో పదమూడువేల చదరపు కిలోమీటర్ల మేర రష్యా ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాయి. దాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవటం కంటే రష్యా ఉక్రెయిన్ మీద దాడులు కేంద్రీకరించింది. రష్యాతో జరిపే చర్చల్లో తాను ఆక్రమించుకున్న ప్రాంతాన్ని తురుపుముక్కగా వినియోగించు కోవాలని జెలెన్స్కీ చూశాడు. అయితే దాని గురించి పుతిన్ ఎలాంటి ప్రస్తావన తేవటం లేదు. ఫిబ్రవరి నాటికి 800 చదరపు కిలోమీటర్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు ఇప్పుడు మిగిలిన ప్రాంత విముక్తికి కేంద్రీకరించినట్లు వార్తలు. రష్యన్ల మాదిరే క్లిష్టమైన నిర్ణయాలు చేసేందుకు జెలెన్స్కీ సిద్ధం కావాలని జెద్దాకు వస్తూ అమెరికా విదేశాంగ మంత్రి మారియో రూబియో విమానంలో విలేకర్లతో చెప్పాడు.

ఏం జరుగుతుందో చూద్దామన్నట్లుగా ఉన్న ఐరోపా యూనియన్ మంగళవారం నాడే పారిస్‌లో భేటీ అయింది. ముప్పై దేశాలు పాల్గొంటాయని చెబుతున్న ఈ సమావేశాల్లో ఉక్రెయిన్ భద్రత గురించి చర్చించనున్నారు. ఒకవేళ శాంతి ఒప్పందం కుదిరితే రష్యా మరోసారి దాడులు జరపకుండా చూడటం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. శనివారం నాడు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ ప్రపంచ నేతలతో అంతర్జా లంలో మాట్లాడేం దుకు నిర్ణయించారు. కలసి వచ్చే వారితో ఒక కూటమి ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.అమెరికాతో తాము దగ్గర కావటం తమ ప్రయోజనాలకు భంగకరమని బ్రిటన్ భావిస్తున్నదని రష్యన్ విదేశీ గూఢచార సంస్థ ఒకటి పేర్కొన్నది.గూఢచర్య ఆరోపణలతో ఇద్దరు తమ దౌత్యవేత్తలను బహిష్కరిస్తూ రష్యా తప్పుడు ఆరోపణలు చేసిందని బ్రిటన్ ఆరోపించింది. ఇదే తొలిసారి కాదని గతంలో కూడా ఇలాగే చేసిందని పేర్కొన్నది. గతేడాది ఏడుగురు బ్రిటీష్ దౌత్య సిబ్బందిని రష్యా ఇదే ఆరోపణలతో బహిష్కరించింది. తాజా బహిష్కరణకు ముందు లండన్‌లోని రష్యా దౌత్యసిబ్బందిలో ఒకరి నియామకాన్ని రద్దుచేసింది, కార్యాలయ వ్యవహారాలను పరిమితం కావించింది. దీనికి ప్రతిగా రష్యా బ్రిటీష్ దౌత్యవేత్తలను బహి ష్కరించింది.వారు తప్పుడు సమాచారంతో రష్యాలో ప్రవేశించినట్లు తెలిపింది. తొలి రోజుల్లో ఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి ముందుకు వచ్చినప్పటికీ బ్రిటన్ అడ్డుపడినట్లు గతంలో వార్తలొచ్చాయి, అప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు సజావుగా లేవు. తాజాగా ఉక్రెయిన్‌కు మద్దతుగా అనేక దేశాలను బ్రిటన్ సమీకరిస్తున్నది. ఉక్రెయిన్‌కు శాంతి పరిరక్షణ పేరుతో మిలిటరీని పంపితే తీవ్ర పర్యవసానాలు ఉంటాయని, ఆస్ట్రేలియాను అక్కడి రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో హెచ్చరించింది. పశ్చిమ దేశాల బూట్ల చప్పుళ్లను చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నది. తమ గడ్డ నుంచి రిమోట్ ద్వారా ప్రయోగించే 45లక్షల డ్రోన్లను తయారు చేయనున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. వాటిలో బాంబులను పెట్టి సరిహద్దులో లేదా రష్యా ఆధీనంలోని ప్రాంతాల మీద దాడులకు వీటిని వినియోగిస్తారు.

అనూహ్యమైన రాజకీయ పరిణామాల పూర్వరంగంలో చైనా మధ్యవర్తిత్వంతో ఉప్పు నిప్పుగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాన్ రాజీకి వచ్చి సాధారణ సంబంధాలు నెలకొల్పుకుంటున్నాయి. రాజు మహమ్మద్‌బిన్ సల్మాన్ అధికారానికి వచ్చాక అమెరికాకు దూరం జరుగుతూ అంతర్జాతీయ సమావేశాలకు తటస్త వేదికగా తయారవుతున్నారు. అరబ్‌లీగ్ సమావేశాలు అక్కడే జరిగాయి, ఉక్రెయిన్‌పై చర్చలకు సైతం తెరతీశారు. మధ్య ప్రాచ్యంలో తిరుగులేని శక్తిగా కనిపించేందుకు చూస్తున్నారు. అందరూ ఎదురుచూస్తున్న శాంతి కావాలో లేదో ఉక్రెయిన్ తేల్చుకోవాలని సౌదీ చర్చలపై రష్యా స్పందించింది. సముద్ర, వాయుదాడుల నిలిపివేతకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఉక్రెయిన్ ప్రతిపాదించే అవకాశం ఉందని, మరోసారి రష్యా దాడులు జరగకుండా రక్షణ కోసం పట్టుబట్టవచ్చని వార్తలు. గతంలో ఐరోపా యూనియన్ కూడా దీన్నే ప్రతిపాదించింది. వీటిని మాత్రమే సులభంగా పర్యవేక్షించవచ్చని చెబుతున్నారు. ఈ వారంలో అమెరికాతో చర్చలు జరిగే అవకాశం లేదని, ఆవైపు నుంచి ఎలాంటి వర్తమానం రాలేదని రష్యా విదేశాంగశాఖ ప్రకటించింది. వారితో సంబంధాల పునరుద్ధరణ గురించి సంప్రదింపులు ప్రాథమికదశలో ఉన్నాయని రష్యా ప్రతినిధి దిమిత్రి పెట్కోవ్ చెప్పాడు. మార్గం ఎంతో క్లిష్టంగా, సుదీర్ఘంగా ఉందని అయినప్పటికీ రెండు దేశాల నేతలు రాజకీయ సంకల్పాన్ని ప్రకటించారని అన్నాడు.ఉక్రెయిన్‌కు తన స్టార్‌లింక్



ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసిన ఎలన్ మస్క్ ప్రశ్నించిన వారిని 'మీరెంత, మీ బతుకెంత నోరు మూసుకోండి' అంటూ విరుచుకుపడుతున్నాడు.తన సేవలు నిలిపివేస్తే జెలెన్స్కీ సేనలు కుప్పకూలిపోతాయని కూడా అన్నాడు. ఉక్రెయిన్ తరపున స్టార్‌లింక్‌కు రుసుము చెల్లిస్తున్న పోలాండ్ దీని మీద స్పందిస్తూ తాము ప్రత్నామ్నాయ కంపెనీ సేవలను ఎంచుకుంటామన్నది. మస్క్‌కు అంత అహంకారం పనికి రాదని పేర్కొన్నది. స్టార్‌లింక్ లేకపోతే ఉక్రెయిన్ ఎప్పుడో ఓడిపోయి ఉండేదని అమెరికా మంత్రి రూబియో వ్యాఖ్యానించాడు. ఈ పరిణామం తరువాత ఫ్రాంకో-బ్రిటీష్ యూటెల్‌సాట్ కంపెనీ వాటాల ధరలు 650శాతం పెరిగాయి.

సౌదీలో మంగళవారం నాడు జరిగే చర్చలతో వెంటనే తేలేదేమీ ఉండదని వాషింగ్టన్-మాస్కో సంప్రదింపులకు తెరతీస్తాయని, ఈ లోగా రష్యా తాను చేయదలచుకున్నది చేస్తుందని పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి.దానికి నిదర్శనంగా గత కొద్ది రోజులుగా పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. ఈ పూర్వరంగంలోనే ట్రంప్ ఒక ప్రకటన చేస్తూ అవసరమైతే రష్యా మీద కొత్త ఆంక్షలు, సుంకాలు విధిస్తామని ప్రకటించాడు. పుతిన్‌తో కంటే జెలెన్స్కీతో వ్యవహరించటం ఎంతో క్లిష్టంగా ఉందని కూడా అన్నాడు. ట్రంప్ ప్రకటనను రష్యా ఖాతరు చేయలేదు. తర్వాత దాడులను మరింతగా పెంచింది. సరిహద్దుల నుంచి రష్యా రేపే వెళ్లిపోతుందని తాము అనుకోవటం లేదని, కాల్పుల విరమణ కొన్ని నెలలు, సంవత్సరాలు ఉన్నప్పటికీ తమ తరువాత భద్రత గురించి ఉక్రెయిన్ ఆలోచిస్తున్నది. కొద్ది రోజుల క్రితం సౌదీలో జరిగిన చర్చల్లో తాత్కాలిక కాల్పుల విరమణకు షరతులతో రష్యా సుముఖత చూపింది. అంతిమంగా కుదరాల్సిన శాంతి ఒప్పందంలో ఉండాల్సిన అంశాల గురించి ముందే వెల్లడించాలని, ఏయే దేశాలు భాగస్వాములౌతాయి, శాంతి పరిరక్షణ ఎలా జరుగుతుంది అన్నది స్పష్టం కావాలని షరతులు పెట్టింది. ఉక్రెయిన్ గడ్డపై నాటో దళాల ఏర్పాటును వ్యతిరేకించింది. ఆ తర్వాతే శాంతి పరిరక్షణకు అంగీకరించే దేశాలతో కూటమి ఏర్పడాలని ఐరోపా యూనియన్ ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.చైనా, భారత్ వంటి దేశాలతో కూడినది తమకు అనువుగా ఉంటుందనే సంకేతాలను రష్యా పంపింది.

అమెరికాతో సహా ప్రపంచం మొత్తాన్ని పుతిన్ వంగదీశాడని, విజయం సాధించాడని మీడియా పండితులు వాపోయారు. నాలుగోయేటా ప్రవేశించిన ఉక్రెయిన్ సంక్షోభంలో ఎటువైపు ఎందరు మరణించారన్నది ఇప్పటికీ వెల్లడికాలేదు. పశ్చిమ దేశాలు లక్షా యాభైవేల నుంచి రెండులక్షల మంది రష్యా సైనికులు మరణించినట్లు చెబుతుండగా ఇంతవరకు 5,937 మంది మరణించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది.ఉక్రెయిన్ అధికారికంగా చెప్పినదాని ప్రకారం 45,100 మంది మరణించగా 3.9లక్షల మంది గాయపడ్డారు. మొత్తం 80లక్షల మంది పౌరులు విదేశాలకు శరణార్థులుగా వెళ్లటం గానీ తమ నెలవులు తప్పినట్లు చెబుతున్నారు. ఊహించని మలుపులు తిరుగుతున్న ఈ సంక్షోభంలో ఇంతకాలం రష్యాను దురాక్రమణదారుగా వర్ణించిన అమెరికా భద్రతా మండలిలో గతనెలలో ప్రవేశపెట్టిన అలాంటి తీర్మానాన్ని వీటో చేయటం విశేషం. నాటో కూటమిలో ఒక్క ఐరోపా దేశాలు మాత్రమే రష్యాను వ్యతిరేకిస్తున్నాయి. తమ రక్షణకు హామీ ఇవ్వకపోతే ఖనిజాల ఒప్పందం మీద సంతకం చేసేది లేదంటూ ట్రంప్ సమక్షంలో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌తో పదినిమిషాల పాటు జెలెన్స్కీ వాదులాటకు దిగి వెళ్లిపోయాడు. తర్వాత మెత్తబడి మరోసారి అమెరికాతో చర్చలకు వచ్చాడు. రష్యా వైఖరిలో ఎలాంటి మార్పులు లేవు. తమ స్వాధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలను తిరిగి అప్పగించేది లేదని, వాటిని స్వతంత్ర దేశాలుగా గుర్తించాలని పుతిన్ పట్టుబడుతున్నాడు. వాటి మీద ఆశలు వదులుకోవాలని ట్రంప్ కూడా జెలెన్స్కీకి చెప్పాడు. ఈ పూర్వరంగంలో సౌదీ చర్చలు ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారితీసేది ఎవరూ చెప్పలేని స్థితి నెలకొన్నది. ■

> ఉక్రెయిన్‌కు తన స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసిన ఎలన్ మస్క్ ప్రశ్నించిన వారిని 'మీరెంత, మీ బతుకెంత నోరు మూసుకోండి' అంటూ విరుచుకుపడుతున్నాడు.తన సేవలు నిలిపివేస్తే జెలెన్స్కీ సేనలు కుప్పకూలిపోతాయని కూడా అన్నాడు. ఉక్రెయిన్ తరపున స్టార్‌లింక్‌కు రుసుము చెల్లిస్తున్న పోలాండ్ దీని మీద స్పందిస్తూ తాము ప్రత్నామ్నాయ కంపెనీ సేవలను ఎంచుకుంటామన్నది.మస్క్‌కు అంత అహంకారం పనికి రాదని పేర్కొన్నది. స్టార్‌లింక్ లేకపోతే ఉక్రెయిన్ ఎప్పుడో ఓడిపోయి ఉండేదని అమెరికా మంత్రి రూబియో వ్యాఖ్యానించాడు. ఈ పరిణామం తరువాత ఫ్రాంకో-బ్రిటీష్ యూటెల్‌సాట్ కంపెనీ వాటాల ధరలు 650శాతం పెరిగాయి.

> అనూహ్యమైన రాజకీయ పరిణామాల పూర్వరంగంలో చైనా మధ్యవర్తిత్వంతో ఉప్పు నిప్పుగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాన్ రాజీకి వచ్చి సాధారణ సంబంధాలు నెలకొల్పుకుంటున్నాయి. రాజు మహమ్మద్‌బిన్ సల్మాన్ అధికారానికి వచ్చాక అమెరికాకు దూరం జరుగుతూ అంతర్జాతీయ సమావేశాలకు తటస్త వేదికగా తయారవుతున్నారు. అరబ్‌లీగ్ సమావేశాలు అక్కడే జరిగాయి, ఉక్రెయిన్‌పై చర్చలకు సైతం తెరతీశారు. మధ్య ప్రాచ్యంలో తిరుగులేని శక్తిగా కనిపించేందుకు చూస్తున్నారు. అందరూ ఎదురుచూస్తున్న శాంతి కావాలో లేదో ఉక్రెయిన్ తేల్చుకోవాలని సౌదీ చర్చలపై రష్యా స్పందించింది. సముద్ర, వాయుదాడుల నిలిపివేతకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఉక్రెయిన్ ప్రతిపాదించే అవకాశం ఉందని, మరోసారి రష్యా దాడులు జరగకుండా రక్షణ కోసం పట్టుబట్టవచ్చని వార్తలు.

మత విద్వేష దాడులకు ప్రతిఘటన

సంఘ పరివార్ రాజకీయ వ్యవస్థలోకి అంతకంతకూ ఎక్కువగా మతతత్వ విషాన్ని ఎక్కిస్తున్నది. సామాన్య జనంలో, అధికార యంత్రాంగంలో పెరుగుతున్న దాని మద్దతుదారులు ముస్లింలపై లెక్కలేనన్ని దాడులకు కారణమవుతున్నారు. ఈ దాడులకు పిల్లలు, శిశువులు కూడా లక్ష్యాలుగా మారుతున్నారని ఇటీవలి ఘటనలు వెల్లడించడం మరీ విషాదకరం.

మహారాష్ట్ర సింధుర్గ్ జిల్లాలో చిన్న పట్టణం మాల్వన్‌లో పదిహేనేళ్ల వయసుగల ఒక ముస్లిం కుర్రాణ్ని పోలీసులు నిర్బంధించారు. అతని తల్లిదండ్రులను కూడా అరెస్టు చేశారు. వారికి వున్న చిన్నషాపును మునిసిపల్ కార్పొరేషన్ ఫిబ్రవరి 25న నేలమట్టం చేసింది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్.ఐ.ఆర్ దీనంతటికి ఆధారమైంది. తాను ఆ బాలుని ఇంటి ముందు నుంచి పోతుండగా ఆ అబ్బాయి భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ తిలకిస్తూన్న సమయంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు వినిపించాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాడూ బొంగరం లేని ఈ ఫిర్యాదు ఎలాంటిదో తెలిసి కూడా ఎలాంటి దర్యాప్తు జరపకుండానే పోలీసులు ఆ బాలుడి ఇంటికి వచ్చారు. భయంతో హడలిపోయిన ఆ అబ్బాయిని బలవంతంగా లాక్కుపోయారు. అతని తల్లి దండ్రులను జైలుకు పంపేసి అతన్ని మాత్రం పరిశీలన గృహానికి చేర్చారు. భారతీయ న్యాయ సంహిత 196వ సెక్షన్ (అంటే మతం ప్రాతిపదికగా వివిధ తరగతుల మధ్య శతృత్వం సృష్టించడం), సెక్షన్ 1973(5) (జాతీయ సమైక్యతకు హాని చేసే ఆరోపణలు, నిర్ధారణలు చేయడం), సెక్షన్ 3(5) (ఒక పథకం ప్రకారం వేర్వేరు వ్యక్తులు అనేకమంది కలిసి చర్యలు చేపట్టడం) కింద వారిపై ఆరోపణలు చేశారు. మైనార్టీలకు వ్యతిరేకంగా సిగ్గుచేటైన రీతిలో పద్ధతి ప్రకారం నిరంతరాయంగా బనాయించబడుతున్న కేసులు ఇవే. నిజానికి వీటికి అసలైన కారకులుగా వున్న హిందూత్వ విద్వేష ప్రచారకులను మాత్రం యథేచ్ఛగా వదిలివేస్తున్నారు.



PEOPLE'S DEMOCRACY

విధ్వంసంతో భయోత్పాతం

ఆ మరుసటి రోజున కొంతమంది మోటారు సైకిల్ ప్రదర్శన జరిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ కుటుంబాన్ని వుంటున్న చోటు నుంచి తరిమేయాలని వారు కోరారు. అదేరోజు వారి తుక్కు కొనుగోలు దుకాణాన్ని ధ్వంసం చేశారు. ఆ తల్లిదండ్రులకు బెయిల్ రాగా ఆ పిల్లవాడిని మామయ్యకు అప్పగించారు. అయితే వారి కష్టాలు అంతటితో ముగియలేదు. వారికి అసలే జీవనోపాధి లేకుండా పోయింది. వారి పిల్లాడు భయోత్పాతంతో హడలిపోయి నోరు తెరచి మాట్లాడటానికే జంకుతున్నాడు. కాగా ఈ ఘటన నుంచి సాధ్యమైనంత రాజకీయ లబ్ధి పొందడాని స్థానిక బీజేపీ ఎమ్మెల్యే నిలేష్ రాణే ప్రయత్నిస్తున్నారు. ఆ బాలుడి తండ్రి అత్యంత అనుమానాస్పదమైన వ్యక్తి అనీ, ఆ జిహాదీని జిల్లా నుంచి పంపించేయడానికి తను చేయగలిగిందంతా చేస్తానని చిందులు తొక్కుతున్నారు.చిన్న పిల్లలు విషపూరితమైన మతదాడులకు బలవుతున్నారనేది ఒకటైతే అతన్ని అరెస్టు చేసిన పోలీసులు అమానుషంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. మునిసిపల్ అధికారులు అతని తండ్రి దుకాణాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ముందుగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోకుండా బుల్డోజర్లు వాడరాదనే సుప్రీంకోర్టు తాజా తీర్పును కూడా తోసి రాజని ఈ విధ్వంసానికి పాల్పడ్డారు.

పసికందు బలి

మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్టా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ మరురోజు ఇరు మతాలకూ చెందిన అనేకమంది గ్రామస్తులు దీనిపై ఎస్.పి కార్యాలయం ముందు ప్రదర్శన జరపగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది.

పొంచిన ప్రమాద సంకేతం

మతతత్వ విద్వేషంతో పోలీసు సిబ్బంది అమ్మ చేతుల్లోని అమాయక కసికందుపై అమానుషమైన నేరానికి పాల్పడ్డం ఓ ప్రమాదకర సంకేతం. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్, రాష్ట్ర కార్యదర్శి కిషన్ పరీఖ్‌ల నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం మార్చి 4న అల్వార్‌లో ఆ కుటుంబాన్ని సందర్శించి పోలీసులు ఘోర నేరానికి పాల్పడినట్టు ధృవీకరించింది. అపరాధులైన పోలీసులపై వెంటనే చర్య తీసుకోవాలనీ, హత్యానేరం నమోదు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు.అధికార యంత్రాంగం సుప్రీంకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడానికి సిద్ధపడటం, మహిళలు, శిశువులపై పోలీసు సిబ్బంది నేరాలకు పాల్పడటం జరుగుతున్న వేళ వారికి వ్యతిరేకంగా ప్రజల నిరసన ప్రజ్వరిల్లాల్సిన అవసరముంది. సంఘ పరివార్ తీసుకొస్తున్న ఈ విభజన రాజకీయాలను గట్టిగా తిప్పికొట్టవలసిన అవసరం ఎప్పటికంటే ఇప్పుడు మరింత తక్షణావసరంగా ముందుకొస్తున్నది. అల్వార్ అమానుషం నేపథ్యంలో ఆ అభాగ్య ముస్లిం కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రజాస్వామిక శక్తులన్నీ ఒక్కుమ్మడిగా కదలవలసి వుంది.

> మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్టా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' మార్చి5 సంపాదకీయం)

రైళ్లలో మిడిల్ బెర్తులను తొలగించాలి

భారతీయ రైల్వేశాఖ మారుతున్న కాలానికి అనుగుణంగా రైళ్లలో కూడా ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యవస్థలను నెలకొల్పుతున్నది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. దేశంలో రైళ్లు ప్రవేశపెట్టినప్పుడు మూడో తరగతి బోగీలు కూడా ప్యాసింజర్ రైళ్లలో ఉండేవి. ఇందులో కూర్చోవడానికి సీట్లు కూడా ఉండేవి కావు. ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ప్రస్తుతం జనరల్, స్లీపర్, థర్డ్ , సెకండ్, ఫస్ట్ ఏసీ క్లాస్ బోగీలతో రైళ్లు నడుస్తున్నాయి. గతంలో జనరల్ బోగిలో కట్టె చెక్కలతో కూడిన సీట్లుండేవి. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా వాటిని కూషన్ సీట్లుగా మార్చారు. కానీ స్లీపర్, థర్డ్, ఏసీ క్లాస్ బోగిల్లో మార్పులు తీసుకుని రాకపోవడం వల్ల ప్రయాణికులు అవస్తలు పడుతున్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలో పెనుమార్పులు చోటుచేసుకోవడం వలన కొంతమంది ఐపాడ్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు విరివిగా ఉపయోగించుకుంటున్నారు. ఫలితంగా లోయర్ మిడిల్ బెర్త్‌ల్లో ప్రయాణం చేయడం కష్టతరమవుతున్నది. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఇతర ఒత్తిళ్ల వలన ప్రజలు ప్రయాణంలో కూడా విశ్రాంతిని కోరుకుంటున్నారు. అందుకని స్లీపర్ , థర్డ్ ఏసీ బోగిలను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో టూ టైర్ స్లీపర్, సెకండ్ ఏసీ బోగిలను ఏర్పాటు చేయాలి. టిక్కెట్ ధరలు కూడా అధికంగా వసూలు చేయ కుండా నిర్దిష్ట ధరలు నిర్ణయిస్తే ప్రయాణికులు ఎక్కువగా ఆకర్షితులై రైళ్లలో ప్రయాణం చేయుటకు ఉత్సాహం చూపుతారు.

- డి.రాంచందర్ రావు, 9849592958

వ్యవసాయ యాంత్రీకరణలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం

- స్వల్పకాలిక రకాల సాగుతో వడగడ్లల నుంచి రక్షణ పొందొచ్చు
- పొలం నుంచి రైతులు నేరుగా మాట్లాడొచ్చు : రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులు, అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడిన మంత్రి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా చిన్న, సన్నకారు రైతులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి పవర్ టిల్లర్స్, పవర్ వీడర్, రోటోవేటర్, ట్రాక్టర్‌తో నడిపే పరికరాలు, డ్రైవాన్ (స్ప్రేయర్స్ మొదలైన వ్యవసాయ పనిముట్లను సబ్సిడి మీద అందివ్వాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ యాస్మిన్‌భాషాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితులలో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి రైతుల చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రాజేంద్రనగర్ పరిశోధన స్థానం నుంచి ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు వివరించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ఆరుతడి పద్ధతిలో వరి పంటకు నీరు అందించాలనీ, దీనివల్ల నీటి ఎద్దడిని అధిగమించడంతో పాటు, అధిక దిగుబడులు కూడా సాధించడానికి అవకాశముంటుందని సూచించారు. స్వల్పకాలిక వరి వంగడ రకాలను నవంబర్‌లోనే సాగుచేస్తే మార్చి మొదటి వారం వరకు వరికోతకు వచ్చే అవకాశముంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..శాస్త్రవేత్తలు చెప్పినట్టు రైతులు ముందస్తు ప్రణాళికతో సాగుచేసుకుంటే నీటి ఎద్దడిని అధికమించడంతో పాటు వడగళ్ల వర్షం వంటి విపత్తుల నుండి కూడా వరి పంటను రక్షించుకోవచ్చునని రైతులకు సూచించారు. మార్క్ ఫెడ్ ద్వారా నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లు నాలుగేండ్లుగా ఉపయోగంలో లేదనీ,



ఈ ఏడాది జిన్నింగ్ పనిని ఆరంభించామని చెప్పారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఉన్న గోదాములు వంద శాతం పూర్తిస్థాయిలో వినియోగంలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న కందులు, శనగలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు మొదలైన పంటల కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఐదేండ్లుగా టీజీ సీడ్స్ నిర్వహణ సరిగా లేకపోవడంతో సంస్థ నష్టాల్లోకి వెళ్లిందని టీజీ సీడ్స్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది సంస్థ ద్వారా ఉత్పత్తి చేసిన సీడ్స్‌ను రైతులకు సరసమైన ధరలో అందించగలిగామనీ, ఐదేండ్లుగా సీడ్స్‌ను నాన్‌సీడ్స్‌గా అమ్మినందుకే దాదాపు రూ.90 కోట్లు నష్టం వచ్చిందని తెలిపారు. సీడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ద్వారా నాణ్యమైన సన్నరకాల విత్తనాలను రైతులకు అందించేందుకు తగుచర్యలు తీసుకోవాలని డైరెక్టర్‌కు మంత్రి తుమ్మల సూచించారు. కందులు, మినుములు, సన్ ఫ్లవర్, శనగలు మొదలైన పంటల విషయంలో నాణ్యమైన విత్తనాలను సీడ్ కార్పోరేషన్ ద్వారా అందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, సీడ్ కార్పోరేషన్ ఎమ్‌డీ యాస్మిన్ బాషా, సీడ్ సర్టిఫికేషన్ ఎమ్‌డీ కేశవులు, మార్క్ ఫెడ్ ఎమ్‌డీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్పౌజ్ బదిలీలు చేపట్టాలి

- విద్యాశాఖ కార్యదర్శికి ఆర్‌యూపీపీటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవోలో భాగంగా స్పౌజ్ బదిలీలను చేపట్టాలని ఆర్‌యూపీపీటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులకు స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలని కోరారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో వారికి అవకాశం కల్పించలేదని తెలిపారు. బదిలీలు జరగని వారిలో సుమారు 80 శాతం మంది మహిళా ఉపాధ్యాయులే ఉన్నారని పేర్కొన్నారు. వారు కుటుంబాలను వదిలి మూడేండ్లకుపైగా సుమారు 200 కిలోమీటర్ల నుంచి 300 కిలోమీటర్ల దూరం ప్రయాణాలు చేస్తున్నారని వివరించారు. దానివల్ల మహిళలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలను సమతుల్యం చేయడంలో ఎంతో ఒత్తిడికి లోనవుతున్నారని పేర్కొన్నారు. అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులందరికీ స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలని కోరారు.

నేడు పీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీఈసెట్) నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. ఈ మేరకు పీఈసెట్ కన్వీనర్ ఎస్ఎస్ దిలీప్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో పీఈసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే 24వ తేదీ వరకు అవకాశముందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 30 వరకు సమర్పించొచ్చని వివరించారు. జూన్ 11 నుంచి 14 వరకు పీఈసెట్ దేహదారుఢ్య పరీక్షలతోపాటు నైపుణ్య పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

సవరణ

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (Arcil)
ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. CIN: U65999MH2002PLC134884 / www.arcil.co.in
బ్రాంచ్ చిరునామా: ఆఫీస్ నెం.207, భువన టవర్, మంజు థియేటర్ పక్కన, సిఎంఆర్ ఎక్స్‌క్లూజివ్ పైన, పాట్నీ, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
ఫోన్: 040-66028010/11/12/13/14, మొబైల్: 9642490456

ఈ సవరణను 05.02.2025న హైదరాబాద్‌లోని నవ తెలంగాణ-తెలుగు ఎడిషన్‌లలో ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకపు నోటీసుకు జారీ చేయబడింది.
రుణగ్రహీత మహాబ్ బిక్యాన్ ఖాన్‌కు సంబంధించిన వేలం ప్రకటనలో, దయచేసి ఈ క్రింది వాటిని సవరించి చదవడానికి గమనించండి:

రిజర్వు ధర	కొరకు	Rs.32,25,000/- సమయం: 12.00 Noon
	చదావల్సింది	Rs.32,51,000/- సమయం: 04.00 P.M.

తేది.ఫిబ్రవరి 05, 2025న ప్రచురించబడిన ఇ-వేలం నోటీసులో పేర్కొన్న అన్ని ఇతర వివరాలలో మార్పులు లేవు.
తేదీ: 12 మార్చి 2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి

డెట్స్ రికవరి అప్పిలేట్ ట్రిబునల్, కోల్‌కత్తా
9 ఓల్డ్ పోస్టాఫీస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కత్తా-700001
Appeal No.10 of 2025
(సెక్యూరిటైజేషన్ అప్లికేషన్ నెం.275 ఆఫ్ 2019 ప్రకారం)

ఇండియన్ బ్యాంక్ ...అప్పెలెంట్
వర్సెస్
ఎస్ రమణయ్య నాయుడు & అదర్స్ ....రెస్పాండెంట్స్
టు,
సూదలగుంట షుగర్స్ లిమిటెడ్, ప్రభాగిరిపట్నం, పొదలకూరు మండలం, డోర్ నెం.4/86/1, పద్మావతిపురం, నెల్లూరు జిల్లా-524001 (రెస్పాండెంట్ నెం.2)

సమ్మను

1. ఏదైతే, పైన పేర్కొన్న అప్పెలెంట్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధన 18 ప్రకారం గౌరవ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ వారు, మరి ఇతర ఉపశమనం కోసం జారీ చేసిన ఆదేశాలపై అప్పీల్ దాఖలు చేశారు. ఇందుమూలంగా తమరికి తాఖీదు ద్వారా తెలియజేయునది ఏమనగా తమరు మా ఎదుట హాజరు కావాలి మరియు తమరి యొక్క రిటెన్ స్టేట్‌మెంట్‌ను గౌరవ ట్రిబ్యునల్ ఎదుట తేది:20-03-2025న గం.10-30 నిమిషాలకు లేదా గౌరవ ట్రిబ్యునల్ వారి యొక్క సౌకర్యవంతమైన సమయంలో తమరి యొక్క క్లెయిమ్‌పై సమాధానం నిమిత్తం దాఖలు చేయాల్సి ఉంటుంది.
2. ఒకవేళ తమరు ఏమైనా డాక్యుమెంట్లను సమర్పించదలచినట్లయితే తమరి యొక్క రిటెన్ స్టేట్‌మెంట్‌తో పాటుగా సమర్పించాల్సి ఉంటుంది.
3. గౌరవ ట్రిబ్యునల్ ఎదుట హాజరయ్యే క్రమంలో తమరి యొక్క రిజిస్టర్డ్ చిరునామాతో పాటుగా మీ యొక్క మెమో ఆఫ్ అప్పియరెన్స్ నేరుగా లేదా తమరి యొక్క ప్లీడర్/ అడ్వొకేట్ ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది.
4. దయచేసి ఈ నోటీసు ద్వారా తమరు గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఒకవేళ తమరు దిగువ పేర్కొన్న తేదీ రోజున గైర్హాజరైనట్లయితే మీ యొక్క హాజరు లేకున్నప్పటికీ విచారణ చేపట్టబడునని తెలియజేయనైనది.

గౌరవ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు నా ద్వారా 11,మార్చి, 2025 తేదీన ఇవ్వబడిన నోటీసు
అధికారి సంతకం
సమ్మన్లు జారీ చేసేందుకు నియమితులైన అధీకృత అధికారి

ది ఆదర్శ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్‌ఆఫీస్: # 1-251/1, MPR కాంప్లెక్స్, షాపూర్ నగర్, జీడిమెట్ల, హైదరాబాద్ -55.
ఫోన్: 040-42769999. Email:manager.operations@adarshbank.com

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

దిగువ తెలిపిన గడువు దాటి బకాయిగా ఏర్పడిన గోల్డ్ లోన్ లకౌంట్‌కు చెంది, బ్యాంకునకు తనఖా పెట్టబడిన బంగారు ఆభరణములు తేది: 27-03-2025 (గురువారం) రోజున మధ్యాహ్నం 2.00 గం.లకు ది ఆదర్శ్ కో-పరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, TGIIC కాలనీ బ్రాంచ్ కామన్ ఫెసిలిటీ సెంటర్, జీడిమెట్ల పోస్ట్ ఆఫీస్ వెనుక, ఐ.డి.ఏ. జీడిమెట్ల, హైదరాబాద్ -500055 నందు బహిరంగవేలం వేయబడును.

S.No	బ్రాంచ్ పేరు అకౌంట్ నెం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా	ఆభరణములు	మొత్తం స్థూల బరువు గ్రాములలో
1	SR Nagar 100230581058225	కవిగారి లక్ష్మీ రాఘవేంద్ర చక్రవర్తి C/o.K. శైలజ, 6-264/11/ASR, దుర్గ ఎస్టేట్స్, బ్యాంక్ కాలనీ,కుత్బుల్లాపూర్, హైదరాబాద్ -500055	ఒక వరుస గొలుసు -1	10.5
2	Jeedimetla Village 100330581062552	శ్రీ జంగయ్య నరసిని S/O. ఎన్. పుల్లయ్య, ప్లాట్ నం. 5404, జనప్రియ మహా నగర్, 4వ అంతస్తు, 5వ బ్లాక్, మీర్‌పేట్, బాలాపూర్ ఎక్స్ రోడ్, హైదరాబాద్ - 500060	రింగ్స్-2	5.5
3	Kondapur 100831621000128	శ్రీ ఉపేంద్ర H.No. 4-1406/A, శ్రీమనగర్, న్యూ హఫీజ్‌పేట్- 500049	పోస్ట్స్ మరియు మాటీస్‌తో ఒక జత హాంగింగ్‌లు మరియు ఒక పెయిర్ ఇయర్ రింగ్స్ -4	6.700
4	TGIIC Colony 100930581028246	శ్రీమతి సుంజా దేవి W/o. భవర్‌లాల్ చౌదరి H.No. 6-104/1/14/6NR, ప్లాట్ నం. 04/P, శ్రీ దుర్గా ఎస్టేట్స్, Opp. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ జీడిమెట్ల ఎదురుగా, సుచిత్ర జంక్షన్, హైదరాబాద్- 500067	రాళ్లతో నెక్లెస్ -1 రాళ్లతో చెవి టాప్స్ - 2	15.100
5	Ameenpur 102231631000185	శ్రీ చిప్పాడ రవీంద్ర కుమార్, S/o. చిప్పాడ జనార్దన్ రావు, ప్లాట్ నం. 299, సాయిబాబా ఆలయం దగ్గర, సాయి కాలనీ, బీరంగూడ, అమీన్‌పూర్, హైదరాబాద్- 502032	బ్రాకెట్స్ చైన్	32.30

నియమ నిబంధనలు: 1) అత్యధిక బిడ్డరు అదేరోజు పూర్తి మొత్తం చెల్లించి ఆభరణములను తీసుకువెళ్ళవలెను. 2) ఎట్టి కారణం తెలపకనే వేలం నియమ నిబంధనలు మార్చడానికీ, వేలం వాయిదా వేయడానికీ, నిలిపివేయడానికీ, రద్దు చేయడానికి ఆదర్శ్ బ్యాంకుకు సర్వహక్కులు కలవు. 3). ఈ ఋణ గ్రహీతలలో ఎవరైన మరణించిన పక్షంలో ఈ ప్రకటన ద్వారా చట్టబద్ధ వారసులకు తెలియజేయబడినదని భావించబడుతుంది 4). వేలం నోటీసును అందుకోని వారు మరియు వేలం నోటీసును తిరస్కరించిన వారు ఈ నోటీసునే తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సదరు మొత్తంను చెల్లించవలయును.

గమనిక: వేలంలో పాలొనదలిచిన వారు రూ. 5,000/- డిపాజిట్ చెల్లించవలెను.

Sd/-
M.V. రమణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది ఆదర్శ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.
Ph: 9652135869, 9885511131

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కంటం వినోద్‌కుమార్ / LBHYD00006078085/ LBHYD00006141626	పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం. 401 మొత్తం మరియు భాగం, 4వ అంతస్తులో, 1145 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది, కామన్ ఏరియాలు మరియు ఒక కారు పార్కింగ్‌తో కలిపి, అవిభాజ్య భూమిలో వాటా 43 చ.గజాలు లేదా 35.9 చ.మీటర్లకు సమానం, భూమి మొత్తం విస్తీర్ణం : 860 చదరపు గజాల నుండి, ప్లాట్ నెం. 171 మరియు 172 పైన, సర్వే నెం. 767లో, "ఎస్‌విఆర్స్ సెరేనే నెస్ట్" లో, నాదెర్‌గుల్ గ్రామం వద్ద ఉన్నది, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ పరిధిలో, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా చంపాపేట, సరిహద్దులు ఈ విధంగా :-ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తులో యొక్క సరిహద్దులు :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం :ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్., మొత్తం భూమి యొక్క సరిహద్దులు :- ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం : పొరుగువారి భూమి, తూర్పు : ప్లాట్ నెం. 170, పడమర: ప్లాట్ నెం. 173 / లాంఛనప్రాయ స్వాధీనత: 06-03-2025.	08/10/2024 Rs. 42,38,886.28/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది : మార్చి 12, 2025, ప్రదేశం: హైదరాబాద్ నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	షేక్ హసీనా బేగమ్ / సయ్యద్ రహమతుల్లా / షేక్ ఖాదర్‌బాషా LBHYD00004979818	షెడ్యూల్ 'ఎ' ఆస్తి :- ప్లాట్ నెంబర్లు : 37, 38 మరియు 39 కలిగిన మొత్తం, సర్వే నెంబర్లు : 17,18 మరియు 19లో, మొత్తం విస్తీర్ణం : 865.00 చ. గజాలు లేదా 555.94 చ. మీటర్లకు సమానం, కాప్రా గ్రామం వద్ద ఉన్నది, జిహెచ్ఎంసి క్రింద, కాప్రా సర్కిల్ మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, పూర్వం కీసర మండలం, రంగారెడ్డి జిల్లా., మరియు సరిహద్దులు ఈ విధంగా :-(బ్లాక్ నెం.01 క్రింద కవరైనది)., ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.36, తూర్పు : ప్లాట్ నెంబర్లు : 28 నుండి 33, పడమర: 30'-00' వెడల్పు రోడ్., షెడ్యూల్ 'బి' ఆస్తి :- నెం.302 కలిగిన పాక్షికంగా పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ మొత్తం, బ్లాక్-బి, మూడో అంతస్తులో, "సోనీ హైట్స్" యొక్క, నెంబర్లు : 37,38 & 39 కలిగిన ప్లాట్‌పై, సర్వే నెంబర్లు : 17,18 మరియు 19లో, 780 చ.అడుగుల బిల్ట్-అప్ ఏరియాతోపాటు, అవిభాజ్య భూమిలో వాటా 25.00 చ.గజాలు, 20.9 చ.మీటర్లకు సమానం (మొత్తం 665.00 చ. గజాలు లేదా 555.94 చ. మీటర్లకు సమానం నుంచి), కాప్రా గ్రామం వద్ద ఉన్నది, జిహెచ్ఎంసి క్రింద, కాప్రా సర్కిల్ మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, పూర్వం కీసర మండలం, రంగారెడ్డి జిల్లా., మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం : లిఫ్ట్, ఫ్లాట్ నెం.301 & ఓపెన్ టు స్కై, దక్షిణం : స్టెయిర్‌కేసు మరియు ఫ్లాట్ నెం.303, తూర్పు : కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనత: 06-03-2025.	17/12/2024 Rs. 24,09,328.02/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది : మార్చి 12, 2025
ప్రదేశం : హైదరాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT HYDERABAD
O.S. No. 5082 of 2023

BETWEEN :
ICICI BANK LIMITED ...Plaintiff
And
M/s. Aaditri UPVC Windows and others ...Defendant

To,
D3. Sri K. Vasantha Kumar
S/o. Late K. Vasantha Rao,
R/o. Flat No. 101, Elite Residency, First Floor, Gopal Nagar, Malkajgiri, Hyderabad- 500047.

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on 04-04-2025. Therefore you are hereby directed to appear before the said court on 04-04-2025 either in person or through an advocate at 10:30 AM or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(R. RAJENDRA PRASAD)
Advocate

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM X ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANAGREDDY DIST AT KUKATPALLY
O.S. NO. 1037 of 2022

BETWEEN :
ICICI Bank Ltd., Hyderabad ...Plaintiff
And
Sunil Kumar Ghughaloth ...Defendant

To,
Sunil Kumar Ghughaloth
8-13-82/2/10, Ekta Colony, Shiva Rampally, KV Rangareddy- 500050.
Also at :
Sunil Kumar Ghughaloth
Plot No. 34, Housing Board Colony, Narsapuram, West Godavari- 534275.

Whereas the Plaintiff has filed a suit for recovery of money, against you. And, the Hon'ble Court directed to issue of summons through paper publication upon you i.e. Defendant. It is hereby informed to you that the above matter is posted on 20.03.2025 at 10:30 A.M. without fail. As such you are called upon to appear on the said date and time and proceed as per Law. Otherwise, the matter will be decided on the base of available material treating you as ex-parte.

By the order of the Hon'ble Court.
Sd/-
M/s. LEX BRAINS
Advocates & Solicitors
Anil Vydya, Sridevi T
Flat No. 101, Annapurna Nilayam
MIG 426, KPHB Colony, Hyderabad
Mobile : 9989990571

పంజాబ్ నేషనల్ బ్యాంక్ / punjab national bank ...the name you can BANK upon!

బ్రాంచ్ కార్యాలయం: సర్కిల్ శాస్త్ర-హైదరాబాద్
సర్కిల్ శాస్త్ర, హైదరాబాద్,రీజెన్సీ ప్లాజా,మైత్రి విహార్, గాయత్రి నగర్ ఏరియా, ప్లాట్ నెం.3, అమీర్‌పేట్,హైదరాబాద్-500038.
[PHONE NO:9160247376] E mail: cs4732@pnb.co.in

స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దీనితో పాటు చదవదగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయ నోటీసు
ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి సాధారణంగా మరియు రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/లు కు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడినటువంటి దిగువ పేర్కొన్నటువంటి స్థిరాస్తిని దిగువ పేర్కొన్న బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలు చెల్లించని కారణంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏదైనాతే అది అలాగే " ప్రాతిపదికన దిగువ కాలపట్టికలో పొందుపర్చిన విధంగా బ్యాంక్‌కు/సెక్యూర్డ్ క్రెడిటార్లకు రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/లు నుంచి బకాయిలను రాబట్టుకునేందుకు విక్రయించనున్నారు. రిజర్వ్ ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొన్న కాలపట్టికలో సంబంధిత ఆస్తులకు సంబంధించి పేర్కొనబడినవి.

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క షెడ్యూల్ :

క్ర. సం.	బ్రాంచ్ పేరు అకౌంట్ పేరు రుణగ్రహీత/హామీదారుల యొక్క పేరు & చిరునామా	స్థిరాస్తుల యొక్క వివరణ తనఖాపెట్టిన ఆస్తి/యజమాని పేరు/ (తనఖాపెట్టినవారి ఆస్తి/ఆస్తులు)	ఎ) సర్ఫేసి యాక్ట్ 2002 ప్రకారం సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్ తేది బి) బకాయి ఉన్న మొత్తం సి) సర్ఫేసి యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనతా ప్రకటన తేది డి)స్వాధీనతా స్వభావం లాంఛనప్రాయంగా/ భౌతికంగా/నిర్మాణాత్మకంగా	ఎ) రిజర్వ్ ధర బి) ఇఎండి సి)బిడ్ పెంపు మొత్తం	ఇ-వేలం తేది/ సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టుకు సంబంధించిన వివరాలు
1.	1) మెసర్స్ విజయ ఇండస్ట్రీస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: ఎస్.రాజేంద్ర ప్రసాద్, ప్లాట్ నెం.12, సర్వే నెం.229, బిఎస్ రెడ్డి నగర్, చెర్లపల్లి, ఫేజ్-2, ఘట్‌కేసర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500051. 2) శ్రీమతి జల్లాలపల్లి అమరమ్మ (హామీదారు & తనఖాపెట్టినవారు)	ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.7 మరియు 8లోని స్థలంలో నిర్మించబడిన నివాసం, విస్తీర్ణం 230చ.గ. లేదా 192.30చ.మీ. విశ్వపురి కాలనీ, బైపూరి కాలనీకి పక్కన, నాగోల్ గ్రామం, ఉప్పల్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, వార్డు నెం.2, బ్లాక్ నెం.6 ఎల్‌బి నగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ జిల్లా: రంగారెడ్డి (తూర్పు) శ్రీమతి జల్లాపల్లి అమరమ్మ, భర్త: జె.దశరథ మరియు హద్దులు: ఉత్తరం: 35' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి నివాసం, తూర్పు: పొరుగువారి ఓపెన్ ప్లాట్ నెం.6, పడమర: పొరుగువారి ఓపెన్ ప్లాట్ నెం.9	ఎ) 09-04-2021 మరియు 23-06-2021 (పేపర్‌లో ప్రకటన ఇచ్చిన తేదీ) బి) తేది:01-03-2025 నుంచి భవిష్య వడ్డీ మరియు వ్యయాలతో పాటుగా కలుపుకొని రూ.1,08,85,020.84 సి) 28-09-2021 డి) భౌతిక స్వాధీనం	A) Rs.1,30,50,000/- B) Rs.13,05,000/- C) Rs.1,00,000/-	28-03-2025 ఉ.గం.11-00 నుంచి సా.గం.4-00 వరకు	గౌరవ డిఆర్‌టి-2, హైదరాబాద్ ఎదుట పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎ నెం.247/ 2023. అధీకృత అధికారికి తెలిసిన మేరకు ఎలాంటి తాకట్టులు లేవు. బిడ్డింగ్‌లో పాల్గొనే ముందుగా బిడ్డర్లంతా స్వతంత్ర్య విచారణ చేసుకోవాల్సి ఉంటుంది.

షరతులు మరియు నిబంధనలు :

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా విక్రయానికి సంబంధించి దిగువ ప్రకారంగా షరతులు ఉంటాయి. 1) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏదైనాతే అది అలాగే " ప్రాతిపదికన విక్రయించబడును. 2) అధీకృత అధికారికి ఉన్న పరిజ్ఞానం మేరకు షెడ్యూల్‌లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరాలకు సంబంధించి షెడ్యూల్ పేర్కొనబడినవి, ఒకవేళ దీనికి సంబంధించి ఎలాంటి తప్పులు, అక్షరదోషాలతో కూడిన స్టేట్‌మెంట్, ఓమిషన్స్‌కు ఉన్నట్లయితే దీనికి అధీకృత అధికారి బాధ్యులు కాదనే విషయాన్ని గమనించాలి. 3) ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com ద్వారా తేది:28-03-2025 తేదీన ఉ.గం.11-00కు దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా విక్రయం నిర్వహించబడును.
4) విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి https://banknet.com& www.pnbindia.in వద్ద సంప్రదించాల్సి ఉంటుంది.
శ్రీ ఎం.శ్రీనివాస్, చీఫ్ మేనేజర్, మొబైల్: 9850034405

తేది:10-03-2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి పంజాబ్ నేషనల్ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్

సర్ఫేసి యాక్ట్,2002లో సెక్షన్ 8(6) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేయబడిన విక్రయ ప్రకటన

SUPRA TRENDS LIMITED

(*CIN: L56100TG1987PLC007120*)

Regd. Office: Flat No. 112, 'A' Block, Paragon Venkatadri Apts, 3-4-812, Barkatpura, Hyderabad, Telangana, 500027.

Contact No.: +91 9666966605 | **Email ID:** supratrends1987@gmail.com | **Website:** www.supratrendsltd.com

Recommendations of the Committee of Independent Directors ("**IDC**") on the Open Offer to the Public Shareholders of Supra Trends Limited ("**Supra**"/"**Target Company**") under Regulation 26(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent Amendments thereto ("**SEBI (SAST) Regulations, 2011**")

1)	Date	March 11, 2025
2)	Name of the Target Company ("**TC**")	Supra Trends Limited
3)	Details of the Open Offer pertaining to Target Company	The Open Offer is made by the Acquirers and the PACs in terms of Regulations 3(1) and 4 of SEBI (SAST) Regulations, 2011 for acquisition of up to 37,83,000 equity shares having face value of ₹10 each representing 27.95% of the Emerging Voting Share Capital of the Target Company at a price of ₹10 per Equity Share from the public shareholders of the Target Company in terms of SEBI (SAST) Regulations, 2011.
4)	Name of the Acquirers and the PACs	(i) Mr. Koppuravuri Naga Venkata Shyam Anirudh : Acquirer 1 (ii) Mrs. Ajjarapu Bhavani : Acquirer 2 (iii) Mr. Vishwa Prasad Nethi : Acquirer 3 (iv) Mr. Chelikam Raghuram Reddy : Acquirer 4 (v) Ms. Jhansi Sanivarapu : PAC 1 (vi) Ms. Vanaja Veeramreddy : PAC 2 (vii) Ms. Jwala Chaitanya : PAC 3 (viii) Ms. Padma Rajender Thodupunur : PAC 4 (ix) Mrs. Yandra Kavitha : PAC 5 (x) Mrs. Sharada Kovuri : PAC 6 (xi) Mr. Nethala Sainag : PAC 7 (xii) Mrs. Kovuri Manjula : PAC 8 (xiii) Ms. Kovuri Kalpana : PAC 9
5)	Name of the Manager to the Offer	Mark Corporate Advisors Private Limited (SEBI Reg. No.: INM000012128)
6)	Members of the Committee of Independent Directors	(i) Koduganti Raghavendra Kumar (DIN: 02376957) : Chairman (ii) Sridhar Seshadri Gundavarapu (DIN: 01724330) : Member (iii) Savithri Penumarthi (DIN: 10720017) : Member
7)	IDC Member's relationship with the TC (Director, equity shares owned, any other contract/relationship), if any	IDC members are Independent Directors on the Board of the Target Company. They do not have any equity holding in the Target Company. They have not entered into any other contract or have other relationship with the Target Company.
8)	Trading in the equity shares/other securities of the TC by IDC Members	No trading in the Equity Shares of the Target Company has been done by any of the IDC Members
9)	IDC Member's relationship with the Acquirers (Director, equity shares owned, any other contract/relationship), if any	Neither the IDC Members are Directors in companies where nominees of the Acquirers/PACs are acting as Director(s) nor they are having any relationship with the Acquirers and PACs in their personal capacities.
10)	Trading in the Equity Shares/other securities of the Acquirers by IDC Members	Nil
11)	Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable	IDC is of the view that Open Offer is fair and reasonable.
12)	Summary of reasons for recommendation	IDC has taken into consideration the following for making the recommendation: IDC has reviewed (a) The Public Announcement ("**PA**") dated August 14, 2024 in connection with the Offer issued on behalf of the Acquirers; (b) The Detailed Public Statement ("**DPS**") dated August 22, 2024; (c) DLoF dated August 29, 2024; (d)Corrigendum to PA dated August 14, 2024, DPS dated August 22, 2024 and DLoF dated August 29, 2024 ("**Corrigendum**"), published on January 16, 2025; and (e) The Letter of Offer ("**LoF**") dated March 05, 2025. Based on the review of PA, DPS, DLoF, Corrigendum and LoF, the IDC is of the opinion that the Offer Price of ₹10 per equity share for public shareholders offered by the Acquirers and the PACs (more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the Regulations and prima facie appears to be justified. However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.
13)	Disclosure of Voting Pattern of IDC	The recommendations were unanimously approved by the members of the IDC present at the meeting held on March 11, 2025.
14)	Details of Independent Advisors, if any	None
15)	Any other matter(s) to be highlighted	None

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contained in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the Target Company under the SEBI (SAST) Regulations, 2011.

For and on behalf of
The Committee of Independent Directors of
Supra Trends Limited
Sd/-

Koduganti Raghavendra Kumar
Chairman-IDC
(DIN: 02376957)

Place : Hyderabad
Date : March 11, 2025

ఏసీబీకి చిక్కిన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్

- కాంట్రాక్టర్ నుంచి రూ.2లక్షల డిమాండ్
- రూ.50 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ వైనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్
ఆదిలాబాద్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ జిన్నంవార్ శంకర్ ఏసీబీకి చిక్కారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.50వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల) భవనం నిర్మాణానికి మంజూరైన రూ.2కోట్ల బిల్లు ఇచ్చేందుకు డిప్యూటీ ఎగ్జికూటీవ్ ఇంజినీర్ జిన్నంవార్ శంకర్ కాంట్రాక్టర్‌ను రూ.2 లక్షలు లంచం అడిగారు. ఆ తర్వాత బాధితుడి అభ్యర్థన మేరకు రూ.లక్ష తగ్గించాడు. ఈ క్రమంలో మొదటి దఫా రూ.50వేలు ఇచ్చేందుకు ఒప్పుకోగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారం మైనార్టీ స్కూల్‌లో నగదు తీసుకుంటుండగా పట్టుకున్నారు. డీఈఈని అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించారు.

ప్రభుత్వానికి ప్రయివేటు డిగ్రీ కాలేజీల అల్టిమేటం

20లోగా ఫీజు బకాయిలు రూ.2,500 కోట్లు చెల్లించండి

ఏప్రిల్‌లో జరిగే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తాం : టీపీడీఎంఏ అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్ర ప్రభుత్వానికి ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు అల్టిమేటం విధించాయి. ఈనెల 20వ తేదీలోగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,500 కోట్లను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేదంటే వచ్చేనెలలో జరిగే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని హెచ్చరించాయి. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా పాయింట్ వద్ద తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీడీఎంఏ) అధ్యక్షులు బి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను 16 నెలలుగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నామని చెప్పారు. గతంలో తమ ఆందోళనను గమనించి ఫీజు బకాయిలను చెల్లిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని అన్నారు. దీంతో ఆందోళనను విరమించామని గుర్తు చేశారు.

కానీ ఇప్పటివరకు కనీసం 20 శాతం కూడా ఫీజు బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదని అన్నారు. కొన్ని కళాశాలలకైతే ఒక శాతం కూడా ఫీజు బకాయిలు విడుదల కాలేదని వివరించారు. దీంతో యాజమాన్యాలు ఆర్థిక భారంతో అప్పుల బాధతో కళాశాలలను నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. అధ్యాపకులకు సకాలంలో జీతాలు చెల్లించలేక, కాలేజీ అద్దె కట్టలేకపోతున్నామని అన్నారు. సమయం గడిచిపోతున్నా తమ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. తమ కాలేజీలన్నీ ఫీజులపైనే ఆధారపండి ఉన్నాయని అన్నారు. కానీ ప్రభుత్వం వాటిని చెల్లించడం లేదని చెప్పారు. ఆవేదన భరించలేక ఈనెల 20వ తారీకు లోపు ప్రభుత్వం డిగ్రీ, పీజీ కాలేజీలకు ఫీజు బకాయిలు సుమారు రూ.2,500 కోట్లు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్ల రెగ్యులర్ పరీక్షలను నిర్వహించలేమనీ, వాటిని బహిష్కరిస్తామని హెచ్చరించారు. టీపీడీఎంఏ ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీడీఎంఏ కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ రావు, పరమేశ్వర్, కోశాధికారి శంకర్ నాయకులు సీతారాంరెడ్డి, నరసింహ యాదవ్, ఉపేందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, జయరామయ్య, నరేష్, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్‌పై కేసు నమోదు చేయండి

- ఢిల్లీ కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఆరోపణలపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఇతర ఆప్ నాయకులపై కేసు నమోదు చేయలని ఢిల్లీలోని కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 2019లో ద్వారకలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఢిల్లీలోని రౌజ్‌అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో కేజ్రీవాల్, అప్పటి ద్వారక ఎమ్మెల్యే గులాబ్ సింగ్, ద్వారక వార్డు కౌన్సిలర్ నితిక శర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనను కోర్టు అంగీకరించింది.

2022లో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈ ఫిర్యాదును తోసిపుచ్చారు. అయితే దిగువ కోర్టు నిర్ణయాన్ని సెషన్ కోర్టు కొట్టివేసింది. అలాగే ఫిర్యాదు పున:పరిశీలన కోసం వెనక్కి పంపింది. ఈ క్రమంలోనే కేసు నమోదుకు ఆదేశాలు వెలువడ్డాయి.

పారిశ్రామిక వ్యర్థాలతో..మంజీరాకు ముప్పు

విషం కక్కుతున్న నక్కవాగు

15 కిలో మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం

పంటలు పండించొద్దన్న వ్యవసాయ నిపుణులు

మత్స్య సంపద, పశుపోషణపై తీవ్ర ప్రభావం

పీసీబీ అధికారుల మొక్కుబడి తనిఖీలు

మంజీరాను రక్షించాలి.. వ్యర్థాలను అరికట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి
దేశంలోనే ఔషద కేంద్రమైన తెలంగాణలోని పటాన్‌చెరు-బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాల కాలంగా బల్క్ డ్రగ్ తయారీదారులు పర్యావరణాన్ని పాడు చేస్తున్నాయని 1997లోనే సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పరిశ్రమల నుంచి వెలువడే అత్యంత విషపూరిత వ్యర్థాలను నీటి వనరుల్లోకి వదులుతున్నారని హెచ్చరించింది. అప్పట్లో కొన్ని వ్యర్థ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినా రసాయన వ్యర్థాలతో కూడిన కాలుష్య జలాలు పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహించే నక్కవాగు, సమీపంలో ఉన్న చెరువుల్లో కలుస్తున్నాయి. అక్కడి నుంచి దిగువన ఉన్న మంజీరాలో కలుస్తుండటంతో కాలుష్య ధారగా మారింది. నీటి వనరుల్లోకి విడుదలయ్యే పారిశ్రామిక వ్యర్థాలు ఆ నీటి భౌతిక రసాయన కూర్పును మార్చి నీటి నాణ్యతను మార్చి దాన్ని తాగడానికి పనికిరానివిగా, జీవులకు విషపూరితం చేస్తాయని శాస్త్రీయంగా రుజువైంది. నక్కవాగు ప్రవహించే ప్రాంతమంతా భూగర్భ జలాలు కలుషితం అయినందున పంటలు పండించడానికి భూసారం పనికిరాదని వ్యవసాయ నిపుణులు తేల్చారు.

నక్కవాగులో రసాయన వ్యర్థాలు

పటాన్‌చెరు మండలంలో ప్రారంభమయ్యే నక్కవాగు సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట, గౌడిచర్ల, హనుమాన్‌నగర్, దాసుగడ్డతండా కంది మండలంలోని బ్యాతోల్, ఆరుట్ల, చిద్రుప్ప, బేగంపేట, ఎర్దనూర్ హత్నూర మండలంలోని పల్పనూర్, గుండ్లమాచనూర్ గ్రామాల మీదుగా మంజీరలో కలుస్తుంది. పటాన్‌చెరు, పాశమైలారం, జిన్నారం, గడ్డపోతారం, ఖాజీపల్లి, ఐడీఏ బొల్లారం, బంధ్లగూడ, హత్నూర ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న 17 చెరువుల్లోకి పరిశ్రమల నుంచి వెలువడే శుద్ధి చేయని వ్యర్థాలు విడుదల చేస్తున్నారు. నిత్యం పరిశ్రమల వ్యర్థాలను యథేచ్ఛగా వదులుతుండటంతో ఉసికవాగు నుంచి నక్కవాగులో కలుస్తున్నాయి. ఒకప్పుడు నక్కవాగుకు ఇరువైపుల బోర్లు, బావులు తవ్వి పంటలు పండించుకునేది. పారిశ్రామిక వ్యర్థాల వల్ల నక్కవాగు నిత్యం రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలతో నిండిపోయి నురగలు కక్కుతుంది. పారిశ్రామిక జలాలను శుద్ధి చేయకుండానే విడుదల చేయడంతో అవి నక్కవాగు నుంచి మంజీరలో కలుస్తున్నాయి.

15 కిలో మీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితం

వందలాది ఫార్మా, బల్క్‌డ్రగ్స్, పెట్రో పరిశ్రమల వ్యర్థాలను ఇష్టానుసారంగా విడుదల చేయడంతో నక్కవాగు, అనేక చెరువులన్నీ కాలుష్యమయంగా మారాయి. వ్యర్థ రసాయనాలు, విషపూరిత జలాలు భూమి పొరల్లో చేరడంతో నక్కవాగుకు ఇరువైపులా 15 కిలో మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. బోరు నీరు ఘాటైన కెమికల్ వాసన వస్తాయి. రంగు మారి నీళ్ల వస్తుండటంతో ఏ పంటలూ పండించవద్దని వ్యవసాయ నిపుణులు సూచించడంతో వరి, ఇతర ఆహార ధాన్యాల సాగునే బంద్ అయింది. 17 చెరువుల్లో మత్స్యకారులు చేపలు పెంచుకుని జీవనాధారం పొందేవారు. ఇటీవల వరుసబెట్టి చిట్కూల్, ఇతర చెరువుల్లో వర్థాల వల్ల చేపలు చనిపోయాయి. దాంతో వేలాది కులుంబాలకు ఉపాధిలేకుండా పోయింది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పచ్చిగడ్డి తినే పాడి గేదెలు, పశువులు అనారోగ్యం పాలవుతున్నాయి. ఇటీవల చెరువుల్లోని నీరు తాగి పటాన్‌చెరు ఏరియాలో 20 పాడి గేదెలు మరణించాయి. దాంతో పాల ఉత్పత్తి కూడా దెబ్బతినిపోయింది.



యజమానుల లాభాపేక్ష..

రసాయన, బల్క్ డ్రగ్ పరిశ్రమలు, ఫార్మా, పెట్రో కెమికల్, రంగుల అద్దకం పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను శుద్ధి చేసి వదిలేందుకు పటాన్‌చెరు ఎన్విరోటెక్ లిమిటెడ్ (పీఈటీఎల్) ఆధ్వర్యంలో కాలుష్య వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు చేశారు. పీఈటీఎల్ పనితీరు సరిగ్గా లేకపోవడంతో పటాన్‌చెరు నుంచి మూసీ పక్కన ఉన్న అంబర్‌పేట ట్రీట్‌మెంట్ ప్లాంట్ వరకు పైప్‌లైన్ వేసి రసాయన వ్యర్థాలను తరలించాలి. అయితే పరిశ్రమల్లో ఉంటే ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో 50 శాతం శుద్ధి చేయబడాలి. మిగతా 50 శాతం వ్యర్థాలను పీఈటీఎల్‌లో శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను దుండిగల్ శివారులో ఉన్న రాంకీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలి. ఇదంతా కూడా ఖర్చుతో కూడిన పని కావడంతో లాభాపేక్షతో స్థానికంగానే వ్యర్థాలను వదులుతున్నారు. ఇప్పటి వరకు పటాన్‌చెరు, జిన్నారం, కంది, సంగారెడ్డి, హత్నూర మండలాల్లోని గ్రామాల్లో భూగర్భ జలాలు, చెరువులు, పర్యావరణం దెబ్బతిన్నది. ఇప్పుడు హైదరాబాద్ జంటనగరాలు, మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగునీరందించే మంజీర జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. స్వచ్ఛమైన తాగునీటి వనరుల్లో రసాయన వ్యర్థాలు వదలకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

తూతూమంత్రంగా తనిఖీలు

రసాయన వ్యర్థాలతో ఉసికవాగు, నక్కవాగు, చెరువులు, కుంటలు కలుషితమై అదంతా వచ్చి మంజీరలో చేరుతుంది. ఇంతటి ప్రమాదకర పరిస్థితులకు కారణమైన పరిశ్రమలపై మొక్కుబడి చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదు. కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారులు తూతూమంత్రంగానే తనిఖీలు చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కూడా తమకేమీ పట్టనట్టు ఉంటున్నారు. నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించడం, ఆ ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యతను పెంచడం కోసం పని చేయాల్సిన అధికారులు కంపెనీల తాయిలాలతో తలూపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

మంజీరా జలాలను కాపాడాలి.. పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టాలి : సీపీఐ(ఎం)



పటాన్‌చెరు ఇతర ప్రాంతాల్లోని పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. లక్షలాది మందికి తాగునీరు, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే మంజీర జలాలను రక్షించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. నక్కవాగులో చేరే కాలుష్య జలాలు ఏటిగట్ట లింగంపల్లి వద్ద మంజీరలో కలుస్తున్నాయని తెలిపారు. కలెక్టర్, ఇరిగేషన్, పీసీబీ క్షేత్రస్థాయి పరిస్థితిని అధ్యయనం చేసి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదించాలన్నారు. లేని పక్షంలో ప్రజల్ని సమీకరించి ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

మీసేవ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలి

8 నెలల పీఎఫ్ బకాయిలను చెల్లించాలి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలంగాణ మీసేవ ఎంప్లాయీస్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
రాష్ట్రంలో కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న మీసేవ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించి కనీస వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ మీసేవ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్.సురేశ్, జెనీమా కోరారు. ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఈ మేరకు హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆ యూనియన్ బృందం వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా జె.వెంకటేశ్ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఏపీఏఏఆర్(చిన్నపిల్లలకు ఆధార్‌కార్డు దరఖాస్తు), రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులు, విద్యార్థులకు ప్రత్యేకంగా మున్సిపల్ సేవలకు సంబంధించిన బర్త్ సర్టిఫికెట్లలో సవరణలు, తదితర సేవలతో మీసేవా సిబ్బందిపై మోయలేని పనిభారం పడుతున్న విషయాన్ని గుర్తుచేశారు.

ఈ నేపథ్యంలో కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు. రెండేండ్లుగా వేతనాలు పెంచలేదని గుర్తుచేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వార్షిక బోనస్ ఇవ్వాలనీ, లేదంటే ఏటా ఇన్సెంటీవ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వెంటనే అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మీసేవా కేంద్రాల్లో కస్టమర్లకు కనీససౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎబీబీ లక్ష్మి, కవిత, బి.బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కేసు కొట్టేయండి

- హైకోర్టులో ఈటల పిటిషన్
- ప్రతివాదులకు నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్
కమలాపూర్ పోలీస్ స్టేషన్లో 2021లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాన్ని న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ మంగళవారం విచారణ చేపట్టి ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు తదుపరి విచారణను ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా వేశారు ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి, డిఫాక్టో ఫిర్యాదుదారు ఎస్ .విజయ్, కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి తహశీల్దార్‌కు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి ఉప్పల్ గ్రామంలో బీజేపీ పార్టీ కార్యకర్త తోట సురేష్ ఇంటికి ఈటల వెళ్లడంపై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు హైదరాబాద్‌లోని ప్రజాప్రతినిధుల కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో విచారణలో ఉంది. తనపై నమోదైన కేసు అక్రమమనీ, వెంటనే కొట్టివేయాలని కోరుతూ ఈటల దాఖలు చేసిన పిటిషన్ పై తదుపరి విచారణ ఏప్రిల్ ఒకటికి హైకోర్టు వాయిదా వేసింది.

12 మంది ఆర్ఎంపీలపై కేసులు నమోదు

తెలంగాణ మెడికల్ కౌన్సిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రవ్యాప్తంగా 12 మంది ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు మంగళవారం కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ జి.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఎనిమిది మంది, సంగారెడ్డిలో ముగ్గురు, దుండిగల్‌లో ఇద్దరు, కామారెడ్డిలో ఒకరిపై నకిలీ వైద్యం చేస్తుండటంతో కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్ఎంసీ 34, 54, టీఎస్ఎంపీఆర్ చట్టం 22 ప్రకారం ఈ కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు.

డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలపై పున:సమీక్ష చేయండి

ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు టీపీడీఎంఏ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించిన వ్యవస్థను పున:సమీక్ష చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీడీఎంఏ) కోరింది. మంగళవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో టీపీడీఎంతో ప్రతినిధులతో తొలిసారిగా బాలకిష్టారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. సిలబస్‌ను నవీకరించాలనీ, మార్పులు చేయాలని వారు కోరారు. ఆన్‌లైన్ ప్రవేశాల వ్యవస్థను పున:సమీక్ష చేయాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సెమిస్టర్ విధానాన్ని, డిటెన్షన్ విధానాన్ని పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నైపుణ్యంతో కూడిన విద్యార్థుల అవసరం ఎంతో ఉందన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చగలిగే మానవ వనరులను మరింత శిక్షణతో సిద్ధం చేసేందుకు విస్తృత అవకాశాలను కలిగి ఉన్నామని వివరించారు. డిజిటలైజేషన్ విద్యాబోధన, అభ్యాస పద్ధతులను విప్లవాత్మకంగా మారుస్తామన్నారు. అకడమిక్ విధానాన్ని పునర్నిర్వచించడంతోపాటు నాణ్యత, సమానత్వం, ఉత్తమమైన పద్ధతులను చేపడతామని చెప్పారు. ప్రాక్టికల్ ఓరియెంటెడ్‌గా సిలబస్ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. డిజిటల్ రూపంలో కూడా అధ్యయన సామగ్రిని పొందగలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను రూపకల్పన చేసి విద్యార్థులు ఉద్యోగ సంసిద్ధత సాధించేలా చేస్తామని వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, సెమిస్టర్ విధానం, డిటెన్షన్ విధానానికి సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను అవగాహన చేసుకున్నామని అన్నారు. వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఒక్కసారిగా మార్పులు తేవడం సాధ్యం కాదన్నారు. ఎవరికీ నష్టం కలగకుండా విద్యాప్రమాణాలను మెరుగుపర్చేలా పరిష్కారాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీడీఎంఏ అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ పరమేశ్వర్, నాయకులు నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎంకు మంత్రి కొండా లేఖ

తెలంగాణ ప్రజాప్రతినిధులు సిఫారసు లేఖలను అనుమతిప్పించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలతో వెళ్లిన భక్తులను టీటీడీ అధికారులు అనుమతించడం లేదనీ, తమరు జోక్యం చేసుకుని అమమతిచ్చేలా అధికారులను ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక లేఖ రాశారు. తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం కోసం సిఫారసు లేఖల వ్యవస్థను పునరుద్ధరించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ నుంచి తిరుపతి వెళ్లే భక్తుల సంఖ్య ఇటీవల బాగా పెరిగిందని పేర్కొన్నారు. ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు రాసిన సిఫారసు లేఖలను అనుమతించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే, టీటీడీ అధికారులు ఏపీ సీఎం ఆదేశాలను సరిగా పట్టించుకోవడం లేదని ప్రస్తావించారు. దీంతో సిఫారసు లేఖలతో వెళ్లిన భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తున్నాననీ, అధికారులు అనుమతించేలా సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీసీ స్టడీసర్కిల్‌లో ఉచిత శిక్షణ

డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్, బీసీ స్టడీసర్కిల్ సంయుక్తంగా కలిసి నిర్వహిస్తున్న బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో నెల రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రెనింగ్ ప్రోగ్రాం ఇవ్వనున్నట్టు బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫైనాన్స్ ట్రెనింగ్ ఇన్స్ట్యూట్ లో ఇవ్వనున్నారు. ట్రెనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తరువాత ప్రయివేట్ బ్యాంకుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తయి 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న అభ్యర్థులు శనివారం నుంచి వచ్చే నెల ఎనిమిదో తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ శిక్షణకు బీసీ విద్యార్థులను అర్హులుగా నిర్ధారించారు. వచ్చే నెల 12 న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. స్క్రీనింగ్ టెస్ట్ అనంతరం శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. www.tgstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కొరకు 040-29303130 నెంబర్‌కి సంప్రదించాలని సూచించారు.

సమస్యల ఊబిలో మదర్ డెయిరీ

భూముల అమ్మకానికి రంగం సిద్ధం

రూ.35 కోట్ల అప్పుకు ఏటా నాలుగు కోట్ల వడ్డీ

నిర్వహణా లోపంతో పూర్వ వైభవం కోల్పోయిన సంస్థ

ఆస్తుల అమ్మకానికి పాలకవర్గం నిర్ణయం



నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి
పాడి రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం మదర్ డెయిరీ సమస్యల ఊబిలో కొట్టుమిట్టాడుతోంది. డెయిరీ ప్రారంభంలో లాభాల్లో నడిచింది. వచ్చిన ఆదాయంతో అనేక స్థిరాస్తులు కొనుగోలు చేశారు. ఆ తర్వాత నిర్వహణ కొరవడటం, మార్కెట్లో పోటీకి అనుగుణంగా కొత్త ఉత్పత్తులపై దృష్టిసారించ చకపోవడంతో డెయిరీ నిర్వహణ అదుపుతప్పింది. అప్పులు పేరుకుపోయాయి. పాల రైతులకు బిల్లులు పెండింగ్ పెట్టాల్సి వస్తోంది. చివరకు ఉన్న ఆస్తులను అమ్మితే తప్ప సంస్థ బయట పడే పరిస్థితులు కనిపించడం లేదని డెయిరీ పాలకవర్గం నిర్ణయించింది. 30 ఎకరాలు అమ్మి అప్పులు తీర్చాలని తీర్మానించింది.

పూర్వ వైభవం ఇలా..

నార్మల్ మదర్ డెయిరీ 2003లో స్వయంప్రతిపత్తి సంస్థగా ఏర్పడింది. సంస్థ సేకరించిన పాల మార్కెటింగ్‌కు ఢిల్లీకి చెందిన మదర్ డెయిరీతో 2005లో ఒప్పందం కుదిరింది. అప్పటి నుంచి క్రమంగా లాభాల బాటలో కొనసాగుతూ వచ్చింది.

2015 నుంచి కష్టాలు మొదలు

2015లో అమూల్ పాలను ప్యాకింగ్ చేసేందుకు వీలుగా నార్మల్ ఒప్పందం చేసుకుంది. మార్కెట్లో తమతో పోటీ ఉన్న అమూల్ పాల ప్యాకింగ్ ఒప్పందం చేసుకోవడంతో ఢిల్లీ మదర్ డెయిరీ తమ ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. దాంతో నార్మల్ మదర్ డెయిరీ బ్రాండ్‌తో తిరిగి మార్కెట్లోకి వెళ్లినా.. పోటీని తట్టుకునేలా పాల ఉత్పత్తులు, విక్రయాలపై సరైన దృష్టి కేంద్రీకరించకపోవడంతో క్రమంగా వెనకపట్టు పడుతూ వస్తోంది.

ఏటా నాలుగు కోట్ల వడ్డీ

వచ్చే ఆదాయంతో పోలిస్తే ఖర్చులు అధికంగా పెరిగి సంస్థకు గుదిబండలా మారాయి. పాలకమండలి అవగాహనా లేమితో ఆదాయానికి మించి భారం పెరిగి బ్యాంకుల్లో దశలవారీగా తీసుకున్న రుణాలు రూ.35కోట్లకు చేరాయి. ఏడాదికి రూ.4 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాడి రైతుల 2 నెలల పాల బిల్లు సుమారు రూ.20 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఉద్యోగులకు తొలిసారి సగం వేతనం చెల్లించారు. మితిమీరిన రాజకీయ జోక్యం, మార్కెట్లో పెరిగిన పోటీ తదితర కారణాలతో నాడు గడించిన లాభాలతో కొనుగోలు చేసిన భూమిని నేడు అమ్మితే తప్ప పరిస్థితి గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు. ఒకేసారి 26 మందికి ప్రమోషన్లు ఇచ్చినా నెలకు రూ.20,00,000 అదనపు భారం పడుతోంది.

భూముల అమ్మకానికి రంగం సిద్ధం

రంగారెడ్డి, నల్లగొండ నార్మల్ డెయిరీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో స్థిరాస్తులను విక్రయించేందుకు మెజారిటీ సొసైటీల అధ్యక్షులు ఆమోదం తెలిపారు. చిట్యాలలో సుమారు 29 ఎకరాల 30 గుంటలు, మిర్యాలగూడ శివారులోని ఎకరన్నర భూముల అమ్మకానికి రంగం సిద్ధం చేశారు. భూములను అమ్మితే రూ.50 కోట్ల వరకు సమకూరుతుంది. దాంతో అప్పులు తీర్చాలని తీర్మానం చేసినట్టు తెలుస్తోంది.

డెయిరీని చక్కదిద్దడానికి భూముల అమ్మకం
రంగారెడ్డి, నల్లగొండ నార్మల్ డెయిరీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ, రంగారెడ్డి నార్మల్ డెయిరీ రూ.60 కోట్ల అప్పుల్లో ఉంది. దాని నుంచి బయట పడాలంటే సంస్థకు చెందిన 30 ఎకరాల భూములు అమ్మాలని తీర్మానం చేశాం. రైతులకు రూ.20 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. బ్యాంకులో రూ.35 కోట్ల అప్పు ఉంది. డెయిరీని చక్కదిద్దడానికి తప్పనిసరి పరిస్థితుల్లో భూముల వేలం చేపడుతున్నాం.

మదర్ డెయిరీ ఆస్తులు అమ్మొద్దు



మాటూరి బాలరాజు గౌడ్
రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

పాల రైతులకు మదర్ డెయిరీ 6 బిల్లులు, విజయడెయిరీ 2 బిల్లుల చొప్పున పెండింగ్‌లో ఉన్నవి. మదర్‌డెయిరీ పరిధిలోని పాల రైతులకు సుమారు 25 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. సంస్థ 34 కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని, గట్టెక్కాలంటే ఆస్తులను అమ్మాలని డెయిరీ చైర్మెన్ ప్రకటించడం సరైంది కాదు. విజయ డెయిరీ పాడి రైతులకు సుమారు రూ.60 కోట్ల బకాయి పడింది. మదర్ డెయిరీ, విజయ డెయిరీ నుంచి సుమారు రూ.85కోట్లు పాల బిల్లులు రైతులకు చెల్లించాల్సి ఉంది. వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలి. మదర్ డెయిరీ సంస్థ ఆస్తులను అమ్మొద్దు. ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలి. పలు ప్రయివేటు సంస్థలు అతి తక్కువ ధరకు రైతుల నుంచి పాలు సేకరించి నష్టం కలిగిస్తున్నాయి.

పేదల భూముల్ని కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

భూములను నిషేధిత జాబితాలో పెట్టడమే చట్టవిరుద్ధమని, ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతుభరోసా, రుణాలు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో యాచారం, కందుకూరు మండలాలకు చెందిన ఫార్మాసిటీ బాధిత రైతులతో జాన్‌వెస్లీ ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. అనంతరం రైతులనుద్దేశించి జాన్‌వెస్లీ మాట్లాడారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములను లాక్కొని వారికి తక్కువ పరిహారం చెల్లించి మోసం చేసిందన్నారు. ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రైతులకిచ్చిన హామీని విస్మరించిందన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో వేలకోట్లు ఉన్న బడాబాబులు ఇక్కడికి వ్యాపారం చేయడానికి వస్తే, ఈ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, పేదలు ఎలా బతకాలని ప్రశ్నించారు. భూములను గుంజుకొని అదే భూమిలో రైతులను కూలీలుగా మార్చే కుట్ర చేస్తోందన్నారు. ప్రతి రైతు కుటుంబానికీ 500 గజాల నుంచి 800 గజాల ప్లాట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూ చట్టాన్ని అమలు చేసి రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయంతో పచ్చని పొలాలుగా వర్ధిల్లుతున్న ఈ ప్రాంతాన్ని విషతుల్యంతో నింపేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని 7 మండలాలు, 70 గ్రామాల్లో లక్షకుపైగా ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.

20, 21 తేదీల్లో ఫార్మా గ్రామాల్లో సీపీఐ(ఎం) జీపు జాతా

ఫార్మాసిటీ బాధిత రైతుల సమస్యలపై ఈ నెల 20, 21వ తేదీల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జీపు జాతా నిర్వహిస్తామని జాన్‌వెస్లీ తెలిపారు. ఈ జాతా ద్వారా కళాకారులతో రైతులను చైతన్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తామని, కలెక్టర్ స్పందించి రైతులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. లేదంటే 21వ తేదీన రైతులతో పాదయాత్రగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పి.బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లోకి అడుగుపెట్టగా కిందపడి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ మృతి

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘటన
- తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓగా పని చేసిన గంగారాం



నవతెలంగాణ - సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం(58) ప్రమాదవశాత్తు లిఫ్టులో మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారాం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాత్రి పట్టణంలోని ఓ అపార్టుమెంట్‌లో లిఫ్ట్ వచ్చిందనుకుని డోర్ ఓపెన్ చేసి లోపలికి అడుగుపెట్టడంతో మూడో ఫ్లోర్ నుంచి ఒకటో ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై ఆయన పడిపోయారు. వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే గంగారాం మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గంగారాంకు భార్య, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గంగారాం కమాండెంట్‌గా 17వ పోలీస్ బెటాలియన్‌కు రాకముందు తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓగా పని చేశారు. ఆయన మృతితో బెటాలియన్‌తోపాటు పోలీస్‌శాఖలో విషాదం నెలకొంది. కమాండెంట్ గంగారాం భౌతిక కాయానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖరరెడ్డి, 1వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కామండెంట్ జమీల్ ఫాష, 17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్, బెటాలియన్ అధికారులు, సిబ్బంది గంగారం మృతదేహానికి నివాళులు అర్పించారు.

కేటీఆర్ సంతాపం..

సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసుశాఖకు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం ప్రమాదవశాత్తు లిఫ్టు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రూప్-2 టాపర్ ఎన్‌వి హరవర్ధన్

టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 రాతపరీక్షలకు సంబంధించిన జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మంగళవారం విడుదల చేసింది. గ్రూప్-2లో 447.088 మార్కులతో నారు వెంకట హరవర్ధన్ అగ్రస్థానంలో నిలిచారు. 444.754 మార్కులతో వడ్లకొండ సచిన్ రెండోస్థానంలో ఉన్నారు. 439.344 మార్కులను సాధించి బి మనోహర్‌రావు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మహిళల్లో 408.713 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో ఉన్నారు. తొలి 500 ర్యాంకుల్లో మహిళలు 48 మంది ఉన్నారు. కొన్ని కేటగిరీల్లో 360, 370 ఆపైన మార్కులు వచ్చిన అభ్యర్థులు ఆయా రిజర్వేషన్, జోన్లలో ఉద్యోగాలు పొందే అవకాశమున్నది. మంగళవారం టీజీపీఎస్సీ పాలకమండలి సమావేశాన్ని చైర్మెన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు 5,51,855 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వారి కోసం గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 33 జిల్లాల్లో రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. వారిలో 2,49,964 మంది అభ్యర్థులు అన్ని పేపర్లకూ హాజరయ్యారని పేర్కొన్నారు. వారిలో 2,36,649 మంది అభ్యర్థులు జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)కు అర్హత సాధించారని వివరించారు. అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలను సంబంధిత అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. రాష్ట్రంలో 13,315 మంది అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలు చెల్లనివిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ సభ్యులు అమీర్ ఉల్లాఖాన్, నర్రి యాదయ్య, యరబాది రామ్మోహన్‌రావు, పాల్వాయి రజినికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకే ఉద్యోగాలు

గ్రూప్-2 జీఆర్ఎల్‌లో ఎక్కువ మంది ప్రస్తుత ఉద్యోగులే ఉన్నట్టు తెలిసింది. సోమవారం గ్రూప్-1 ఫలితాల్లో, మంగళవారం గ్రూప్-2 జీఆర్ఎల్‌లో ఎక్కువ మంది ప్రస్తుతం ఉపాధ్యాయులు, పోలీసులు, గ్రూప్-4 ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, సింగరేణి, గురుకుల ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులే ఉన్నారు. వారే ఎక్కువ మార్కులను సాధించారు. ఇంకోవైపు సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు కూడా ఎక్కువ మార్కులను సాధించి గ్రూప్-1, గ్రూప్-2కు ఎంపికైన వారిలో ఉన్నట్టు సమాచారం.

గ్రూప్-2 టాపర్లు

ర్యాంకు	మార్కులు	అభ్యర్థి పేరు	కమ్యూనిటీ	మల్టీజోన్
1	447.088	నారు వెంకట హరవర్ధన్	ఓసీ	1
2	444.754	వడ్లకొండ సచిన్	ఓసీ	1
3	439.344	బి మనోహర్‌రావు	బీసీ-డీ	2
4	438.972	శ్రీరాం మధు	బీసీ-బీ	2
5	431.102	చింతపల్లి ప్రీతంరెడ్డి	ఓసీ	1
6	430.807	అఖిల్ ఎర్రా	ఓసీ	2
7	425.842	గొడ్డేటి అశోక్	బీసీ-బీ	1
8	423.933	చిమ్ముల రాజశేఖర్	ఓసీ	2
9	423.119	మేకల ఉపేందర్	బీసీ-డీ	1
10	422.989	కరింగు నరేష్	బీసీ-బీ	2

గ్రూప్-2 మహిళా టాపర్లు

ర్యాంకు	మార్కులు	అభ్యర్థి పేరు	కమ్యూనిటీ	మల్టీజోన్
32	408.713	లక్కిరెడ్డి వినీషారెడ్డి	ఓసీ	2
41	406.499	బైకది సుస్మిత	బీసీ-బీ	1
69	399.380	కొప్పు శ్రీవేణి	బీసీ-డీ	2
93	393.521	వీరంరెడ్డి శ్రీలత	ఓసీ	2
113	390.556	గొట్టిముక్కల స్నేహ	బీసీ-బీ	2
126	389.460	బిల్ల శ్రావణి	బీసీ-బీ	1
144	387.499	ఈరర్ల నిఖిత	ఓసీ	1
152	386.564	స్రవంతి లింగం	ఓసీ	2
162	386.113	మిల్కూరి సాయిచందన	బీసీ-డీ	1
163	385.556	దరావత్ అనూష	ఎస్టీ	2

జైపూర్‌లో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

బీహెచ్ఈఎల్‌తో సింగరేణి ఒప్పందం

48 నెలల్లో పూర్తిచేయాలని నిర్ణయం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్‌లో ప్రస్తుతం ఉన్న 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రాల ప్రాంగణంలోనే మరో 800 మెగావాట్ల సామర్థ్యంతో అల్ట్రా సూపర్ క్రిటికల్ ప్లాంట్ నిర్మాణానికి ముందడుగు పడింది. దీనికోసం సింగరేణి యాజమాన్యం బీహెచ్ఈఎల్‌తో మంగళవారం ఒప్పందం చేసుకుంది. ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యి, ఉత్పత్తి ప్రారంభమైతే సంవత్సరానికి దాదాపు రూ.300 కోట్ల లాభాలు వస్తాయని సింగరేణి సంస్థ అంచనా వేసింది. అయితే నూతన ప్లాంటును 48 నెలల్లో పూర్తిచేయాలని ఒప్పందంలో షరతు విధించారు. దీనికి బీహెచ్ఈఎల్ అంగీకరించింది. దీనిప్రకారం బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లు (బీటీజీ) సహా అన్ని రకాల సివిల్ నిర్మాణాలను కూడా పూర్తి షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ ప్లాంటుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. మంగళవారం సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎమ్‌డీ ఎన్ బలరాం, బీహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ హెడ్ పార్థసారథి దాస్ పరస్పరం ఒప్పందాలపై సంతకాలు చేశారు. సింగరేణి డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎల్‌వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్‌డీఎమ్ సుభానీ, బీహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ జోగేష్ గులాటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎమ్‌డీ ఎన్ బలరాం మాట్లాడుతూ ఒప్పందంలో గరిష్టంగా 48 నెలల్లో విద్యుత్‌ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఉన్నా 40 నెలల్లోనే లక్ష్యాలు సాధించి, ఉత్పత్తిని ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1 నుంచి పనులు ప్రారంభించాలన్నారు. నిర్మాణ స్థలంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనీ, వాటిని వినియోగించి, పనులు వేగవంతం చేయాలని చెప్పారు. బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ సింగరేణి పవర్ ప్లాంట్‌ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. 2016లో జైపూర్‌లో సింగరేణి నిర్మించిన 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల సంస్థకు ఏటా రూ.450 కోట్ల లాభాలు వస్తున్నాయి. ఈ ప్లాంటు ఇప్పటి వరకు దాదాపు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు అందించింది. అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)ను సాధిస్తుంది. ఈ ప్లాంటు సమర్థవంతంగా పనిచేస్తుండటంతో, ఇదే ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇది పూర్తయితే ఏడాదికి దాదాపు రూ.300 కోట్ల లాభాలు వస్తాయని అంచనా వేశారు.

మా సమస్యలను పరిష్కరించండి

- పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్‌కు టీఏల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో సాంకేతిక విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ టెక్నికల్ అసిస్టెంట్స్ కేంద్ర సంఘం (టీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శా ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా, జాయింట్ కమిషనర్ శేషకుమార్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్‌ల నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక నాయకుల సంఖ్య తక్కువగా ఉందనీ, వారి సంఖ్యను పెంచాలని తెలిపారు. పేస్కేల్‌ను అమలు చేయాలని కోరారు. బదిలీల్లేక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. వర్క్ ఫైల్ నిలిపేయాలనీ, ఇన్‌చార్జీ ఏపీవోలు, ఈసీలుగా చేస్తున్న టీఏలకు సంబంధించి అదనపు బాధ్యతలను తొలగించాలని తెలిపారు. సోషల్ ఆడిట్, క్వాలిటీ కంట్రోల్ సమస్య నుంచి టీఏలకు విముక్తి కల్పించాలని సూచించారు. ఈనెల 18న సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీ సభ్యులను పిలిచి మాట్లాడతామంటూ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏల సంఘం కోశాధికారి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షులు వెంకటేశ్‌గౌడ్, రాజేశ్వర్, నరసింహ, రమేష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

కనిష్క్ రెడ్డికి కేటీఆర్ నివాళ్లు



నవతెలంగాణ- నాగోల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాజీ కార్పొరేటర్ తీగల సుచరిత రెడ్డి కుమారుడు కనిష్క్‌రెడ్డి సంతాప సభను మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగోల్ డివిజన్‌లోని పోచంపల్లి బలవంత్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై కనిష్క్ రెడ్డి చిత్రపటానికి పూల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కనిష్క్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని నివాళ్లర్పించారు.

ఎన్ఎమ్‌డీసీతో కలిసి పనిచేస్తాం

- బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో పరస్పర సహకారం : సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశ అవసరాల దృష్ట్యా కీలక ఖనిజాల వెలికితీత (క్రిటికల్ మినరల్స్ మైనింగ్)లో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎమ్‌డీసీ)తో కలిసి పనిచేస్తామని సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం తెలిపారు. మంగళవారం నాడిక్కడి సంస్థ ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్లు, ఎన్ఎమ్‌డీసీ సీఎమ్‌డీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్‌లో అపార అనుభవం ఉన్న ఎన్ఎండీసీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ-హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులు, సింగరేణి వ్యాపార విస్తరణ ప్రణాళికల్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు, కీలక ఖనిజాల వెలికితీతలో సింగరేణికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భవిష్యత్ ప్రాజెక్టుల్లో సింగరేణిని సహ భాగస్వామిగా చేసుకుంటామని తెలిపారు. జార్ఖండ్‌లో ఎన్ఎమ్‌డీసికి దక్కిన బొగ్గు బ్లాక్‌లో అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్ఎండీసీ డైరెక్టరు విశ్వనాథ సురేశ్ (కమర్షియల్), వినయ్ కుమార్ (టెక్నికల్) , జయ్‌దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్) శ్రీమతి ప్రియదర్శిని గద్దం(పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ(ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కో ల్ మూమెంట్) ఎస్డీఎమ్ సుభానీ, జీఎం(ఫైనాన్స్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్ 'కొండపర్తి విలేజ్'

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి : మంత్రి సీతక్క
- దత్తత గ్రామంలో విస్తృత పర్యటన




నవతెలంగాణ -ములుగు

దేశానికే రోల్ మోడల్‌గా కొండపర్తి గ్రామం నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీమ్, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, రూ.7,84,700తో నిర్మించిన మసాలా యూనిట్, రూ.7,76,594తో కుట్టు మిషన్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం రిమోట్‌తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. ఇది 70 గృహాలు, 285 మంది ప్రజలున్న చిన్న గ్రామమని, అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని అన్నారు. తాను రాష్ట్రంలో ఏడు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకున్నానని, వాటిలో ఈ గ్రామం ఒకటని, అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గుజరాత్‌లో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా యూనిట్లకు పేరు ప్రఖ్యాతలు రావాలని ఆకాంక్షించారు. గ్రామంలో రూ.1.50కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్టు తెలిపారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరూ ఆదివాసీ బిడ్డలమేనని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో రవాణా సౌకర్యం కూడా లేని ఈ గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్టు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని అన్నారు. గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారని, దాంతో రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని అన్నారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని చెప్పారు. ఆదివాసీ గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని, అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. అనంతరం గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల వ్యాపారాల నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్టు చెప్పారు. అంతకుముందు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్, గ్రామస్తులు గవర్నర్‌ను ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుండు, గవర్నర్ సీఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మెన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, ప్రజలు పాల్గొన్నారు.

పసుపునకు మద్దతు ధర కల్పించాలి

- రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతుల మహాధర్నా



నవతెలంగాణ- మెట్‌పల్లి

పసుపుకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రైతు ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం రైతు ఐక్యవేదిక నాయకులు పసుపు రైతులతో కలిసి మహాధర్నా చేపట్టారు. ముందుగా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి పాత బస్టాండ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా రైతు ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేసినా మద్దతు ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా పసుపు క్వింటాల్ రూ.5 వేల ధర ఉండటం బాధాకరమని అన్నారు. జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో ప్రధాన పంట అయిన పసుపుకు మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర రూ.15వేలు కల్పించాలని, మార్కెట్ ఇంటర్వేషన్ స్కీమ్‌లో పసుపును కలపాలని కోరారు.

సహాయక చర్యల్లో రోబో టెక్నాలజీ

కార్మికులను వెలికి తీసేందుకు అహర్నిశలూ కృషి

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 14 కిలోమీటర్ల చివరన కదులుతున్న పైకప్పు

పొంచి ఉన్న ప్రమాదం, వెనక్కి తగ్గని టీం సభ్యులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదపుటంచున రెస్క్యూ టీం సభ్యులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. 14 కిలోమీటర్ల చివరన పైకప్పు కదులుతున్నా.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కార్మికుల ఆచూకీ కోసం రాత్రింబవళు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం సొరంగంలోకి రోబోను తీసుకుని రెస్క్యూ టీం వెళ్లింది. 18 రోజుల నుంచి జరుగుతున్న సహాయక చర్యల్లో ఒక కార్మికుని మృతదేహం బయటపడగా.. మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది. ఒకవైపు కడావర్ డాగ్స్, మరోవైపు సింగరేణి నేవీ ఆర్మీ నిపుణులు, తాజాగా రోబోలు రంగంలోకి దిగాయి. మంగళవారానికి మరికొన్ని మృతదేహాలు లభిస్తాయన్న ఆశతో రెస్క్యూ టీమ్‌లు ప్రయత్నాలు చేస్తున్నాయి. టీబీఎం మిషన్ ముందు 15 మీటర్లు డేంజర్ జోన్‌గా అధికారులు చెబుతున్నారు. సొరంగం కింది భాగాన తవ్వుతుంటే పైభాగం నుంచి మట్టి, నీళ్లు వస్తున్నాయి. దీంతో పైకప్పు కూలుతుందన్న భయంతో ఇప్పటికే సింగరేణిలో ఉపయోగించే సహాయక వస్తువులను తెప్పించారు. రోజుకు మూడు షిఫ్ట్‌ల్లో 110 మంది చొప్పున రెస్క్యూ టీం సభ్యులు పనిచేస్తున్నారు. మంగళవారం రోబో టెక్నాలజీతో అధికారులు సొరంగంలోకి వెళ్లారు. డి-వన్, డి-టు, డి-3 దగ్గర ఆపరేషన్ మొదలుపెట్టి డి-టు దగ్గర 8 మీటర్ల మేర మట్టిని తీశారు. ఇక్కడ కార్మికుల ఆనవాళ్లు కనిపించినట్టు తెలుస్తోంది. అయినా టీబీఎం మిషన్ ఉండటంతో దానిని గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి ముందుకు వెళ్లాల్సి ఉంది. టీబీఎం మిషన్ మట్టిలో కూరుకపోవడంతో దానిని వెలికితీయడం కష్టంగా మారిందని అధికారులు తెలిపారు.

సహాయక చర్యలపై సమీక్ష..

డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం టన్నెల్ ఆఫీసులో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టన్నెల్ సహాయక చర్యలలో అనుసరించాల్సిన విధి విధానాలు, రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు హైదరాబాద్ నుంచి అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన బేస్డ్ కెమెరా సదుపాయం గల రోబోటిక్‌తో సంస్థ ప్రతినిధులు విజయ్, అక్షయ్ లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. కడావర్ డాగ్స్ కూడా ప్రమాద ప్రదేశానికి వెళ్లాయని తెలిపారు. ఈ సమావేశంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలే..

సొరంగంలో సహాయక చర్యలకు అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రతి రెండున్నర కిలోమీటర్లకు ఒక దగ్గర నీటిని నిల్వ చేసి బయటకు పంపించేస్తున్నారు. రెండు గంటలకు ఒకసారి విద్యుత్ అంతరాయం ఏర్పడటం వల్ల వాటర్ పంపింగ్ చేయడం సమస్యగా మారింది. ముఖ్యంగా సొరంగంలో వెలుతురు లేకపోవడం కూడా కష్టంగా ఉంది.

ఇంగ్లీష్ ప్రశ్నాపత్రంలో అస్పష్టత ఉన్న ప్రశ్నకు పూర్తి మార్కులివ్వాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ఇంగ్లీష్ పరీక్ష ప్రశ్నాపత్రంలో అస్పష్టత ఉన్న ఏడో ప్రశ్నకు విద్యార్థులకు పూర్తి మార్కులను ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. మార్కులను కలిపి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనేక ఏండ్లుగా ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని తెలిపారు. పరీక్షల నిర్వహణ, ప్రశ్నాపత్రాల తయారీ, ముద్రణ వంటి వాటిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ అలాంటి చర్యలు బోర్డు తీసుకున్నట్టు కనిపించడం లేదని విమర్శించారు. ఇంగ్లీష్ ప్రశ్నాపత్రం ఏడో ప్రశ్నలో పై డయాగ్రామ్‌ను పరిశీలించి సమాధానాలను రాయాలంటూ ఇంటర్‌బోర్డు పేర్కొందని వివరించారు. డయాగ్రామ్ కనిపించకుండా విద్యార్థులను గందరగోళానికి గురయ్యేలా చేసిందని తెలిపారు. అయితే ఆ ప్రశ్నకు జవాబు రాసేందుకు ప్రయత్నించిన విద్యార్థులే మార్కులను ఇస్తామంటూ ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటన తప్పును వెనకేసుకుని వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం ఉన్నందున ఆ ప్రశ్నకు ఉన్న నాలుగు మార్కులను పరీక్ష రాసిన విద్యార్థులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించేలా చూడండి

- డిప్యూటీ చైర్మెన్‌కు బండ ప్రకాశ్, మండలి పక్ష నేత మధుసూదనాచారి, బీఆర్ఎస్ నేతలకు జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ ప్రతిపక్ష పార్టీల నేతలను కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్‌కు, తెలంగాణ భవన్‌లో మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కె.కవితలకు జేఏసీ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో యాదయ్య గౌడ్‌తో పాటు నెమలి సుభాశ్‌గౌడ్(సిద్దిపేట), ఎం.విద్యాసాగర్, బొట్ల రవి(వరంగల్), కేశబోయిన మల్లయ్య(సూర్యాపేట), నరసింహనాయక్(కొడంగల్ నియోజకవర్గం), లావణ్య, అరుణ, రెక్కల ఇంద్ర(యాదాద్రి భువనగిరి), తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదయ్యగౌడ్ మాట్లాడుతూ..అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ బిల్లుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం సర్పంచులకు అన్యాయం చేసిందనీ, తాము అధికారంలోకి వస్తే పెండింగ్ బిల్లులు ఇస్తామని మోసపూరిత మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు సర్పంచ్ ల సమస్యలను రేవంత్ సర్కారుగానీ, మంత్రి సీతక్కగానీ పట్టించుకోవడం లేదని వాపోయారు. పెండింగ్ బిల్లులు రాక, అప్పులు తీర్చలేక సర్పంచుల ఆత్మహత్య చేసుకున్న సందర్భాలున్నాయని ఉదహరించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా పెండింగ్ బిల్లుల సమస్యను క్లియర్ చేసేలా సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు.

రెండో దశ టెలిమెట్రీ కేంద్రాలకు

- రూ.7 కోట్లు ఇవ్వండి సాగునీటికి శాఖకు కేఆర్ఎంబీ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నీటి పంపకాల కోసం టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేసేందుకు రూ.7 కోట్లు ఇవ్వాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) తెలుగు రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు కేఆర్ఎంబీ సభ్యులు డాక్టర్ ఆర్ఎన్ శంకువా మంగళవారం రెండు రాష్ట్రాల సాగునీటి శాఖ కార్యదర్శులకు లేఖ రాశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆమోదించిన నేపథ్యంలో నిధులు వెంటనే కేటాయించాలని కోరింది. 19వ కేఆర్ఎంబీ భేటీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్ తన వాటా నిధులు ఇవ్వకపోతే, తామే మొత్తం వ్యయాన్ని సమకూరుస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి చెప్పిన సంగతి తెలిసిందే.

27న పోలవరం ప్రాజెక్టు అథారిటీ భేటీ

పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) సమావేశం ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనుంది. ఈమేరకు పీపీఏ సభ్యకార్యదర్శి ఎం. రఘురామ్ మంగళవారం లేఖ రాశారు. ఈ మేరకు ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చారు. రెండు రాష్ట్రాల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ అంతరాష్ట్ర సమస్యలను పీపీఏ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

అధ్యాపకులకు నేడే నియామకపత్రాలు అందజేత

- 1,532 మందికి రవీంద్రభారతిలో ఇవ్వనున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్, సాంకేతిక విద్యలో నూతనంగా ఎంపికైన జూనియర్ లెక్చరర్లు (జేఎల్), పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకపత్రాలను బుధవారం అందజేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అధ్యాపకులకు నియామక పత్రాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. గడిచిన కొన్నేండ్లుగా విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కాలేజీల్లో అర్హత కలిగిన, నిబద్ధతతో కూడిన అధ్యాపకులను నియమించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యకు సంబంధించి పురుషులు 794 మంది, మహిళలు 498 మంది కలిపి 1,292 మంది జూనియర్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ కాలేజీలకు సంబంధించి పురుషులు 177 మంది, మహిళలు 63 మంది కలిపి 240 మంది అధ్యాపకులు కలిపి మొత్తం 1,532 మంది నియామక పత్రాలను అందుకుంటారని వివరించారు. ఇది రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడంలో తీసుకుంటున్న చర్య అని తెలిపారు. అద్భుతమైన కృషి, సామర్థ్యాన్ని ప్రదర్శించిన లెక్చరర్లకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వారి నియామకం, విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడంలో విద్యార్థులకు ఉత్తమమైన విద్యా వాతావరణం అందించడంలో తాము నిబద్ధత కలిగి ఉన్నామని వివరించారు.

కొత్తగా నియామకమైన అధ్యాపకులకు విద్యాశాఖ విధానాలు, బోధన విధానాలపై ఓరియెంటేషన్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తర్వాత వారిని రాష్ట్రంలోని వివిధ జోన్లలోని కాలేజీలకు నియమించి బోధనా సిబ్బంది కొరతను తగ్గిస్తామనీ, తద్వారా విద్యార్థులు-అధ్యాపకుల మధ్య నిష్పత్తిని మెరుగుపర్చేందుకు వీలయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలను ఇంటర్ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం లక్ష్మారెడ్డి 9866081660 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల్లో మరణాల నివారణకు కృషి చేయాలి

ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చామా అనేలా పనిచేయొద్దు

రవాణాశాఖ గౌరవం పెరగడం అవసరం

త్వరలోనే ఆటోమేటిక్ ఫిట్‌నెస్ టెస్టింగ్ సెంటర్లు : ఏఎంవీఐల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించేలా నూతన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ పని చేయాలని, తద్వారా రవాణాశాఖకు మంచి పేరు తీసుకురావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కొత్తగా ఎంపికై.. నియామకపత్రాలు పొందిన ఏఎంవీఐలకు మంగళవారం హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులను రవాణాశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ నర్మదతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేదని, ఇప్పుడు నాలుగు నెలలపాటు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని, రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుందని అన్నారు. ఫిట్‌నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయొద్దని సూచించారు. రవాణా శాఖకు మొదటిసారి లోగో తయారు చేశామన్నారు. డిపార్టుమెంట్ లోగోతో వాహనాలు ఇస్తామని చెప్పారు. పాత వారికి 50 మంది చొప్పున ఒక బ్యాచ్‌గా రెండు నెలల శిక్షణ ఉండాలన్నారు. వినియోగదారులకు పారదర్శకమైన సేవలు అందించేందుకు త్వరలోనే ఆటోమేటిక్ ఫిట్‌నెస్ టెస్టింగ్, డ్రైవింగ్ సెంటర్లతో పాటు వాహన, సారథిలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. స్కిల్స్ డెవలప్‌మెంట్, క్రమశిక్షణ తదితర అంశాలపై ఏఎంవీఐలకు శిక్షణ ఇస్తారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రవాణాశాఖ ఏడాది కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిందన్నారు. 65 సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసీ ద్వారా సారథి డేటా పోర్టింగ్ అయిపోయిందన్నారు. పది రోజుల్లో సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ప్రారంభిస్తామని, నెల రోజుల్లో వాహన్ అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రమాదాల్లో మరణాలను తగ్గించడానికి రవాణా శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. స్కూల్ నుంచే ట్రాఫిక్‌పై అవగాహన కల్పించడానికి యునిసెఫ్ గైడెన్స్‌లో స్కూల్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణలో నెల రోజులపాటు రోడ్ సేఫ్టీ కార్యక్రమం అద్భుతంగా జరిగిందని కేంద్ర ప్రభుత్వం అభినందించిందని గుర్తు చేశారు. టెక్నాలజీని ఉపయోగించి ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రమాదాలు జరిగే ప్రాంతాల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించామని, ప్రమాదాలు జరగకుండా అక్కడ తీసుకోవాల్సిన దానిపై ఆర్అండ్‌బీ తదితర విభాగాలతో కలిసి మరమ్మతులు చేపట్టామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.230 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ప్రతిపాదనలు పంపించామన్నారు. ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ కోసం రవాణా శాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ వ్యవస్థ త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. కార్యక్రమంలో జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, డీటీసీలు, ఆర్టీవోలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యలపై చర్చకు సన్నాహాలు

టన్నెల్ ప్రమాదాన్ని హైలైట్ చేసే ఆలోచన



బడ్జెట్‌లో భారీ నిధులకు పట్టుబట్టే అవకాశం

ప్రతిపక్షాల వ్యూహాప్రతివ్యూహాలు

ధీటుగా ఎదుర్కొనేందుకు సర్కారు యత్నం

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాగునీటి సమస్యలపై సర్కారుతో అమీతుమీ తేల్చు కునేందుకు ప్రతిపక్షాలు సన్నద్ధమవుతున్నాయి. కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం విషయమై బుధవారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో వాడీవేడీ చర్చకు అవకాశాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ వేదికగా ఇటు అధికార, అటు ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరగనుంది. అధికార కాంగ్రెస్‌ను ఢీకొట్టేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే సన్నాహాలు పూర్తిచేసుకుంది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఇప్పటికే ఇక నుంచి శాసనసభా సమావేశాలకు హాజరవుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీఐ, బీజేపీ సైతం తరతమ స్థాయిలో ఆయా ప్రజాసమస్యలతోపాటు సాగునీటి రంగం ఇబ్బందులు, బడ్జెట్ తదితర అంశాలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించనున్నాయి. ప్రధానంగా సాగునీటి రంగానికి కేటాయింపులు పెంచాలనే డిమాండ్ దీర్ఘకాలికంగా రాజకీయపార్టీలు, ప్రతిపక్షాల నుంచి వస్తున్న సంగతి తెలిసిందే. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ వ్యవహారాలను బట్టబయలు చేసే లక్ష్యంతో ఉంది. అలాగే కేంద్రంలోని మోడీ సర్కారు సహాయ నిరాకరణ గురించి అసెంబ్లీ సమావేశాల్లో నిలదీయనుంది. రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టుల అనుమతులతోపాటు నిధులు కేటాయింపులకు సంబంధించి కేంద్రం వైఖరిని ప్రశ్నించాలని ఉద్దేశ్యంతో సర్కారు ఉంది. పెద్దన్న అంటూ గౌరవిస్తున్నా ఎలాంటి సాయం ఢిల్లీ నుంచి అందకపోవడంతో ఇక అమీతుమీ తేల్చుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ సర్కారు కనిపిస్తున్నది. గత బడ్జెట్‌లో సాగునీటి రంగానికి కేటాయించిన నిధుల విషయాన్ని ఈసందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడం ద్వారా కేంద్రాన్ని ఇరుకున పెట్టాలనీ, తద్వారా రాష్ట్ర బీజేపీకి ముకుతాడు వేయాలని భావిస్తున్నది. నీటిని నిల్వచేసేందుకు నిర్మించే వాటర్‌షెడ్లు, ఇతర పథకాల కోసం చేపట్టిన 'కృషి సించాయ్ యోజన' పథకానికి స్వల్పంగా కేంద్రఆర్థిక మంత్రి బడ్జెట్‌లో నిధులు చూపించారు. గతంలో వీటికి రూ.4000 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.2505 కోట్లిచ్చి కోతపెట్టారు. దేశవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.67 వేల కోట్లు ఇచ్చారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకం మిషన్ భగీరథకు సాధారణ నిధులు తప్ప ప్రత్యేక కేటాయింపులే లేకపోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సొంత ప్రాజెక్టు నదుల అనుసంధానానికి ఆశించిన స్థాయిలో నిధుల కేటాయింపు లేదు. గత ఏడాదిలో రూ.4000 కోట్లు ఇచ్చి, ఈసారీ రూ.2400కు కుదించారు. నదుల అనుసంధానం పేరుతో సమీక్షలు, సమావేశాలు పెట్టి హడావిడి చేయడం మినహా కేంద్రం మరే పురోగతి సాధించలేదు. సాగునీటి ప్రాజెక్టుల కోసం కేంద్రం ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రాజెక్టు(ఏఐబీపీ) పథకం గత ఏడాది రూ.8260 కోట్లను కేటాయించగా, తాజా బడ్జెట్‌లో రూ. 6621 కోట్లకు కుదించారు. ఆయా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే ఈ పథకం నిధులను అందజేస్తారు. కాగా తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులకు గత కేంద్ర బడ్జెట్‌లో నయాపైసా ఇవ్వలేదు. సరికదా అనుమతుల ఫైలును తిరిగి పంపినట్టు సోమవారం రాజ్యసభలో కేంద్ర మంత్రి రాజ్‌భూషన్ చౌదరి ప్రకటించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో ఇప్పటికే ఒక ఇంజినీర్ మరణించారు. మిగతా ఏడుగురి కోసం విస్తృత ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిపైనా అసెంబ్లీ సమావేశాల్లో గరంగరం చర్చ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పసుపు రైతుల బాధలు పట్టని సర్కార్

క్వింటాలుకు రూ 15 వేలు చెల్లించి కొనుగోలు చేయాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పసుపు రైతుల బాధలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక పసుపు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్వింటాలుకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీతో పాటు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారనీ, కానీ ఇప్పుడు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని నిలదీశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో కేంద్ర మంత్రులు సైతం ముఖం చాటేశారని విమర్శించారు.

తోట గంగారాం గారి మృతి బాధాకం

తెలంగాణ సచివాలయం మాజీ సీఎస్ఓ, సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి దిగ్భ్రాంతికరమమని కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు శాఖకు ఉత్తమ సేవలందిస్తున్న ఆయన లిఫ్ట్ ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

డీనోటిఫైడ్ సర్టిఫికెట్లు జారీ చేయాలి

సంచార జాతులకు (డీఎన్టీ) సర్టిఫికెట్లు జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్టిఫికెట్లు లేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొళ్ల శివశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ సంచార జాతుల సంఘం నాయకులు కోల శ్రీనివాస్ మంగళవారం కవితను కలిసి విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను శాసన మండలిలో లేవనెత్తాలని అభ్యర్థించారు. అ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎన్టీ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మహిళల రక్షణ ప్రభుత్వాలకు పట్టదా?

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి జ్యోతి

21-23 తేదీల్లో మహిళా వికలాంగుల సంక్షేమం : సాధికారాతపై రాష్ట్ర సదస్సు

పోస్టర్‌ను ఆవిష్కరించిన నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళలకు రక్షణ కల్పించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా? అని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి జ్యోతి ప్రశ్నించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా వికలాంగుల సంక్షేమం, సాధికారత అంశంపై రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ నెల 21-23 తేదీల్లో ఆ సదస్సును సుమారు 500మందితో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన తర్వాత మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల బీజేపీ పాలనలో మహిళలపై 28 శాతం నేరాలు పెరిగాయాని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 4లక్షల మంది మహిళా వికలాంగులున్నారని చెప్పారు. ఐక్యరాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రంలో ఆర్టికల్ 3,6లలో మహిళా వికలాంగుల హక్కులను పొందుపర్చినా అమలుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా వికలాంగుల్లో వివాహం కానివారి సంఖ్య సాధారణ మహిళలతో పోల్చితే నాలుగు రేట్లు అధికంగా ఉందని చెప్పారు. 70శాతం మంది మానసిక వికలాంగులు లైంగిక దూరక్రమణకు గురవుతున్నారని తెలిపారు. గృహ హింస చట్టంలోని సెక్షన్ 3(బి)(డి)మహిళా వికలాంగులు వినియో గించు కోవటం లేదన్నారు. వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు జె రాజు, సహాయ కార్యదర్శి జె దశరథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, మహిళా నాయకులు దీపికా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగ జేఏసీ అత్యవసర సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ సమాయత్తమవుతున్నది. అందులో భాగంగానే బుధవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తున్నది. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించే అవకాశమున్నది. పెండింగ్ బిల్లులకు సంబంధించి ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ నుంచి పెండింగ్ బిల్లులను చెల్లిస్తామంటూ ఆయన హామీ ఇచ్చారు. నెలకు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు విడుదల చేస్తామన్నారు. వాటితోపాటు ఉద్యోగులకు సంబంధించి నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీ నివేదికను అమలు చేయాల్సి ఉన్నది. 317 జీవో బాధిత ఉద్యోగులందరికీ న్యాయం చేయాలి. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలుస్తున్నది.

ఫోన్‌పేకు 60 కోట్ల వినియోగదారులు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ఏకంగా 60 కోట్ల వినియోగదారుల మైలురాయిని దాటినట్లు ప్రకటించింది. దేశంలో తమ కార్యకలాపాలు ప్రారంభించి 10 ఏళ్లు కావడం, ఇదే సమయంలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానున్న వేళ ఈ మైలురాయి యాదృచ్ఛికమే అయినప్పటికీ తమకు ఇది గొప్ప గర్వకారణమని ఫోన్ పే కో-ఫౌండర్, సీఈఓ సమీర్ నిగమ్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు తమ వినియోగదారుల అవసరాలను తీర్చడంలో ముందుంటామని ఆయన తెలిపారు.



స్పేస్‌ఎక్స్‌తో ఎయిర్‌టెల్ ఒప్పందం

- భారత్‌లోనూ స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్

న్యూఢిల్లీ : భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్‌నెట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్టు భారతీ ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో వినియోగదారులకు స్టార్‌లింక్ హైస్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు లభ్యం కానున్నాయని పేర్కొంది. కాగా.. స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేసన్ సేవలకు కేంద్రం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది. అప్పుడే ఈ సేవలను భారత్‌లో ఇవ్వడానికి వీలుంటుందని తెలిపింది. భారత్‌లోని యూజర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పని చేయడం ఓ కీలకమైన మైలురాయని, తర్వాతి తరం శాటిలైట్ కనెక్టివిటీని యూజర్లకు అందించాలనే తమ నిబద్ధతకు నిదర్శనమని ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం అమల్లోకి వస్తే భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు లభించనుంది.

బిజినెస్

ఫిలిప్స్‌తో మెడ్‌ట్రానిక్స్ భాగస్వామ్యం



గుర్గావ్ : వైద్య సాంకేతికతలో అగ్రగామి అయిన మెడ్‌ట్రానిక్ తాజాగా ఆరోగ్య సాంకేతికత సంస్థ ఫిలిప్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్ట్రక్చరల్ హార్ట్ డిసీజెస్ కోసం అధునాతన ఇమేజింగ్ టెక్నిక్‌లపై కార్డియాలజిస్టులు, రేడియాలజిస్టులకు అవగాహన కల్పించడానికి, శిక్షణ ఇవ్వడానికి ఒప్పందంపై సంతకం చేసినట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి. ముఖ్యంగా ఎండ్-స్టేజ్ రీనల్ డిసీజ్ (ఈఎస్ఆర్‌డీ) రోగులకు సేవలందించడంలో ఎకోకార్డియోగ్రఫీ (ఎకో), మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) వంటి మల్టీ మోడాలిటీ ఇమేజింగ్‌లో 300 మందికి పైగా వైద్యుల నైపుణ్యాన్ని పెంచడాన్ని ఈ భాగస్వామ్యం లక్ష్యమని మెడ్‌ట్రానిక్ ఇండియా ఎండీ మన్దీప్ సింగ్ కుమార్ పేర్కొన్నారు.

ఏప్రిల్‌లో ఎల్ఈడీ ఎక్స్‌పో

ముంబయి : లైటింగ్ రంగంలో ఆటోమేషన్, ఇంధన పొదుపు, వినూత్న కల్పనలపై వచ్చే నెలలో ఎల్ఈడీ ఎక్స్‌పోను నిర్వహించనున్నట్టు ఫ్రాంక్‌ఫర్ట్ ట్రేడ్ ఫెయిర్స్ ఇండియా తెలిపింది. ఏప్రిల్ 3-5 తేదిల్లో ముంబయిలో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. ఇందులో 200 మంది ఎగ్జిబిటర్లు తమ 6000 పైగా వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని వెల్లడించింది.

ఇండుస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు క్రాష్



ముంబయి : ప్రయివేటు రంగంలోని ఇండుస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు కుప్పకూలాయి. ఆ బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు చోటు చేసుకోవడంతో మంగళవారం మదుపర్లు అమ్మకాలకు దిగారు. దీంతో బీఎస్ఈలో ఇండుస్‌ఇండ్ బ్యాంక్ షేర్ 27.17 శాతం లేదా రూ.244.65 పతనమై రూ.655.95కి జారుకుంది. ఇది 52 వారాల కనిష్ఠ స్థాయి. రెగ్యులేటరీ ఫైలింగ్‌లో డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన ప్రక్రియల అంతర్గత సమీక్ష సందర్భంగా ఖాతాల బ్యాలెన్స్‌లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించినట్టు సోమవారం ఇండస్‌ఇండ్ బ్యాంక్ పేర్కొంది. దాంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు అంచనా వేసింది. ఇది రూ.1,530 కోట్ల నష్టానికి సమానం. సెప్టెంబర్ 2023లో ఆర్బీఐ జారీ చేసిన సూచనల మేరకు ఈ సమీక్ష జరిగింది. ఈ విషయాన్ని ఆడిటర్ పరిశీలిస్తుందని, మార్చి 2025 నాటికి నివేదిక వస్తుందని అంచనా వేస్తున్నట్టు పేర్కొంది. అయితే, ప్రతికూల ప్రభావాన్ని తట్టుకోగలమని బ్యాంక్ స్పష్టం చేసింది. ఇండుస్‌ఇండ్ బ్యాంక్ ప్రకటన షేర్లపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. ఫలితంగా ఒక్క పూటలోనే ఆ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.70,161.6 కోట్ల నుంచి రూ.51,102 కోట్లకు పడిపోవడంతో రూ.19,059 కోట్ల విలువ చేసే మదుపర్ల సంపద హరించుకుపోయింది. ఒక్క పూటలో ఈ స్థాయిలో ఇండుస్‌ఇండ్ బ్యాంక్ నష్టపోవడం ఇది వరకు ఎప్పుడూ జరగలేదు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com



యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, నేరశాతం తగ్గింపునకు అన్ని చర్యలు చేపట్టాలని డీసీపీని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను కలసిన కార్పొరేటర్

నవతెలంగాణ-హయత్ నగర్



జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని మంగళవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత వినతి పత్రం అందజేశారు. డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజ్, మంచి నీటి పైప్ లైన్ సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున హయత్ నగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతిలో కోరినట్టు తెలిపారు.

మారుతున్న
టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు



- నాలుగు వందల శిక్షణ కార్యక్రమాలతో ఏడు వేల మంది అధికారులకు శిక్షణ
- 2025-26 వార్షిక ట్రైనింగ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్ ఆఫ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వార్షిక క్యాలెండర్‌ను ఉన్నతాధికారుల సమక్షంలో కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర రావు మంగళవారం ఆవిష్కరించారు. కాలేజీలోని సెంటర్ ఫర్ క్లయిమేట్ చేంజ్, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్, డిజైన్ ప్రొటోటైప్, ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్, ఫ్యాకల్టీ డెవెలప్ మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మేనేజిమెంట్ టెక్నాలజీ, మైనింగ్ డివిజన్, పవర్ అండ్ ఎనర్జీ డివిజన్, క్వాలిటీ ప్రొడక్షన్, వాటర్ రిసోర్సెస్ మేనేజిమెంట్, ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ, స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ తదితర విభాగాల్లో ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి మార్చ్, 2026 వరకు నిర్వహించాల్సిన శిక్షణ కార్యక్రమాలను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని డాక్టర్ రామేశ్వర్ రావు ఆదేశించారు.

ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించామని, శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీలు దేశంలో ఎక్కడున్నప్పటికీ వారితోనే శిక్షణ ఇప్పించాలని డైరెక్టర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఇంజనీరింగ్ ప్రొఫెషనల్స్‌కు ఎప్పటికపుడు నూతనంగా వచ్చే అన్ని నైపుణ్యాలు అవసరమవుతాయని, అందుకే వారిని వివిధ సెమినార్లు, వర్క్ షాప్స్, ఎడ్యుకేషనల్ టూర్స్, కాన్ఫరెన్సెస్, ఈ -లర్నింగ్ తదితర విధానాల ద్వారా ఉత్తేజపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చే సంస్థ ఆసియా మొత్తానికి హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ మాత్రమే ఉందని, జియో స్పెషియల్ సొల్యూషన్స్, స్మార్ట్ సిటీస్ ల్లో గ్రీన్ బిల్డింగ్స్ ఆవశ్యకత, కొండ ప్రాంతాల్లో నిర్మించే కట్టడాలపై సవాళ్లు, 3డి ప్రింటింగ్ ఆవశ్యకత, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, కాన్ ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్, ఎనర్జీ అండ్ సేఫ్టీ ఆడిట్, మైనింగ్ జియాలజీ, ఐటీ సొల్యూషన్స్ ఇన్ డిస్కమ్, సిక్స్ సిగ్మా గ్రీన్ బెల్ట్, ఆటోమేషన్ ఇన్ మైక్రో ఇరిగేషన్, 5జీ, టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, డ్రోన్ టెక్నాలజీ తదితర సుమారు 400 కార్యక్రమాలపై రూపొందించినట్టు తెలిపారు. శిక్షణ వచ్చే నెల ఏప్రిల్ నుండి మార్చ్, 2026 వరకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ రామేశ్వర్ రావ్ తెలిపారు. వీటితో పాటుగా ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ప్రభుత్వ కట్టడాలపై థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్వీసెస్ అందించనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ద్వారా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తించిన వివిధ మేనేజిమెంట్ కోర్సులు విద్యార్థులకు నిర్వహించడంతో పాటుగా వారికీ ప్లేస్ మెంట్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

1981 నుండి గత నాలుగున్నర దశాబ్దాలుగా ఏటా సుమారు మూడు నుండి నాలుగు వందల శిక్షణ కార్యక్రమాలను రూపొందించుకుని దేశంలోని వివిధ ప్రాంతాల్లోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న సుమారు ఆరు నుండి ఏడు వేల సిబ్బందికి హాస్టల్ సౌకర్యంతో కూడిన శిక్షణ ఇస్తున్నామన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, మినిస్ట్రీ అఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్, మినిస్ట్రీ అఫ్ రూరల్ వాటర్ సప్లై, డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కేంద్ర జల జీవన్ మిషన్ తదితర శాఖలకు చెందిన కార్యక్రమాల రూపకల్పనలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాకీ రిసోర్స్ సెంటర్‌గా పనిచేస్తున్నదని అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాకు చెందిన వివిధ విభాగాలకు ఇప్పటికే ఐఎస్ఓ సర్టిఫికెట్స్ వచ్చాయని, తొమ్మిది సార్లు గోల్డెన్ పీకాక్ అవార్డులు వచ్చాయని, భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకుని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృషి చేస్తుందని డైరెక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. ఈ సమావేశంలో వివిధ హెడ్స్ అఫ్ డిపార్టుమెంట్స్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ పీ. శ్రీధర్, డాక్టర్ సాగర్, డాక్టర్ పీ. రాజారావు, సయ్యద్ ఆర్, డాక్టర్ భరత్, శ్రీధర్ బాబు, ఎస్. లక్ష్మి కాంతారావు, కె.జె.అమర్నాథ్, అనితా అగర్వాల్, సాయికిశోర్, డాక్టర్ నరేష్, సీ.హెచ్. తిలక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు



- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఎల్బీనగర్‌లో ఉన్న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన అంతర్జాతీయ మహిళల దినోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలంటే కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వ్యాపారాలు సైతం స్వతహాగా చేయగలుగుతున్నారన్నారు. స్త్రీ అంటే మాతృమూర్తిగా ఒక అక్కగా, ఒక చెల్లెగా, ఒక భార్యగా, ప్రతి ఒక్క బాధ్యతను తన భుజ స్కందాలపై వేసుకొని తన కుటుంబాన్ని చక్కబెడుతుందన్నారు. అటువంటి మహిళకు సమాజం ఎప్పుడు కృతజ్ఞత చూపాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్డి జాగృతి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి, రెడ్డి జాగృతి మహిళ అధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, సిని నటుడు శివారెడ్డి, వివిధ రంగాల్లోనీ మహిళా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కార్ల అద్దాల బ్లాక్ ఫిలింల తొలగింపు



నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా చంద్రాయణగుట్ట ఏసీపీ చంద్రకుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీను నాయక్, ఎస్సై మహమ్మద్ గని, ఏఎస్ఐ రమేష్ ట్రాఫిక్ పోలీసుల సిబ్బంది శివకుమార్, వెంకట్ రెడ్డి, రవికుమార్, రాజా వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు ఐపీఎస్ కార్ల అద్దాలకు అంటించుకున్న బ్లాక్ ఫిలిం (టింటెడ్‌గ్లాస్) లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన అనేక ఘటనల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల నేతృత్వంలో బ్లాక్ ఫిలింల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ జరుగనుందని తెలిపారు. కారు కిటికీలు, ముందు, వెనుక అద్దాలకు కనీసం 70 శాతం, సైడ్ గ్లాసులకు 50 దృశ్యమానత కలిగి ఉండాలని చెప్పారు. ఆర్టీవో అనుమతి లేకుండా టింటెడ్ గ్లాస్‌ను ఉపయోగించడం నేరమని, అందుకు జరిమానా విధిస్తామన్నారు. చాలామంది వేడిని, కాంతి ప్రసరణను తగ్గించేందుకు, గోప్యతను పెంచేందుకు, వాహనం రూపాన్ని మెరుగుపరుచుకోవడం కోసం టింటెడ్ గ్లాస్‌ను వాడుతారని, అయితే దేశంలో టింటెడ్ గ్లాస్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. బ్లాక్ ఫిలిం వాడకం సెక్యూరిటీ దృష్ట్యా కేవలం వీఐపీలకు మాత్రమే అనుమతి ఉందని, సామాన్య ప్రజలు ఎవరూ వాడడానికి వీలులేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం రోడ్డు లైన్ వద్ద వాహనాల తనిఖీ



నవతెలంగాణ-చంపాపేట్

చంద్రయాన్ గుట్ట నియోజకవర్గం పరిధిలోని శ్రీశైలం రోడ్ లైన్ వద్ద చంద్రయాన్‌గుట్ట పోలీస్ స్టేషన్ ఏసీపీ మనోజ్ కుమార్, సీఐ గురునాథ్ ఆదేశం మేరకు ఎస్సైలు కరీం, బి. పోచయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ మార్చిడి చేస్తే చట్టరీత్య నేరమని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని హెచ్చరించారు. రాంగ్ రూట్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనం ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనీఖీల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగ భూషణ్ చారి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

మిల్లెట్స్‌ను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగ భూషణ్ చారి అన్నారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ గత 15 రోజులుగా ఆరోగ్యకరమైన మిల్లెట్స్ ఆహారంపై అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాన్స్ మిల్లెట్స్ గ్రూప్ ద్వారా మహిళలకు 15 రోజులుగా మిల్లెట్స్ ఆహారంపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో తర్ఫీద్ పొందిన వివిధ రకాల మిల్లెట్స్ వంటకాలు వండి విక్రయించామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్‌జీఓ. ఎస్ రాజ్యలక్ష్మి, డాక్టర్స్ శ్రేయ, ఆర్‌పి రాజేందర్, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో
విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



- విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 30శాతం నిధులు కేటాయించడంతో పాటు, విద్యాశాఖ మంత్రిని నియమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. హయత్‌నగర్ మండల కేంద్రంలో మంగళవారం బొంగు అరుణ్ కుమార్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తైనా ఇప్పటికీ విద్యా రంగ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానాలను కొనసాగిస్తూ, విద్యా రంగ సమస్యలను నిర్లక్ష్యం చేయడం నిరాశను కలిగిస్తోందన్నారు.

శోభాయమానంగా మారిన విద్యా కమిటీలు

ప్రభుత్వం నియమించే విద్యా కమిషన్లు, ఇతర కమిటీలు కేవలం షోకేస్‌లుగా మారాయని మండిపడ్డారు. విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు, విద్యా రంగానికి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా, కనీసం 20% నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి సక్రమంగా నిధులు వెచ్చించకుండా, వాటిని ప్రైవేటీకరణ వైపు నడిపే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలన్నారు. విద్యా రంగ సమస్యలు మరింత తీవ్రతరం కాకుండా ఉండాలంటే, విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. గత 15 నెలలుగా తెలంగాణకు విద్యాశాఖ మంత్రే లేకుండా ఉండటం విచారకరం అని అన్నారు. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించగలుగుతుందని అభిప్రాయపడ్డారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై చర్యలు..

రంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అధికారిక గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, అకాడమీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, విద్యార్థులను మోసం చేస్తున్న సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు ఈనపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించాలి

- భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



నవతెలంగాణ-చంపాపేట్

వినయ్‌నగర్ కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ రెండు నెలల నుండి ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని ప్రేర్న జేవెల్ రెసిడెన్సి వద్ద డ్రైనేజీ పైపులైన్ పొంగిపొర్లుతుందన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినయ్ నగర్ కాలనీ భోజి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల రోడ్ ఎదురుగా రోడ్డు వరకు డ్రైనేజీ పైపు లైన్ పాతది కావడం వల్ల మురుగు వెనుకకు రావడంతో రోడ్డుపై పొంగిపొర్లుతుందని, కాలనీలలో వరద ఏరులై పారుతుందన్నారు. వరద తగ్గిన తరువాత వీధులన్నీ మురుగుతో బురదగా మారుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులు తదితరులు ఉన్నారు.

చిత్రా లేవుట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



- పెండ్యాల నగేష్

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సహకారంతో చిత్రా లేవుట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నగేష్ స్పష్టం చేశారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సమావేశాన్ని మంగళవారం కాలనీ కమ్యునిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారుల సహకారంతో కాలనీలో వంద శాతం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. చిత్రా లేవుట్ కాలనీలో సమగ్రాభివృద్ధి చేసి ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చి దిద్దడమే నూతన కార్యవర్గం లక్ష్యం అన్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కాలనీ కావడం, రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలో ఉన్న కారణంగా వాహనదారులు కాలనీలో వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని వివరించారు. అదే విధంగా ఎన్టీఆర్ నగర్ కూరగాయలు మార్కెట్‌కు వచ్చే వాహనదారులు కూడా ఇష్టారాజ్యంగా కాలనీ ప్రధాన రహదారిలో అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. పోలీసులు సహకారంతో ఈ సమస్యను అధిగమించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా మల్లిఖార్జున్‌లు ఎన్నికయ్యారు. అనంతరం కాలనీవాసులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

ఉప్పుగూడ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - చంపాపేట్

ఉప్పుగూడ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. కోటయ్య అన్నారు. ఉప్పుగూడ డివిజన్‌లోని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చంద్రాయణగుట్ట నియోజకవర్గం ఉప్పుగూడ డివిజన్లో, శంకర్బాగ్, సాయిబాబా నగర్, బస్తీలలో స్థానిక సమస్యల మీద సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ కోటయ్య, ఎం లక్ష్మమ్మలు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెబుతుంది కానీ వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఒక మాట.. ఇప్పుడు ఒక మాట మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి ఓటు వేసినందుకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు పేద కుటుంబాల వారు తమకు రేషన్ కార్డు లేదని, దానితోపాటు రేషన్ కార్డుకు సంబంధించిన వాటిపై సరుకులు బియ్యం, తప్ప వేరే నిత్యవసరాలు ఇవ్వడం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల మీద దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగూడ శాఖ కార్యదర్శి కృష్ణ, లక్ష్మమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసు చేధన



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్రెపల్లికి చెందిన స్వరూప అనే వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసును లాకెళ్లిన దొంగను నాగోల్ పోలీసులు 24 గంటల్లో పట్టుకున్నారు. మల్రెపల్లి గ్రామానికి చెందిన 70 సంవత్సరాల స్వరూప అనే వృద్ధురాలు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం భూక్య తడా గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ తనకు చెందిన భూక్య శ్రీనివాస్ అనే వ్యక్తి వచ్చి ఆమె మెడకు చున్నీతో బిగించి.. బెదిరించి తన మెడలో ఉన్న రెండు వరుసల పుస్తెలతాడును దొంగి లించుకుని పోయినట్లు నాగోల్ ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ సిహెచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏసీపీ ఏ. కృష్ణయ్య ఆదేశాల మేరకు రెండు బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ద్వారా దొంగతనానికి వినియోగించిన ద్విచక్ర వాహన నెంబర్ ఆధారంతో 24 గంటల్లో నిందితుని పట్టుకున్నారు. తర్వాత అతని వద్ద నుండి పూర్తిస్థాయిలో బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని, నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. కేసు ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సూర్య నాయక్, పి.శివనాగ ప్రసాద్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాగోల్ పిఎస్ క్రైం సిబ్బంది అయిన కానిస్టేబుల్ సుభాష్, కానిస్టేబుల్ సాయిష్‌లను డీసీపీ ప్రవీణ్ కుమార్, ఐపీఎస్, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యలు అభినందించారు.

ఎక్సైజ్ సీఐ గోపాల్‌కు నగదు బహుమతి



నవతెలంగాణ - చంపాపేట్

మలక్ పేట్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న జె. గోపాల్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ వి. బి కమలహాసన్ రెడ్డి నగదు బహుమతి అందజేశారు. మంగళవారం 2017లో మెదక్ జిల్లాలో సీఐ జే.గోపాల్ విధులు నిర్వహిస్తున్న గంగాధర్ వద్ద 4 కిలోల కల్లులో కలిపే మత్తు పదార్థం అల్ప్రజోళం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. 2023లో మెదక్ స్టేషన్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఆయనకు 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధించింది. ఎక్సైజ్ అధికారులు సిబ్బంది అండ్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ కమలహాసన్ రెడ్డి గోపాల్‌కు అభినందించారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు సహచర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ఏసీలు, ఎక్సైజ్ సూపరిటెండెంట్, తెలంగాణ రాష్ట్ర డీసీలు, ఏసీలు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పజ్జూరి పావనిరెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కాప్రా ప్రాంతంలో త్వరలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రాఘవరెడ్డి, చిందం బాల్ నర్సింహా, చెప్యాల నాగేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ..వ్యక్తి మృతి



నవతెలంగాణ -శామీర్‌పేట

ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బూస బాలయ్య (60) చాయ్ తాగడానికి తుర్కపల్లిలో మెయిన్ రోడ్డు (రాజీవ్ రహదారి) దాటుతుండగా ద్విచక్ర వాహనదారుడు ఆక్టీవా (టి ఆర్ నెం.టిఎస్ 08జి జె 2377)పై హైదరాబాద్ నుండి సిద్దిపేట్ వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో తుర్కపల్లి వద్ద రోడ్డు దాటుతున్న బాలయ్యను ఆక్టీవాతో ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే చికిత్స నిమిత్తం సిద్ధిపేట జిల్లా వంటిమామిడిలోని ఆర్‌వీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించారు. కాగా ఆక్టివా నడుపుతున్న వ్యక్తికి కూడా తలకు ముఖానికి గాయాలు కావడంతో అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని జీనోమ్ వ్యాలీ పోలీసులు తెలిపారు.

బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని బండబావి ప్రాంతంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర అంశాలపై జోనల్ కమిషనర్, ఎమ్మెల్యే బండారి చర్చించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ త్వరలోనే పనులు చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్ డీఈ ఉమారాణి, ప్రాజెక్ట్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ బోరు మరమ్మతులకు కృషి చేస్తా



- బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటూ పవర్ బోరు మరమ్మతులకు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌ల సూచనల మేరకు మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్‌లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రెండు బోర్లు పాడైపోయాయని దానివల్ల కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. తన సొంత నిధులతో పవర్ బోరు మరమ్మతులకు చర్యలు చేపడతానని రాము యాదవ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకన్న, బైరు అనిల్, కాటంరాజు, క్యాటరింగ్ శ్రీనివాస్, చిట్టిబాబు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్ పనుల్లో నాణ్యత పాటించండి



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లిలో ప్రభుత్వం చేసిన హెచ్ఎండీఏ లే అవుట్ పనుల్లో నాణ్యతా లోపాలున్నాయని హెచ్ఎండీఏ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపల్ల పద్మారెడ్డి, హేమంత్ కుమార్‌లు అన్నారు. మంగళవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హెచ్ఎండీఏ నిర్మాణ పనుల్లో గుత్తేదారు కనీస నిబంధనలు పాటించకపోవడంతో పనులు జరుగుతున్న సమయంలోనే పగుళ్ళు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మ్యానువోల్స్ నిర్మాణాలకు గోనెసంచులు చుట్టి వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి లేఅవుట్ ఉనికికే ప్రమాదం ఏర్పడి ప్లాట్ యజమానులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. జూన్ నెల నాటికి పూర్తి కావాల్సిన పనులు 10శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు జరగకపోవడంతో పాటు నత్తనడకన సాగుతున్నాయని వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.

అంతర్జాతీయ చెఫ్ పోటీల్లో మేడ్చల్ మహిళ ప్రతిభ



- నాలుగు బంగారు, రెండు కాంస్య పతకాలు కైవసం

నవతెలంగాణ-మేడ్చల్

అంతర్జాతీయ బేకరీ చెఫ్ 17వ ఎడిషన్ ఇండియన్ క్యులినరీ ఆర్ట్ ఛాలెంజ్ పోటీలలో మేడ్చల్‌కు చెందిన మహిళ ఉత్తమ ప్రతిభ కనబరించింది. మార్చి నాలుగో తేదీ నుంచి మార్చి8వ తేదీ వరకు ఢిల్లీ వేదికగా నిర్వహించిన పోటీలలో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన ఎంఎస్ దివ్య సారిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో దాదాపు 800 మంది అంతర్జాతీయ చెఫ్‌లు పాల్గొనగా లైవ్ డిస్‌ప్లేలు, లైవ్ ప్రెజెంటేషన్‌లు, లైవ్ కుకింగ్ వంటి దాదాపు విభిన్న విభాగాలతో ఈ పోటీలు నిర్వహించారు. కాగా గిర్మాపూర్ గ్రామానికి చెందిన మహిళ ఈ ఘనత సాధించడం గొప్ప విషయమని పలువురు అభినందనలు తెలిపారు.



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మంగళవారం రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు మర్యాదపూర్వంకంగా కలిసి శాలువాతో సన్మానించారు. -నవతెలంగాణ,ఉప్పల్

పైప్‌లైన్ వేశారు..వాటర్ మరిచారు..!

- రెండేండ్లుగా మంచి నీటి కోసం ఎదురుచూస్తున్న ఎలిఫెంట్ కాలనీ వాసులు
- అధికారుల చుట్టు తిరిగినా ఫలితంశూన్యం
- 900 మంది కుటుంబాలకు తప్పని నీటి కష్టాలు





నవతెలంగాణ-కీసర

మంజీరా నీటి పైప్ లైన్ వేసి వాటర్ ఇవ్వకుండా జలమండలి అధికారులు రెండేండ్లుగా నీళ్ల ఇవ్వకుండా కాలయాపన చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరానికి చేరువలో ఉన్న నాగారం మున్సిపాలిటీ, గోధుమకుంట గ్రామంలోని ఎలిఫెంట్ కాలనీలో ఈ దుస్థితి నెలకొన్నది. ఎలిఫాంట్ కాలనీలో సు మారు 900 మంది కుటుంబాలు నివాసం ఉంటున్నారు. 2022ఏడాదిలో జలమండలి అధికారులు కాలనీలోని ప్రజల కోసం మంజీరా పైప్ లైన్ వేసి రెండేండ్లు గడిచినా కాలనీకి మంజీరా నీరు రావడం లేదని పలు మార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు మండి పడుతున్నారు.వేసవికాలం వస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో ప్రజలు ఎలిఫెంట్ కాలనీకి మంజీరా నీరు రాకపోవడంతో బోర్లలోని నీళ్ల తగ్గుముఖం పట్టడంతో మంచినీటి కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీకి మంచినీటి సమస్య పరిష్కరించపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని కాలనీ వాసులు హెచ్చరించారు.

మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



రెండేండ్లుగా ఎలిపాంట్ కాలనీలో మంజీరా నీరు రాకపోవడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని బోర్ల నుంచి వచ్చే వాటర్ వాడుకోవాల్సి వస్తుంది. అనుకోకుండా ఇండ్లల్లోని బోర్లకు రిపేర్‌కు వస్తే ఇబ్బంది పడుతున్నాం. దీంతో ఇటు బోర్లు చెడిపోయి..అటు మంజీరా నీరురాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు ఎలిఫెంట్ కాలనీకి మంజీరా నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

- కోటేశ్వరరావు, కాలనీవాసి.



'ఉప్పల్'లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ సర్కిల్‌లో రూ. 4119. లక్షల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రామంతపూర్ వార్డు ఇందిరా నగర్ మెట్ల గల్లీలో రూ. 88.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్, సీసీ రోడ్డు పనులకు, కోటి రూపాయాలతో రామంతపూర్ రజక సేవా సంఘం, అంబేద్కర్ సేవా సంఘం మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులకు, బాలకృష్ణా నగర్, కేటీఆర్ నగర్‌లలో కోటి 20 లక్షల వ్యయంతో 450/300 డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, ఉప్పల్ భగాయత్ ఫేజ్-1లో నీటి సరఫరా వ్యవస్థ, సీవరేజ్ సిస్టం పటిష్టత, మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 25.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 6.26 కోట్లతో సూర్య నగర్, శ్రీరామ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, స్వరూప్ నగర్, సత్య నగర్, టీ.వీ. కాలనీలలో సీసీ రోడ్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు, ఉప్పల్ సర్కిల్ భరత్ నగర్ రామాలయం కాలనీ వద్ద రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ రీమోడలింగ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్డు పనులకు, ఉప్పల్ సర్కిల్ డివిజన్ 14 లోని పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, 7హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో రూ.4.88కోట్ల వ్యయంతో ప్రస్తుత సీవరేజ్ లైన్లను రీమోడలింగ్ చేసేందుకు శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప్పల్ - నారపల్లి ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు కొత్తగా ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ నలుమూలలా మెట్రో రైలు, తీసుకువస్తామని, కాలుష్యం లేని బస్సులను తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కలెక్ట్ గౌతం పొత్రు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు రజిత, బండారు శ్రీవాణి, బొంతు శ్రీదేవి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

- నల్గొండజిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి
- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరేష్



నవతెలంగాణ- మేడ్చల్

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలించిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందపురం నరేష్ అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న కారణంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన పెరుమాళ్ళ ప్రణయ్‌ను 2018లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతీరావు హత్య చేయించిన విషయం తెలిసిందే. ప్రణయ్ హత్య కేసులో సోమవారం నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత యువకుడు పెరుమాళ్ళ ప్రణయ్ వైశ్య కులానికి చెందిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో అమృత తండ్రి మారుతీరావు హత్య చేయించాడని తెలిపారు. మారుతీరావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని, మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతో పాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఇచ్చిన తీర్పును సీపీఐ (ఎం) సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృతకు ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకారహత్యలు జరిగాయని గుర్తు చేశారు. ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌరసమాజం, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతీరావుకు మద్దతుగా అంతకులకు అండగా ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల బంధువులు ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం పొంచి ఉందన్నారు. పోలీసులు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమురయ్య రమేష్, నర్సింగ్ రావు, ప్రశాంత్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌లో వెంచర్ కమాన్, గేటు తొలగింపు

- ఆ దారి గుండా రైతులు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న యజమాన్యం
- డీపీవోకు ఫిర్యాదు అందడంతో కూల్చేసిన గ్రామపంచాయతీ అధికారులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని నూతన్‌కల్ గ్రామంలో ఓ వెంచర్ నిర్వాహకులు అక్రమంగా భారీ కమాన్,గేట్ నిర్మించి ఆ దారిగుండా స్థానిక రైతులు, గ్రామస్తులు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాగా అట్టి నిర్మాణాలపై డీపీవోకు ఫిర్యాదులు అందడంతో మంగళవారం ఎంపీవో సునీత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులు జేసీబీతో కుల్చివేశారు. గ్రామంలోని సర్వే నంబర్లు 653, 672, 681, 682, 663లలో మంతేనా ఇన్ ఫ్రా రియల్ ఎస్టేట్ నిర్వాహకులు హెచ్ఎండీఏ, గ్రామపంచాయతీ నుండి నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దాదాపుగా 150 నుండి 200 ఎకరాలలో భారీ ఫార్మ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటు చేశారు. కాగా ఈ వెంచర్ చుట్టూ నిర్వాహకులు ప్రహరీ నిర్మించారు. దీంతో వెంచర్ లోపల పొలాలు ఉన్న రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులను లోపలికి వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ పొలాలను తమకు అమ్మాలంటూ వెంచర్ నిర్వాహకులకు ఒత్తిడి తెస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వెళ్లి బుచ్చారు. ఇతరులకు భూములు అమ్మితే రోడ్లుబంద్ చేస్తామని అంటున్నారని తెలిపారు. ఇదే విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి సదరు ఫార్మ్ ల్యాండ్ నిర్వాహకులకు దారికి అడ్డుగా నిర్మించిన ఆర్చ్, రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీకి అందజేయాలని నోటీసులు జారీ చేశారు. సదరు వెంచర్ నిర్వాహకుల నుండి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కూల్చి వేశారు. తిరిగి ఏదైనా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో ఎంపీవో సునీత, పంచాయతీ కార్యదర్శిలు ఉమాదేవి, రమణారెడ్డి, ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్‌కు సన్మానం



నవతెలంగాణ - చర్లపల్లి

దళిత సంఘాల నాచారం డివిజన్ జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్‌ను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సన్మానించారు. మంగళవారం దళిత సంఘాల జేఏసీ నాయకులు కార్పొరేటర్‌ను వారి నివాసంలో కలిశారు. దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్ ఎన్నిక కావడం అభినందనీయమని, శ్రీరామ్‌తో తనకు 25 ఏండ్ల అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేఏసీ నాయకులను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, మారయ్య, పొరపాక అంజి, వెంకటేష్, దాసరి కర్ణ, సంతోష్, మహేష్, అశోక్ కుమార్, సురేందర్, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు



నవతెలంగాణ - చర్లపల్లి

స్థానికుల ఫిర్యాదు మేరకు మల్లాపూర్ నోమ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఇంటర్నల్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన టాయిలెట్‌ను, మెట్లను, అరుగులను సోమవారం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ రాజేందర్, న్యాక్ ఇంజనీర్ అశ్వినీ, చైన్‌మెన్లు బాలరాజ్, గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్సిటీలో ఫార్మల్ ఇన్ ఫార్మల్ యాక్టివిటీస్ ప్రోగ్రాం



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలో ఉన్న అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగంలో వన్డే ఇన్ హౌస్ మేనేజ్మెంట్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విద్యార్థులు ఫార్మల్, ఇన్‌ఫార్మల్ ఆక్టివిటీస్‌ను నిర్వహించారు. విభాగంలో బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, అడ్ మాడ్ షో, ఫైనాన్షియల్స్ సవెంజర్ హంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం వలన భవిష్యత్తులో వారు పాల్గొనే ఉద్యోగ అవకాశాలు, ఇంటర్వ్యూలో వారికి ఉన్న క్రియేటివిటీని సందర్భానికి అనుకూలంగా ఎలా వాడుకోవాలో, నిర్ణయాలు ఎలా తీసుకోవాలో నేర్చుకున్నామని పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం. మహిపతి రావు, విభాగ అధిపతి డాక్టర్ వి. విష్ణు వందన, ప్రొఫెసర్ పీఎస్ఎస్ మూర్తి, ప్రొఫెసర్ ఎంమంరావు, ప్రొఫెసర్ సంపత్, ప్రొఫెసర్ వేణుగోపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్స్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత

- సౌకర్యాలు లేమి



నవతెలంగాణ -అల్వాల్

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్వేత బాధ్యతలు స్వీకరించినప్పటికీ, సిబ్బంది కొరత, సౌకర్యాల లేమి కారణంగా వైద్య సేవలు అందడం కష్టంగా మారింది. షామీర్‌పేట్ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్ మీద విధులు నిర్వహించి అల్వాల్ ప్రాథమిక కేంద్రంలో పూర్తి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్వేతకు డాక్టర్ యాకేందర్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. అయితే సిబ్బంది కొరత కారణంగా రోగులకు సరైన సేవలు సకాలంలో అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్వేత రాకతో ఆరోగ్య కేంద్రం అన్ని విధాల సౌకర్యాలు కల్పించవచ్చని ఆశించినప్పటికీ ఫలితం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. అరకొర సిబ్బందితో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించడం సాధ్యం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను తీర్చి, సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

కర్మ చారి పాదాలు కడిగిన కార్పొరేటర్..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జాంబాగ్ డివిజన్ హిందీ నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సఫాయి కర్మచారి పాదాలను శుభ్రం చేసి, శాలువాలు, పూలు, స్వీట్లు అందించి, టిఫిన్ బాక్స్‌లతో వారిని సన్మానించిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఈ కార్యక్రమంలో నాయకులు అమర్‌సింగ్, శ్రీనివాస్ యాదవ్, రఘు, రేణుక, కాజల్, రామకృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో ఆహారం పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్టీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, టీఎస్టీవోస్ హయ్యర్ ఎడ్యూకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ బి.వి. ఆశోకా రాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఎంజీనగర్ అంధుల ప్రభుత్వ వసతి గృహం పిల్లలకు రాజ్‌కుమార్ దంపతులు ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రంజాన్ సందర్భంగా సాయంత్రం రోజా సమయంలో ముస్లిం అంధులకు పుచ్చకాయలు అందించారు.



హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్ధే లక్ష్యం

- విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం
- కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు : మంత్రి శ్రీధర్‌బాబు
- ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లల్లో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మంత్రి పర్యటనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట.. స్వల్ప ఉద్రిక్తత



నవతెలంగాణ-ఉప్పల్

హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్ధే లక్ష్యమని, మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉప్పల్‌తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణానికి తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గోదావరి, కృష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టీడీఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అయితే టీడీఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణి, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట..



మంత్రి పర్యటనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామంతపూర్‌లోని ఇందిరానగర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు హెూరాహెూరా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. దాంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడే ఉన్న పోలీసులు రంగంలోకి దిగి రెండు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఉప్పల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నారు. దాంతో గత కొంతకాలంగా నియోజక వర్గంలో ఇరు పార్టీల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది.

దేవీబాగులో ప్రమాదకర కరెంట్ పోల్‌ను తొలగించాలి

సీపీఐ(ఎం) బహదూర్ పుర జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

దేవీబాగులో ప్రమాదకర కరెంట్ పోల్ తొలగించాలని సీపీఐ(ఎం) బహదూర్ పుర జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం దేవీబాగు ప్రాంతంలో సీపీఐ(ఎం) జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో స్థానికంగా నెలకొన్న సమస్యలు ప్రజలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవీబాగులో ప్రమాదకరంగా ఉన్న కరెంటు ఇనుప స్తంబాలు తుప్పు పట్టి, విరిగి పడిపోయే స్థితికి చేరాయన్నారు. ఇవి స్థానికుల ఇండ్లపై, దారిన పోయే వారిపై పడే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కరెంట్ వైర్లపై ఆధారపడి స్తంబాలు ఉన్నాయన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి, వాటిని తొలగించి ఆ స్థానంలో సిమెంట్ పోల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ బస్తీలు డబల్ బెడ్ రూమ్‌లకు అర్హులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎవరికీ ఇండ్లు రాలేదని వాపోయారన్నారు.. పింఛన్ల కోసం అనేక సార్లు ఎంఆర్ఓ ఆఫీసుకి తిరిగినప్పటికీ ఏదో ఒక వంకతో తిప్పుతున్నారు.. తప్ప పింఛన్ల రావడంలేదన్నారు. వృద్ధులు, వికలాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టి సర్వేలు నిర్వహించి అర్హులకు పింఛన్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సర్వేలో జోన్ నాయకులు గులాబ్ నసీర్, ఆబిద్ అలీ, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీల్లో సమస్యలు పరిష్కరిసామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కవాడీగూడ డివిజన్‌లోని ఆర్య సమాజ్ వీధిలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బస్తీవాసుల సమస్యలను వివరించారు. రోడ్డు మరమత్తులు, డ్రయినేజీ సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, వాటర్ లోప్రెషర్ గురించి ఆయనకు తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జయసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సానం చంద్రశేఖర్ గౌడ్, శ్రీహరి, ప్రవీణ్, రూప, మంజుల, మీడియా ఇన్‌చార్జి ముచ్చుకుర్తి ప్రభాకర్, వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, లైన్మెన్ కృష్ణ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు

భగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్‌ల ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

భగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని, దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్ధంతి పోస్టర్‌లను సోమవారం విద్య నగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాన్ని నాటి యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఏం. రవికుమార్, బి. ఎస్ కృష్ణ, పీడీఎస్‌యు గ్రేట్ హైదరాబాద్ కార్యదర్శి ఎస్. రాకేష్, బి. దీక్ష, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీ నగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్టుమెంట్‌లో డాక్టర్.శంకర్ పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు సేవలందించడం ఎంతో అభినందనీయమన్నారు. వైద్య శిబిరంలో సేవలందించిన, నిర్వాహకులకు, హాస్పిటల్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బొర్లకుంట దీపక్ కుమార్, సలహాదారులు డా.అర్జున్, డా. బీజే. మన్మోహన్, డా.బాషా, డా.పల్లవి, ఎస్.తిరుమల్, పి.శృతి, భవ్యవతి, మౌనిక, సబిత ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసీహెచ్ కిట్ డీఈఓల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న మదర్ చైల్డ్ హెల్త్ కిట్ (ఎంసీహెచ్ కిట్)లో డీఈఓ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఔట్ సోర్సింగ్ డీఈఓలు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లో వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాక తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇంటి అద్దె కట్టలేక, పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 150మందిని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమ పెండింగ్ వేతనాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినెల 5వ తేదీ లోపు తమ వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ బకాయిదారులు వెంటనే విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ట్రూప్ బజార్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ బకాయిదారులు వెంటనే విద్యుత్ బిల్లులు చెల్లించాలని ట్రూప్ బజార్ సబ్ డివిజన్ ఏడీఈ జీ.శిరీష అన్నారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ.. వేసవి కాలంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నామన్నారు. సుల్తాన్ బజార్, ట్రూప్ బజార్, పుత్లిబౌలి పరిధిలోని విద్యుత్ బకాయిదారులు వెంటనే బకాయిలు చెల్లించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు. తమ విద్యుత్ బిల్లుల కోసం ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ప్రజలు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్లిబౌలి ఏఈ ప్రణవీద్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎల్బీనగర్ బస్టాండ్ నుంచి సరస్వతి నగర్ మసీదు వరకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని రోడ్డు టను ఆక్రమించి ఉన్న చిరు వ్యాపారస్తులు, రోడ్డు ఆక్ర మణ దారులు, వాహనదారులు వెంటనే స్వచ్ఛందంగా వాటిని తొలగించి ఎల్బీనగర్ బస్టాండ్ బ్యూటిఫికేషన్ కు ప్రయాణికులు, వాహనదారులు, దుకాణదారులు సహకరించాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, లింగోజీ గూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డిలతో ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ వెనుక నుండి సరస్వతి నగర్ కాలనీ కమాన్ వరకు పలు శాఖల అధికారులతో త్వరలో జరిగే రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని, అదేవిధంగా ఎల్బీనగర్ బస్టాండు సుందరీకరణ, శాఖల అధికారులతో కలియ తిరిగి అక్కడ పరిస్థితిని సమీక్షించారు.

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం

వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి

- మానసిక పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి
- ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహం సదనంలో మానసిక పిల్లల కోసం గృహం ఏర్పాటుకు చర్యలు
- క్రీడా మైదానం, వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించండి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని మానసిక పిల్లల కోసం వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాచిగూడలోని ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహ, బాలికల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక అవసరాల ఉన్న మానసిక పిల్లల వసతి గృహం కోసం భవనాన్ని పరిశీలించారు. ప్రత్యేక గృహంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం క్రీడా మైదానంను పరిశీలించారు. అనంతరం కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్, కళావేదిక, న్యూట్రిషన్ గార్డెన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నటువంటి పిల్లలు మనోధైర్యంతో ఉండేలా కౌన్సిలింగ్ ఇస్తూ అండగా ఉండాలన్నారు. బాలికల ప్రత్యేక గృహం, సదనం లో పిల్లల సంఖ్యను, ఆరోగ్య సంరక్షణకై చేపడుతున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకొని వారికి అందుతున్న వసతులను తెలుసుకున్నారు. పాత భవనంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిసరాలు ఎప్పుడకప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. న్యూట్రిషన్ గార్డెన్‌ను సందర్శించి మరింత అభివృద్ధి చేయాలని స్వచ్ఛమైన కూరగాయలు పండించాలని పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అలాగే పిల్లల క్రీడా కోర్టును పరిశీలించి క్రీడాలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రాష్ట్రం మొత్తంలో హైదరాబాద్‌లో మాత్రమే బాలికల కోసం ప్రత్యేక గృహం, సదనం ఒక్కటే ఉన్నందున పిల్లల సంఖ్య ఎక్కువగా రావడంతో అదిశగా వసతులు కల్పించాలని అలాగే ఇక్కడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించాలని సూచించారు. పిల్లలు మనోధైర్యం కోల్పోకుండా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. సదనంలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలన్నారు. వసతి గృహంలో మగ్గం ద్వారా నేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్‌ను కలెక్టర్ పరిశీలించి మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. ప్రత్యేక గృహం, సదనంలో పనిచేస్తున్న సిబ్బంది చాలా బాగా పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడి రాజేంద్రర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమూల్య, తహసీల్దార్ సంధ్యారాణి, కౌన్సిలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి పన్నుపై 90శాతం వడ్డీ మాఫీ..

- బకాయిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్-14 పరిధిలో ఆస్తిపన్ను బకాయిల వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తున్నామని డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య, ఏఎంసీఎం ఎస్.శైలజ అన్నారు. అబిడ్స్‌లోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. సర్కిల్-14 పరిధిలోని ఆస్తిబన్ను బకాయిలపై ఉండే వడ్డీని 90శాతం మాఫీచేస్తూ ఓటీఎస్ (వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్)ను బకాయిదారులు వినియోగించుకోవాలన్నారు. రూ. 100 కోట్లు వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవకాశం మార్చి 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. బకాయి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

విజయశాంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రముఖ సినీనటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయశాంతి ఎమ్మె ల్సీ ఎన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, నాయకులు బాలకృష్ణ గుప్తా

మహిళల శక్తి అపారమైనది

- డిప్యూటీ ఐవోఎస్ హరినారాయణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం డిప్యూటీ ఐవోఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఆర్పీలు కౌసల్య, సుజాత, దీపిక, ఎంఐఎస్ అపర్ణలను శాలువా, బహుమతులతో డిప్యూటీ ఐవోఎస్ హరి నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఓపిక ఉంటుందనీ, వారు మండల స్థాయిలో చేస్తున్న కృషిని కొనియాడుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో దారుల్‌షిఫా(బ్లైండ్) ఎల్ఎఫ్ఎల్ హెచ్ మందడి వెంకట్ రెడ్డి, ఎంఎస్‌వో ఖలీల్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ రఫీక్ అహ్మద్, రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుల దురహంకార హంతకులకు ఈ తీర్పు గుణపాఠం కావాలి

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రణయ్ హత్య కేసులో జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు పరువు హత్యలు చేస్తున్న కుల దురహంకార హంతక ముఠాలకు ఒక గుణపాఠం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ కిరాతక హత్య కేసును విస్తృత స్థాయిలో విచారణ చేసి హంతకులకు శిక్షలు పడే విధంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సందర్భంగా అభినందించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బిహారీ సుపారీ గ్యాంగ్ స్టార్ కిరాయి హంతకుడు సుభాష్ శర్మ మిగతా దోషులందరికి జీవితఖైదీ శిక్షలు కోర్టు విధించడాన్ని యావత్ దళిత సమాజం స్వాగతి స్తుందన్నారు. ఇప్పటికైనా కులాంతర వివాహా లు చేసుకున్న దంపతుల పట్ల వారి తల్లిదండ్రు లు, బంధువులు కుల వివకతో చూడకుండా సామాజిక, కుటుంబ మానవతా బాధ్యతతో వ్యవహరించాలని చెప్పడానికి ఈ తీర్పు కను విప్పన్నారు. కోర్టు తీర్పు తర్వాత బాధితులపై బెది రింపులు వస్తున్న నేపథ్యంలో ప్రణయ్ తల్లిదండ్రుల కు ఆయన సోదరుడికి, కుటుంబ సభ్యులకు ప్రణ య్ భార్య అమృతకు, ఆమె కుమారుడికి తక్షణమే రక్షణ కల్పించాలని రాష్ట్ర డీజీపీ, సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణలో 2014 నుండి 25 వరకు మొత్తం 10 ఏండ్లలో దళితులపై జరిగిన దాడులు హత్యలు, హత్యకాండలపై విస్తృతంగా విచారణ చేసి నిందితులందరికీ సరైన శిక్షలు పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోలి నరేష్, గ్రేటర్ హైద రాబాద్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బా రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, గ్రేటర్ మహిళా శాఖ అధ్య క్షురాలు బండారి లావణ్య, మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు సిహెచ్. రోజాలీల, రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.పద్మ, గ్రేటర్ అధ్యక్షు రాలు జి.హేమలత తదితరులున్నారు.

సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వీసీగా ప్రొ. వై.ఎల్.శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

Sd/-
B.Ravi Shankar
(Advocate)
Office No.#305 C, Pancom Business Centre, Ameerpet X Road, Hyderabad-73
Cell.9849755088

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
I.A. No. 1300 OF 2019
IN
O.S.No. 40 OF 2016

BETWEEN:
Voltohm Electronics Equipment Rep. by its Managing Partner **...Petitioner / Plaintiff**
AND
Sai Anpama Restaurant **...Respondent / Defendant**
Achanta Gopinath & others **...Respondents / Proposed Parties**
To
5 Nannapaneni Babu Rao S/o Late N. Ammaiah,R/o LIG-55, Dharmareddy Colony, Phase-II, Hydernagar, Kukatpally, Hyderabad - 072.
6. V. Vinod Kumar S/o V. Veeraiah Choudary, R/o 103, Mani Enclave, Vivekanandanagar Colony, R.K. Street, Kukatpally, Hyderabad - 072.
9. Nannapaneni Bhavani W/o N. Sathish Babu, R/o H.No.29, MIG-2, Near Autostand,9th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 072.
...Respondents/ Proposed Parties No. 5, 6 and 9.

Please take notice that the Plaintiff has filed the above suit against you and others for Eviction and Recovery of Arrears and the same is posted for your appearance on **24-3-2025**, kindly make it convenient to appear either in person or through an Advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF COURT//
Sd/-
T. NARSIMHA REDDY
P. MAHESHWAR REDDY
ADVOCATE
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040
Cell: 9849373312

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST; AT: CHEVELLA
O.S.No.503 Of 2023

Between:
Puram Mahipal Reddy ...Plaintiffs
AND
Jillela Ananthamma and others ...Defendants

SUMMONS/NOTICE

1.Jillela Ananthamma, w/o Late J.Parusharam Reddy, aged 60 yrs, occ; housewife, r/o H.No. 1-10/1, Nandigama Village and Mandal, R.R.Dist
2.Puram Vittal Reddy, S/o Late P.Laxma Reddy, aged 56 years, occ; agriculture, R/o.H.No.2-100, Miyakhangadda, Janwada, Shankerpally, R.R.Dist
6.Shankari Sujatha, W/o.S.Mahipal Reddy. aged 49 years, occ; housewife, R/o H.No.2-46/3, Reddy Colony, Pothireddypally, Sangareddy District-
12.Surapareddy Venu Gopal Reddy, S/o Surapareddy Venkatrami Reddy, aged 50 years, occ; business, R/o Plot No.s.53 & 54, Ram Naresh Nager, Hyder nager, Kukatpally, Hyderabad-Medchal-Malkajgiri District
15.Mudunoori Archana, w/o M.Ramesh Raju, aged 35 years, occ; housewife, r/o H.No. 4-18, Sriramnager Colony, Bahadurpally, Quthubullapur Mandal, Medchal-Malkajgiri District-
16.Kongalla Naga Venkata Narendra Kumar, s/o Krishna Rao, aged 46 years, occ; private employee, r/o H.No. 8-2-293/82/A /321H, Road No. 25A, Jublee Hills, Hyderabad ....Defendants

That the above case is filed by the plaintiff against you for the relief of partition and separate possession in respect of agricultural land bearing Sy.No.300/2 extent Acs.0-10 Gts, situated at Janwada revenue village of Shankerpally Mandal, Ranga Reddy District. The said case is posted on 19-03-2025 for your appearance and wriften statement either in personally or through your advocate at 10-30 A.M.. Else the matter will be decided as per law in your absence. Hence this Notice

// by order of the Court//
D.AMARENDER REDDY
J. Ramesh & K. Ramesh
Advocates
H.No. 17-1-382-R-96-B, RTC Officers Colony, Champapet, Hyderabad- 500 079
Cell No. 9246580655

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR R. R. DISTRICT PRESENT SRI. SANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: R. R. DIST.
DISPUTE .NO: 965 OF 2021

BETWEEN:
M/s. SNEHITHA CHIT FUND PVT.LTD., L.B.Nagar, is a Private Limited Company incorporated under the Indian Companies Act. 1956 (Act No. 1 of 1956) having its registered Office at H.No. 3-11-296/1B, Sri Shankar Colony, L.B.Nagar, Hyd, Telangana State., Represented by its Authorised Signatory Sri. S. Ravinder Reddy. .....DISPUTANT
VERSUS
1. Rajesh Kumar Sandubatla, S/o. S. Krishna, aged 38 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyderabad., Occ: Business.
2. Santosh Kumar Sandubatla, S/o. S. Krishna, aged 41 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyd., Occ: Employee, Emp No. 4699043, O/o. YES BANK LTD., 29-37-21, Ground Floor, Durga Agraharam, Eluru Road, Vijayawada, AP-520002.
3. Sandubatla Savitha, W/o. Rajesh Kumar, aged 35 years, R/o. H.No. 4-7-7/14/1, Division-4, Annapurna Colony, Nacharam, Uppal, Hyd Occ: Business, M/s. Grishma-2, Opp: Hyderabad Public School, Ramanthapur, Hyd-13.
4. Kommineni Madhukar, S/o. K. Venkata Ramana Rao, aged 37 years, R/o. Flat No. 505, Sai Raghava Residency, Plot No.42 to 48 and 96 to 102, Lane Beside Heritage Fresh, Madinaguda, Hyderabad-49.,Occ: Tech, IBU GE, Emp ID: 333877, O/o. Tech Mahindra, Hi-Tech City, Hyd
5. Savari Naveen Kumar, S/o. S. Krishna Rao, aged 48 years, R/o. H.No. 13-4-97/11/C, Indra Nagar, Ramanthapur, Hyd-13., Occ: Inspector of Police, Emp Code: 2606755, O/o. DSP/ACB Nizamabad Range. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 14,97,030-00 the same is posted to Date: 29-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHAN TH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR) Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate(2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,HYD-59.
98488 72146
COUNSEL FOR THEDISPUTANT

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE-RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
O.S.NO.212 OF 2024

BETWEEN:
Sri.Pudota Jaya Prasad Raju ....Plaintiff
AND
Sri.Panyala Srinath Reddy & Others ...Defendants
To,
1)Sri.Panyala Srinath Reddy,S/o. P.Bhoopathi Reddy, Aged about 40 years, Occ: Employee, R/o. H.No.3-3-86, Bagh Ameer, Kukatpally, Rangareddy District
2).Smt.Garapati Indira, W/o.Sri. Manoj Kumar Baddapuri, Aged about 39 years, Occ: House Wife, R/o.H.NO.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
3)Smt.Mounika Baddapuri, D/o.Sri. Bakkanna Baddapuri, Aged about 34 years, Occ: House Wife, R/o. H.No.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S. Defendant No.1 to 3 are represented by their GPA Holder Sri. Madhu Andem, S/o.Sri.Andem Ram Reddy, Aged about 46 years, Occ: Business, R/o. Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District,
4)Sri.Madhu Andem, S/o.Sri. Andem Ram Reddy. Aged about 46 years, Occ: Business, R/o.Flat No.407.Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
5)Sri.B.Papi Reddy, S/o.B.Venkata Reddy, Aged about65 years, Occ: Business, R/o.H.NO.1-8-21/B/1, Vikas Nagar, New Dilsukhnagar, Hyderabad, Ranga Reddy, Telangana.
6)Sri.P.Rajeev, S/o.Late.Manohar Johnson, Aged about 56 years, Occ: Service, R/o.H.No.12-7-122, New Mettuguda, Secunderabad, Telangana.
7)P.Amul Kumar, S/o.Late. Manohar Johnson, Aged about 60 years, Occ: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
8).P.Anil Kumar, S/o.Late.Manohar Johnson, Aged about 58 years, Occ: Business, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
9). P.Rajeev,, S/o.Late. Manohar Johnson, Aged about 57 years, Oce: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
10).P.Jayanthy Manohar, S/o.Late. Manohar Johnson, Aged about 53yrs, Occ: Service, H.NO.12-7-122, New Mettuguda, Secunderabad
(DEFENDANTS NO.1 TO 10).

Please take notice that the Plaintiff filled the above suit for Declaration of Title and Recovery of Possession i.e. O.S. 212 of 2024 on the file of Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against above mention Defendant No. 1 to 10 in the above said suit. The said suit stands posted on 27-03-2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the sui will be decided on merits.

//By Order of the Court.
V.SRINIVAS P.SRINIVAS
PREETAM.M, Advocates
Resi: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం కార్యలయంలో నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఫతేనగర్‌కు చెందిన జె. కల్పన (రామనాథ్) ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన ఒక లక్ష పది వేల రూపాయల చెక్కును అందజేశారు.

కాలేజీల్లో అడ్వాన్స్ అడ్మిషన్స్..

- టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులకు కాలేజీల ఫోన్ కాల్‌ల మోత
- ఇండ్ల చుట్టూ కాలేజీ పీఆర్వోల ప్రదక్షిణ
- ఇప్పుడైతే ఫీజు తగ్గింపు.. పది ఫలితాల తరువాత ఫీజుల వాత
- త్వరపడండి అడ్వాన్స్ అడ్మిషన్స్ తీసుకోండంటూ ప్రయివేటు కార్పొరేట్ కాలేజీల సీట్ల దందా





నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, కార్పొరేట్ కళాశాలల గాళం, 2025 సంవత్సరానికి గాను, పది పరీక్షలు ప్రారంభం కానేలేదు. పరీక్షలు ఈ నెల 21 న ప్రారంభమై ఏప్రిల్ రెండున ముగుస్తాయి.

అయినప్పటికీ మీ పిల్లలకు కళాశాలలో చేర్పించండంటూ, ప్రతి రోజూ కళాశాలల సిబ్బంది, విద్యార్థుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. మా కళాశాలలో ఇపుడు చేర్పిస్తే ఫీజులో తగ్గింపు ఇస్తాం. ఆలస్యం అయితే మీకు ఫీజులో తగ్గింపు ఉండదు. తొందరగా చెర్పిస్తే ముప్పై నుంచి యాభై శాతం ఫీజులు తగ్గింపు ఉంటుంది. తరువాత ఐతే ఎలాంటి తగ్గింపు ఉండదు. కాబట్టి అడ్వాన్స్‌గా మా కాలేజీలో చేర్పించండి అంటూ విద్యార్థుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ.. వారి తల్లి దండ్రులను సతమతం చేస్తూ, కాలేజి యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తుంది.

ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్‌కు గాలం



ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలను అతిక్రమించి, కళాశాలల యాజమాన్యాలు, పదవ తరగతి పరీక్షలకు నాలుగు నెలల ముందు నుంచే, కాలేజీల బ్రోచర్‌లు పట్టుకుని విద్యార్థుల ఇండ్ల చుట్టూ సిబ్బందిని తిప్పుతూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నా.. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. పాఠశాలలు, ట్యూషన్ సెంటర్ల నుంచి విద్యార్థుల తల్లిదండ్రు ల ఫోన్ నంబర్లు సేకరించి ప్రతి రోజు వారికి కాల్స్ చేస్తూ.. ముందుగానే అడ్మిషన్స్ తీసుకుంటే ఫీజులో తగ్గింపు చేస్తాం. అంటూ రీపీటెడ్ కాల్స్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారు.. కాలేజీలో చేర్పించడమే లక్ష్యంగా కాలేజీ సిబ్బంది వ్యవహరిస్తున్నారనీ ఇది సరైన విధానం కాదు. చదువు కొనుక్కోమని వ్యాపారం మొదలు పెడుతున్నారు. నిబంధనలపై అవగాహన లేని తల్లిదండ్రులు కొందరు అడ్వాన్స్‌గా అడ్మిషన్స్ తీసుకుని, పది ఫలితాలు వచ్చిన తరువాత కాలేజి మార్చుకోవాలని ఆలోచించి, అడ్వాన్స్‌గా ఇచ్చిన ఫీజు తిరిగి అడిగితే అవి వెనక్కి ఇవ్వకపోవడంతో.. హుండిలో వేశామని తల్లిదండ్రులు వాదులుకుంటున్నారు. గతంలో అకడమిక్ ఇయర్‌లో చాలా మంది ఇలా మోసపోయిన వారు ఉన్నారు. కాబట్టి తల్లి దండ్రులు సైతం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇకనైనా ఇంటర్ బోర్డు అధికారులు ఇలాంటి కాలేజీల యాజ మాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టీటీడీపీ సీనియర్ నాయకులు శ్రీరామోజు శివకుమార్

పదవ తరగతి పరీక్షలకు ముందు ఒక లెక్క తరువాత ఒక లెక్క...



ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనను ఏ మాత్రం పట్టించుకోకుండా, పదవ తరగతి పరీక్షలకు ముందు ఒక లెక్క. పరీక్షలు పూర్తి అయ్యాక ఒక లెక్క అనే విధానంతో కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులలో బ్యారాలు కొనసాగిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అలాగే కూకట్‌పల్లి ప్రాంతంలోని, ప్రయివేటు కార్పొరేట్ కళాశాలల్లో, అడ్మిషన్ ఓపెన్ అని బోర్డు పెట్టుకొని, అడ్మిషన్స్ దందా ధైర్యంగా చేసుకుంటున్నాయని, అకాడమిక్ ఇయర్ పూర్తి కాకముందే, పదో తరగతి విద్యా ర్థుల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి.. మా కళాశాలలో అడ్మిషన్ తీసుకోండి అంటూ కూరగాయలు కొనుక్కునే విధంగా బ్యారాలాడి అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. పిఆర్‌ఓలను పెట్టి అడ్మిషన్ చేయిస్తూ.. బ్రోకర్ దందా చేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయం ఇంటర్ బోర్డు అధికారుల, దృష్టికి తీసుకెళ్లిన ఫలితం మాత్రం ఉండటంలేదని అధికారులు ఏ మాత్రం పట్టించుకోవ డం లేదు. ప్రయివేటు, కార్పోరేట్ విద్యాసంస్థల యజమానులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఆఫర్ అనే పేరుతో అడ్మిషన్ చేసుకోవడం సిగ్గుచేటు. పదో తరగతి పరీక్ష కాక ముందే అడ్మిషన్ తీసుకుంటే ఒక లెక్క, పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యాక ఒక లెక్క... అనే విధానం కూడా శ్రీ చైతన్య నారాయణ కళాశాల యజమాన్యం తీసుకు వచ్చిందన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ముందస్తు అడ్మిషన్ తీసుకుంటున్న కార్పొరేట్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్‌లోని హనుమాన్ నగర్ బస్తీలో, ఇంటి ఇంటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ (ఎం) కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో.. వివిధ బస్తీలల్లో ఉన్నటువంటి, స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. సమ స్యలు పరిష్కరించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంద న్నారు. హనుమాన్ నగర్ బస్తీలో సమస్యలపై తనిఖీ చేయగా.. అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మంచినీటి సమస్య, వీధిలైట్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, బస్తీలోని బోరు రిపేరు, అండర్ గ్రౌండ్ డ్రయి నేజీ బాగు చేయాలని బస్తీవాసులు కోరారు. హనుమాన్ నగర్ బస్తీ దవాఖానాను ప్రతి రోజూ శుభ్రపరచాలి అని, వీటన్నిటినీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రం అయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి.ధర్మారావు, ఏ.రంగారెడ్డి, పోలయ్య, కృష్ణారావు, చలపతిరావు, జ్యోతి పాల్గొన్నారు.

జీడిమెట్లలో భారీ అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్లలోని సుభాష్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ప్లాస్టిక్ ట్రే గోదాంలో డంపు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. మంటలు ఎగిసిపడడంతో దట్టంగా పొగ అలుముకుంది. దాంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ప్లాస్టిక్, ఫైబర్ వంటి అగ్నికి సహాయ పడే పదార్థాలు గోదాంలో ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గోదాంలో మంటలు అంటుకున్నాయని గుర్తించిన కార్మికులు వెంటనే బయటకు పరుగు తీసి బయటపడ్డారు. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా లేదా అనే విషయం స్పష్టత రావాల్సి ఉంది.

భయాందోళనలో స్థానికులు....

దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళన చెందారు. గోదాంలో నిలువ ఉన్న రసాయన పదార్థాలు ఉంటే, అదనపు ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పోలీసులు, అగ్నిమాపక విభాగం ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ లేక వేరే కారణమా అనే దానిపై విచారణ కొనసాగుతోంది. సమీపంలోని పారిశ్రామిక యూనిట్లకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో జరిగిన ఈ ప్రమాదం భారీ ఆస్తి నష్టం, స్థానికుల భయాందోళనకు కారణమైంది. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ యజమానులు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం



నవతెలంగాణ-నిజాంపేట్

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చర్జి కొలను హనుమంత రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బాచుపల్లి పార్టీ కార్యాలయంలో ప్రగతి నగర్ రెండో డివిజన్‌కు చెందిన వీరస్వామికి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు పత్రాలను వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, 126వ డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మారావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివకుమార్, మల్లేష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

4వ డివిజన్ సమస్యలను పరిష్కరించండి..

ప్రగతి నగర్ నాలుగో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిం చాలంటూ వివిధ బస్తీలకు చెందిన కాలనీ వాసులు మంగళవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాల యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డిని కలిసి అభ్యర్థించారు. డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ కుమార్, ఒకటవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి,126వ డివిజన్ అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మారావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేకే ఆర్ట్‌క్రాఫ్ట్ అండ్ డోర్మకాబా ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ఆకాంక్షల కారణంగా నగరంలో పనితీరు ఆధారిత జీవనశైలి, యాక్సెస్ సొల్యూషన్‌ల కోసం డిమాండ్ పెరుగుతోంది. ఈ మార్పును గుర్తించిన జేకే ఆర్ట్‌క్రాఫ్ట్, డోర్మకాబాతో కలిసి లగ్జరీ గృహాలు, బోటిక్ హోటళ్లు, ఆధునిక కార్యాలయ స్థలాలకు అత్యాధునిక పరిష్కారాలను అందించే నగరంలోని అతిపెద్ద లైఫ్‌స్టైల్ షోరూమ్‌లలో ఒక దాన్ని గ్రాండ్‌గా ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ ప్రత్యేక అనుభవ కేంద్రం సౌందర్యాన్ని కార్యాచరణతో మిళితం చేసే ప్రీమియం లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల క్యూరేటెడ్ ఎంపికను ప్రదర్శిస్తుంది. ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, వివేకం గల ఇంటి యజమానుల కోసం రూపొందించబడిన ఈ షోరూం ఆధునిక జీవన వాతావరణాలను మెరుగుపరిచే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అన్వేషించడానికి ఒక-స్టాప్ గమ్యస్థానం. డోర్మకాబా ఇండియా ఎండీ నటేష్, జేకే గ్రూప్ ఇండియా చైర్మెన్ నేమ్‌చంద్ గాలా, ఐఐఐడీ చైర్మెన్ ఆర్చ్ నిరూప్ రెడ్డి, ఆర్చ్ పల్లవి అంచూరి, ఆర్చ్ రవి అంచూరి ఈ షోరూమ్‌ను అధికారికంగా ప్రారంభించారు. "అధునాతన, అధిక పనితీరు గల జీవనశైలి ఉత్పత్తులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ షోరూం ఆవిష్కరణ, చక్కదనాన్ని కలిపి, కస్టమర్లు వారి అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా పరిష్కారాలను అనుభవించ గల స్థలాన్ని సృష్టిస్తుంది" అని మార్కెట్ ఇండియా ఎస్‌వీపీ నటేష్ బాలకృష్ణ అన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయమే గెలిచింది

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలాపీర్



నవతెలంగాణ-నిజాంపేట్

ప్రణయ్ హత్య కేసులో న్యాయమే గెలిచిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలాపీర్ అన్నారు. కోటి రూపాయల సుపారీ తీసుకొని దళిత బిడ్డ ప్రణయ్‌ను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు నల్లగొండ జిల్లా కోర్టు తగిన శిక్ష విధించిందన్నారు. 2018లో కోటి రూపాయల సుపారీ ఇచ్చి తన అల్లుడు పెరుమాండ్ల ప్రణయ్‌ను మారుతీ రావు హత్య చేయించిన విషయం తెలిసిందే. హత్యకు పాల్పడ్డ వారిలో ఒకరికి మరణశిక్ష, ఆరుగురికి జీవిత ఖైదు నల్లగొండ జిల్లా కోర్టు విధించడం అభినందనీయమని సంఘం తెలిపింది. ఈ తీర్పుతో కుల దుర హంకారులకు కనువిప్పు కలగాలని సంస్థ అభిప్రాయపడింది. 2018 లో వైశ్య కులానికి చెందిన అమృతను పెరుమాండ్ల ప్రణయ్ మిర్యాలగూడకు చెందిన వ్యాపారవేత్త మారుతీ రావు కూతురు అమృతను, ప్రేమ వివాహం చేసుకున్నాడు. కుల అహంకారానికి లోనైన మారుతి రావు కోటి రూపాయల సుపారీ ఇచ్చి ప్రణయ్‌ని హత్య చేయించిన విషయం గుర్తు చేశారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకోగా.. మిగిలిన ఏడుగురు నిందితులను జిల్లా న్యాయమూర్తులు కఠిన శిక్షలు విధించారని అన్నా రు. కేసులో ఏ 2 శర్మకు ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మంగళవారం కె.వి.పి.ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. బాల పేరు ఎం.కృపాసాగర్ ఎం.కృష్ణసాగర్‌లు సంయుక్తంగా ఒక పత్రిక ప్రకటనలో నిందితులకు శిక్షలు పడడాన్ని హర్షించారు. ప్రణయ్ హత్య కేసులో న్యాయం వైపు నిలబడిన మీడియాకు. కె.వి.పి.ఎస్ తోపాటు కలిసి పనిచేసిన సామాజిక సంఘాలకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

సృష్టికి మహిళలే మణిహారం



- కొలుకుల శశికళ జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సృష్టికే మహిళలు మణిహారమని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని జగద్గిరి గుట్ట డివిజన్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సతీమణి కొలుకుల శశికళ జగన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని కన్యక పరమేశ్వరి ఆలయంలోని కమిటీ హాల్‌లో మంగళవారం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను ఆమె సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రవేశపెట్టి మహిళలకు గౌరవం లేకుండా చేసిందని ఆరోపించారు. మహిళల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని శ్రీదేవి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఉషారాణి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్వాహకులు రఘునందన్ రావు, హరిప్రియ, సిఓ.కిషోర్ కుమార్, డివిజన్ మహిళ నాయకురాళ్లు కొలుకుల జ్యోతి, వరమ్మ, సుజాత, లక్ష్మి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



- రూ.17 లక్షల 50 వేల విలువైన 700 కిలోలు స్వాధీనం
- సైబరాబాద్. ఎస్.ఓ.టి. బాచుపల్లి పోలీసుల దాడులు
- డ్రైవర్, క్లీనర్ సూత్రధారితో సహా అరెస్ట్

నవతెలంగాణ-నిజాంపేట్

నకిలీ పత్తి విత్తనాలను లారీల్లో తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. లారీలో తరలిస్తున్న 17 లక్షల 50 వేల విలువైన 700 కేజీల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యవసాయ శాఖ అధికారులకు సరుకును అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 9న పోలీసులకు కర్నూలు నుంచి నకిలీ పత్తి విత్తనాలు బీజీ-3 .14 సంచుల్లో సుమారు 700 కిలోల నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందింది. దీంతో బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఎస్.ఓ.టి పోలీసులతో కలిసి అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకోవడం జరిగింది. అందులో పోలీసులకు సమాచారం అందినట్టుగానే 700 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. నిందితుల వద్ద నుంచి మూడు సెల్ ఫోన్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కర్నూలుకు చెందిన ఆలూరు మాదన్న, కర్నూలు జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఆదర్శ, లారీ క్లీనర్ గొల్ల ఉదయ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు మాదన్న గతంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విత్తనాల కేసులో నిందితుడిగా ఉన్నాడు. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన లారీని, నకిలీ విత్తనాలను పోలీసులు సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఐఎన్‌టీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిమాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి తెలియజేశారు. ఎంతో బాధ్యత గల పదవి కాబట్టి బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి భాధ్యతలు అప్పగించిన ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరికి, కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డికి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌కి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుని కలిసిన వారిలో 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకెల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అరుణ మహిళా ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లులను ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి, వివిధ రకాల ఆటల పోటీలను ఇతరత్రా కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న మహిళల విజయాలను గౌరవించడానికి, లింగ సమానత్వాన్ని సమర్థించడానికి జరుపుకుంటారని, ఈ మహిళా దినోత్సవం ప్రచార థీమ్ లింగ సమానత్వాన్ని సాధించడం, నెమ్మదిగా పురోగతిని పరిష్కరించడం, ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లులు పాఠశాల మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'స్పార్క్లింగ్ సైబరాబాద్' దూకుడు

- ఒక్క నెలలోనే 24వేల లీటర్ల వ్యర్థాల నిర్మూలన




నవతెలంగాణ-సిటీబ్యూరో

సైబరాబాద్‌లో పట్టణ వ్యర్థాలను తగ్గించే దిశగా ఒక ముఖ్యమైన చర్యగా, ఇనార్బిట్ మాల్స్ 'స్పార్క్లింగ్ సైబరా బాద్' కార్యక్రమం, నిర్మాణ్ ఎన్జీవో భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి మద్దతుతో కేవలం ఒక్క ఫిబ్రవరి నెలలోనే 24వేల లీటర్ల పొడి చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితపు వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను విజయవంతంగా తొలగించింది. ఇనార్బిట్ మాల్స్, నిర్మాణ్ ఎన్జీవో, జీహెచ్ఎంసీ భాగస్వామ్యంతో "స్పార్క్లింగ్ సైబరాబాద్" ప్రాజెక్టును జనవరి నెలలో ప్రారంభించగా, ఈ యంత్రాలు ప్రస్తుతం ఇనార్బిట్ మాల్ నుంచి 4 కిలో మీటర్ల పరిధిలో పని చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఇనార్బిట్ మాల్స్ యాజమాన్యం మంగళవారం మాట్లాడుతూ కేవలం ఫిబ్రవరి 1 నుంచి 28వ తేదీ మధ్య ఈ ఆటోమేటెడ్ ఎలక్ట్రిక్ లిట్టర్ పికప్ యంత్రాల ప్రభావం చూసి తాము ఆశ్చర్యపోయినట్టు తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పరిశు భ్రతను మెరుగుపరచడానికి ఈ యంత్రాలు వ్యూహాత్మకంగా అధిక రద్దీ ఉన్న ప్రదేశాల్లో మోహరించబడ్డాయి. కొండాపూర్ (బొటానికల్ గార్డెన్), మాదాపూర్ (ఇనార్బిట్ మాల్, దుర్గం చెరువు పార్క్), హైటెక్ సిటీ (శిల్పారామం పార్క్, హైటెక్ సిటీ ఫుడ్ స్ట్రీట్, హైటెక్స్ ఆర్చ్), గచ్చిబౌలి (డీఎల్ఎఫ్) స్ట్రీట్ ఫుడ్ ఏరియా, రాయదుర్గం మెట్రో స్టేషన్) వంటి అధిక రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఈ యంత్రాలు చురుకుగా పని చేస్తున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. వారానికి 6 రోజులు పనిచేసే ఈ యంత్రాలు పరిశుభ్రమైన పార్కులు, టెక్ హబ్‌లు, బహిరంగ ప్రదేశాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, తద్వారా నివాసితులు, సందర్శకులు ఇద్దరికీ పర్యావరణాన్ని గణనీయంగా మెరుగుపరు స్తున్నాయి.

పర్వతాలతో పోటీపడుతూ..

భారతీయ సమాజంలో అన్ని రంగాల్లోనూ లింగ అసమానత స్పష్టంగా కనిపిస్తుంది. అసమానత వల్ల ఆమె నాలుగు గోడలు దాటి ప్రకృతిలో సంచరించే అవకాశాలు బహుస్వల్పం. ద్వారాలు మూసి ఉంటాయి. ఇక సాహస క్రీడలు, యాత్రలు, ట్రెక్కింగ్ వంటివి పురుషులకు మాత్రమే సాధ్యం అనే తరతరాల నమ్మకాన్ని వమ్ము చేస్తూ మేమూ చేయగలం అంటూ మహిళలు సైతం సాహస యాత్రలు చేస్తున్నారు. సంఖ్యా పరంగా తక్కువే కావచ్చు కానీ సాహస ప్రయాణాలు చేస్తూ కొండలు లోయలే కాదు దేశాలు, ఖండాలు దాటుతున్నది నేటి మహిళ. అద్భుత శిఖరాలపై జెండా ఎగురవేస్తున్నది. ఆ మహిళా ట్రెక్కర్లు ఏం చెబుతున్నారో చూద్దాం...



- వి. శాంతి ప్రబోధ
9866703223

ఇప్పటివరకు ఈ రంగాల్లో మహిళలు చాలా తక్కువ. అయితే లింగ అసమానతలపై అవగాహన పెంచుకుంటూ, ఇతరుల్లో అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నది ఆధునిక మహిళ. ఆ క్రమంలోనే అవుట్ డోర్ కార్యకలాపాల్లోకి వెళ్లే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పర్వతారోహణ, రాక్ క్లైంబింగ్, హైకింగ్, సర్ఫింగ్, ట్రెక్కింగ్ వంటి అనేక సాహస క్రీడల్లోకి మహిళలు ప్రవేశిస్తున్నారు. భూ ప్రపంచమే హద్దుగా ప్రయాణం సాగిస్తున్నారు. పురుషులతో కలసిపోయి మహిళలూ వెళుతున్నారు. అంతేకాకుండా పురుషాధిక్యత ఉన్న ఈ రంగంలో మహిళలు బృందాలుగా ఏర్పడి యాత్రలు చేస్తున్నారు. అలాంటి వారి కోసం లధాఖీ వుమన్ ట్రావెల్ కంపెనీ, హిమాలయాల్లో ట్రెక్కింగ్ గ్రూపులు నిర్వహిస్తున్నారు. సాహసమే ఊపిరిగా ఎవరెస్టు, కిలిమంజారో వంటి పర్వతారోహణ చేస్తున్నారు. అంతేనా ఆయా రంగాలలో ఉద్యోగాలు వెతుక్కుంటున్నారు.

కొత్తగా ఉంది



నేను చేసిన తుంబురు తీర్థం ట్రెక్ అడ్వెంచరస్, ఎడ్యుకేటివ్. కొత్తవాళ్లు చాలామందిని కలవడం, వాళ్ళ అనుభవాలు తెలుసుకోవడం, నా అనుభవాలు పంచుకోవడం కొత్తగా ఉంది. నేను మా ఆయన ఇద్దరం వచ్చాము. ఒక్కదాన్నే అయితే వచ్చేదాన్ని కాదేమో!

- రాధ, యోగ ట్రైనర్, హైదరాబాద్

భర్త ప్రోత్సాహంతో...



తుంబురు తీర్థం ట్రెకింగ్ బయలుదేరుతూ మా ఆయన నన్ను కూడా రమ్మన్నాడు. మూడు రోజులని నేను అంత ఆసక్తి చూపలేదు. తిరుపతి చుట్టుపక్కల చిన్న చిన్న ట్రెకింగ్‌లు మిత్రులు, మా ఆయనతో కలిసి చాలా చేశా. కానీ మూడురోజుల ట్రెక్ అంటే నా వల్ల కాదనుకున్నా. మా ఆయన ప్రోత్సాహంతో వచ్చా. ఒంటరిగా వచ్చిన మహిళలను చూస్తుంటే ఆశ్చర్యంతో పాటు ఆనందం కూడా కలిగింది.

- సంతోషి, తిరుపతి

వయసును మరిచిపోయి...



నేను ఒంటరి మహిళను. తెలిసిన గ్రూప్స్‌తో కలిసి టూర్లకు వెళ్తుంటాను. అయితే ట్రెక్కింగ్‌కి ఎప్పుడు వెళ్ళలేదు. యూ ట్యూబ్‌లో చూసి అలా ట్రెకింగ్ వెళ్లాలని అనుకున్నా. మార్గం కోసం అన్వేషించా. yhai ఇటువంటి ట్రెక్కింగ్‌లు నిర్వహిస్తుందని మిత్రులు చెప్పారు. yhai సభ్యత్వం తీసుకున్నా. శేషాచలం అడవుల్లోకి తుంబురు తీర్థం ట్రెక్కింగ్‌కి వచ్చా. ఇంత పెద్ద కొండలు, వాగులు వంకలు దాటుకుంటూ వచ్చినప్పుడు ప్రకృతి గొప్ప జీవిత సత్యాలు బోధించినట్లు అనిపించింది. నన్ను, నా వయసును మరిచిపోయేలా చేసి మరింత ధైర్యం, స్థైర్యం ఇచ్చింది. ఇక ముందు మరిన్ని ట్రెక్కింగ్‌లు చేస్తా.

- జి. వాణి, భీమవరం యోగ ట్రైనర్, హైదరాబాద్

అంతరాలు లేకుండా



నేనూ, నమ్రత గతంలో పూనాలో పనిచేశాం. అప్పుడు తనతో నేను కూడా ఒక ట్రెక్‌కి వెళ్ళా. కుటుంబంతో కాకుండా ట్రెక్కింగ్ గ్రూప్‌తో కలిసి వెళ్లడం కొత్త అనుభవం. అడవులు, కొండలు, పర్వతాలు ఆడ, మగ, చిన్న, పెద్ద, కుల, మత ప్రాంతాల అంతరాలు లేకుండా అందరినీ ఒకేలా ఆదరిస్తాయి. వాటి చెంత చేరిన మనుషులు కూడా కలసిమెలసి ఉండడం నాకెంతో నచ్చింది. మొదట్లో నేను నా దేశంలోనే నేన్నానా? అని సందేహం వచ్చేది. తోటి మనిషిని, ప్రకృతిని, పరిసరాల్ని ప్రేమించడం నేర్చుకున్నా. ట్రెక్కింగ్ తర్వాత మంచు కొండలు, దట్టమైన అరణ్యాలు, ప్రకృతితో ప్రేమలో పడిపోయా.

- ముక్త ఉమర్జీ, ఐటి ప్రొఫెషనల్, బెంగుళూరు

ఎన్ని చుట్టుకుంటాయో...



మా ఆయన పాతికేండ్లకు పైగా ట్రెకింగ్ చేస్తున్నాడు. నేను మాత్రం మూడేండ్లుగా ఆయనతో కలిసి వెళుతున్నా. మగవాళ్ళు వెళ్లినట్లు ఆడవాళ్లకు కుదురుతుందా! ఇంట్లోంచి బయటికి రావాలంటే ఎన్ని చూసుకోవాలి. మన కాళ్లకు ఎన్ని చుట్టుకుని ఆపేస్తాయో మీకు తెలియదా చెప్పండి. ఇప్పుడు ఇంట్లో ఇద్దరమే మిగిలాం. ఇద్దరం ట్రెక్కింగ్ అందిస్తున్నాం. ఒక్కదాన్నయితే రాలేనేమో!

- రత్న మాండ్య, కర్ణాటక

కొత్త కోణంలో



గతంలో హిమాలయ ట్రెక్కర్స్‌తో కలిసి ట్రెక్ చేశాను. హిమాలయ పర్వత పాదాల దగ్గరకు వెళ్తున్న ఉత్సాహం నన్ను నిలువనీయలేదు. కొత్తవారైనా అందరూ మనవాళ్లే అయిపోవడం నాకు చాలా నచ్చింది. చిన్న బాధ అనిపించినా ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ఒంటరిగా వెళ్లిన ఫీలింగ్ లేకుండా అందరూ కుటుంబ సభ్యుల్లా మెలగడం ట్రెక్కింగ్ పట్ల ఆసక్తి పెరిగింది. హై ఆల్టిట్యూడ్‌లో మంచు కొండల్లో జీవనం చూసి ఒకే దేశంలో ఎంత విభిన్నత అని ఆశ్చర్యపోయాను. జీవితాన్ని కొత్త కోణంలో చూడడానికి కొత్త ప్రాంతాలు, కొత్త మనుషులు దోహదం చేస్తాయి.

- నమ్రత బాగెల్, ఐటీ ఉద్యోగిని, ఒరిస్సా

సజీవంగా నిలుపుకుంటా..



చిన్నప్పటి నుంచి ప్రకృతిలోకి ప్రయాణం అంటే ప్రాణం. అన్ని పనులు వదిలి బయలుదేరుతా. నేను మా ఆయన ఇద్దరం కలిసి ట్రెకింగ్‌కి వెళ్లిపోతుంటాం. ఒకరోజు ట్రెకింగ్‌లు చాలా చేసాం. నేను ఒక్కదాన్నే ఎప్పుడూ వెళ్ళలేదు. సాంప్రదాయ కుటుంబంలో మహిళ ఒంటరిగా ట్రెక్ చేయడానికి మద్దతు ఇస్తారని అనుకోవడం లేదు. కానీ నా అభిరుచి, అభిలాష సజీవంగా నిలుపుకోవాలనుకుంటున్నాను.

- సుష్మ, తమిళనాడు

ఒంటరిగా పంపరు



మా అన్నయ్య, బంధువులతో కలిసి ట్రెక్కింగ్ చేయడం ఉత్తేజకరమైన అనుభవం. మా అన్నయ్య ఒక్కడే చాలా సార్లు ట్రెక్కింగ్‌కి వెళ్ళాడు. నన్ను మాత్రం పంపరు. పెళ్లయ్యాక నా భర్తతో వెళ్లచ్చు అంటారు. పోరాడి, పోట్లాడి మా అన్నయ్య సపోర్టుతో వచ్చాను. ఎందుకంటే పెళ్లి కాని ఆడపిల్లను కదా! భద్రత గురించి ఆలోచిస్తారు. ఏ కాలో చెయ్యో విరిగితే పెళ్లి ఎలా అవుతుందని వారి భయం. ఒంటరిగా పంపే ప్రసక్తే లేదు.

- మైత్రేయి ఆర్జే, కర్ణాటక

సమిష్టితత్వం అలవడుతుంది



మేఘాలయ, గోవా మాన్సూన్ ట్రెక్, చార్ధామ్, అహోబిలం ఉగ్ర స్తంభం, తుంబురు తీర్థం వంటి ట్రెక్ అనుభవాలున్నాయి. తోటి ట్రెక్కర్లు ఎవరూ ఈ వయసులో ట్రెక్కింగ్ అవసరమా అన్న ప్రశ్న వేయలేదు. కానీ మన సమాజంలో వృద్ధులు, మహిళలు ట్రెక్కింగ్ చేయలేరని ప్రజల నమ్మకం. ఆడపిల్లలు ట్రెక్ చేస్తే ఏ కాలో చెయ్యో విరిగితే పెళ్లి కాదని భయం. నేను వెళ్లిన ట్రెక్స్‌లో మహిళలు చాలా తక్కువ. ఉన్నవాళ్లు కూడా 40 లోపు వాళ్లే. 60 పైబడిన నాలాంటి వారు మరింత తక్కువ. ఉగ్ర స్తంభం వెళ్ళినపుడు యువ ట్రెక్కర్లు నా స్ఫూర్తితో తమ తల్లిని తీసుకువస్తామని చెప్పడం ఆనందం కలిగించింది. ట్రెక్కింగ్ వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆనందం కలుగుతుంది. పరస్పర సహకారం, సమిష్టితత్వం అలవడుతుంది. మానవ సంబంధాలు దృఢమవుతాయి. ఫిట్నెస్‌పై శ్రద్ధ పెడతాం. అది జీవన ప్రమాణాన్ని పెంచుతుంది.

- గిరిజ పైడిమర్రి, వైస్ ప్రెసిడెంట్, yhai విహంగ మహిళా విభాగం, హైదరాబాద్

భయాలన్నీ పోయాయి



పిల్లలతో, కుటుంబంతో టూర్‌కి వెళ్లడం అలవాటు. ట్రెకింగ్ ఈ మధ్యనే మిత్రుల ద్వారా పరిచయం అయింది. ఇది నా మూడో ట్రెక్. ఒకప్పుడు ట్రెక్కింగ్ చేయలేనేమో అనుకునేదాన్ని, భయపడేదాన్ని. ఇప్పుడు ఆ భయాలన్నీ పోయాయి. శారీరకంగా, మానసికంగా మహిళలు దృఢంగా ఉంటారని అనుభవం పూర్వకంగా చెబుతున్నాను. ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పుకున్నాక విస్తృతంగా ట్రెక్కింగ్ చేయాలని నా అభిలాష.

- సుమలత, టీచర్, మైసూర్

నేనేంటో తెలుసుకుంటూ...



వారాంతాల్లో ఎక్కడికి వెళ్లాలని పిస్తే అక్కడికి ఒక్కదాన్నే బ్యాక్ పాక్‌తో వెళ్లి పోతుంటా. అలా వెళ్లడం నాకు చాలా ఇష్టం. ఇలాంటి సందర్భాల్లో నాలోకి నేను ప్రయాణిస్తున్నట్లు ఉంటుంది. నేనేంటో నేను తెలుసుకుంటూ ఉంటా. ఇంట్లో వాళ్ళు మొదట భయపడ్డారు. కానీ ఇప్పుడు వాళ్లు అలవాటుపడ్డారు. ఇంతవరకు పెద్ద సవాళ్లు ఏమీ ఎదుర్కోలేదు.

- అంకిత, మైసూర్

పాల రైతులకు బకాయి బిల్లులు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమను ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేట్ సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయడెయిరీ, మదర్‌డెయిరీలు నష్టాల్లోకి నెట్టివేయబడుతున్నా యని తెలిపారు. విదేశాల నుంచి పాలను కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో విస్తరించి ఉన్న మదర్‌డెయిరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థను గట్టెక్కించా లంటే దాని ఆస్తులను అమ్మాల్సి వస్తుందని డెయిరీ చైర్మెన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. సంస్థలో అవినీతి పెరిగిపోవడం వల్లే నష్టాల పాలవుతున్నదని, రోజుకు లక్షా15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్న యాజమాన్యం వ్యాపారం చేయడంలో విఫలమవడమే నష్టాలకు ప్రధాన కారణమని అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. అదే విధంగా సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు అధికార యంత్రాంగం, సిబ్బంది కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు.

విజయడెయిరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సిన పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే సంస్థ, పాల ఉత్పత్తుల విక్రయాలను పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని కోరారు. రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న లీటర్ పాలకు రూ.5 చొప్పున చెల్లించాల్సిన అదనపు మొత్తాన్ని పాలరైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్, నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు, బూరుగు కృష్టారెడ్డి, చీరిక అలివేలు, చీరిక సంజీవరెడ్డి, కందడి సత్తిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, బబ్బూరి పోశెట్టి, రాగిరి కిష్టయ్య, ర్యాకల శ్రీశైలం, రేసు రామచంద్రారెడ్డి, గన్నెబోయిన విజయభాస్కర్, బోయిన ఆనంద్, ఎదునూరిమల్లేశం, గాడి శ్రీనివాస్, పల్లెర్ల అంజయ్య మచ్చ భాస్కర్, సిల్వెరు ఎల్లయ్య, భీమగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ లీడర్లను నియమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

శాసనసభ్యులు, మండలి సభ్యులు నిర్ణీత సమయానికే అసెంబ్లీకి రావాలని ఆదేశించారు. సభల్లో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపైనా, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపైనా చీల్చి చెండాడలని సూచించారు. బీఆర్ఎస్ మీద రాష్ట్ర సర్కారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎండిన పంటలు, అందని కరెంటు, సాగునీరు, కాలిపోతున్న మోటార్లు తదితర రైతాంగ సమస్యలపైనా, తాగునీటి కొరతపైనా సభలో లేవనెత్తాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయనీ, దీన్ని కూడా సభలో లేవనెత్తాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలని సూచించారు. ఆరు గ్యారంటీల అమలు లో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలన్నారు. దళిత బంధు, గొర్రెలు, చేపల పంపిణీ పథకాలను నిలిపివేయడాన్ని ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్‌కు చెందిన శాసనసభ, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.



యువత కోసం రాజీవ్‌యువవికాసం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువ వికాసాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదనీ, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్దిదారుడికి రూ.3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ పథకం కొరకు ఆన్‌లైన్‌లో ఏప్రిల్5 వరకు దరఖాస్తు చేసుకోవా లని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్దిదారుల ఎంపిక జరుగు తుందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని వివరించారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు.

చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి రూ.540 కోట్లు

చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం రూ.540 కోట్లు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసీ రివర్‌ను ఆనుకుని ఉందని మూసి పునర్జీవమైన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారాన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, అదేవిధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం వెల్లడించారు. హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విద్యాశాఖమంత్రి క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తమిళ ప్రజలను అవమానించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పాలని పార్లమెంట్‌లో డీఎంకే ఎంపీలు డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా డీఎంకే ఎంపీ కనిమొళి ప్రివిలేజ్ నోటీస్‌ను అందజేశారు. మంగళవారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయం అనంతరం విద్యాశాఖ పనితీరుపై చర్చ మొదలైంది. చర్చ ప్రారంభించాలని కాంగ్రెస్ సభ్యుడు దిగ్విజయ్ సింగ్‌కు డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ సూచించారు. ఇదే సమయంలో తమిళనాడు ప్రభుత్వంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలకు గానూ ఆయన క్షమాపణ చెప్పాలని డీఎంకే ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ గందరగోళం మధ్య జోక్యం చేసుకున్న ఖర్గే తాను ఉదయం మాట్లాడేటప్పుడు విద్యాశాఖ మంత్రి సభలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తోందని తెలిపారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని అర్థం వచ్చేలా ఓ హిందీ పదాన్ని వాడారు. దీనిపై అధికార పక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతిపక్ష నేత వాడిన పదజాలం ఖండించదగిందని దుయ్యబట్టింది. చైర్‌ను ఉద్దేశిస్తూ అటువంటి వ్యాఖ్యలు చేయడం క్షమించరానిదని రాజ్యసభా పక్షనేత జేపీ నడ్డా అన్నారు. ఖర్గే క్షమాపణలు చెప్పాలని, ఆయన అన్న మాటలను రికార్డుల నుంచి తొలగించాలని పట్టుబట్టారు. వెంటనే స్పందించిన ఖర్గే.. తాను ఆ పదజాలాన్ని వాడినందుకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. అయితే, అవి చైర్‌ను ఉద్దేశించి చేయలేదని, ప్రభుత్వ విధానాల గురించి అలా మాట్లాడానని స్పష్టత ఇచ్చారు. తన వ్యాఖ్యలు బాధపెట్టి ఉంటే క్షమించాలంటూ చైర్‌కు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్

లోక్‌సభలో సోమవారం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ప్రజలను అనాగరికులంటూ వ్యాఖ్యానించడంపై డీఎంకే ఎంపీ కనిమొళి తప్పుపట్టారు. కేంద్ర మంత్రి సభను తప్పుదోవ పట్టించారని, తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొంటూ ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం (ప్రివిలేజ్ మోషన్) ప్రవేశపెట్టారు. "తమిళనాడు ప్రజలు అనాగరికులు అంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని డీఎంకే, 8 కోట్ల మంది తమిళుల తరఫున నేను డిమాండ్ చేస్తున్నా. పీఎం శ్రీ పథకం విషయంలో తమిళనాడు ప్రభుత్వం ఎంఓయూపై సంతకాలకు అంగీకరించి, ఆపై వెనక్కి తగ్గిందని ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యల్లో ఏమాత్రం నిజం లేదు" అని అన్నారు. ఈ ప్రకటన పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేదేనని, ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొన్నారు. ఎంపి కనిమొళి ఇచ్చిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా పరిశీలించనున్నారు. ఒకవేళ స్పీకర్ గనుక ఆ తీర్మానాన్ని అంగీకరిస్తే దర్యాప్తునకు ఆదేశిస్తారు. అందులో ఉల్లంఘన జరిగినట్టు తేలితే క్రమశిక్షణా ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటారు

నల్ల దుస్తులతో డీఎంకే ఆందోళన

కేంద్ర ప్రభుత్వ హిందీని రుద్దే విధానాన్ని నిరసిస్తూ నిరసన తెలిపిన డీఎంకే ఎంపీలను అనాగరికులుగా కేంద్ర విద్యా మంత్రి చేసిన ప్రకటనపై నిరసనలు కొనసాగించారు. మంగళవారం, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభ్యంతరకరమైన ప్రకటనకు వ్యతిరేకంగా డీఎంకే ఎంపీల నేత త్వంలో పార్లమెంటు లోపల, వెలుపల పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా డీఎంకేకు మద్దతుగా నిలిచాయి. నిరసనకు డీఎంకే ఎంపీలు నల్లటి దుస్తులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. తమిళనాడులో పిల్లల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని కనిమొళి ఆరోపించారు. జాతీయ విద్యా విధానం, త్రిభాషా విధానాన్ని అమలు చేయకపోతే విద్యా రంగానికి నిధులు నిలిపివేస్తామని కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తోందని విమర్శించారు. తమిళనాడులో పిల్లలకు రావాల్సిన నిధులను నిలిపివేసే అధికారం కేంద్రానికి లేదని, కేంద్ర ప్రభుత్వం పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తోందని కనిమొళి ధ్వజమెత్తారు.

గత లోక్‌సభ ఎన్నికల వరకే ఇండియా బ్లాక్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన కారణం. తమిళనాడు, బీహార్ వంటి కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఇండియా బ్లాక్ కంటే ముందుగానే ఈ పార్టీల మధ్య పొత్తు వుందని కరత్ చెప్పారు. "లోక్‌సభ ఎన్నికల తర్వాత, తమకు ఒక వేదిక అవసరమా అని ఈ పార్టీలు ఆలోచించాల్సి వుంది. ఒకవేళ వుంటే దాన్ని ఎలా రూపొందించుకోవాలి అని కూడా ఆలోచించాలి. కేవలం ఎన్నికలను దృష్టిలో వుంచుకునే చేశారా? అన్న ప్రశ్నకు అదే గనుక అయితే ఇప్పుడు చేయాల్సిన అవసరమేమీ లేదు." అని కరత్ చెప్పారు.

కేరళలో బీజేపీ పనితీరు

దాదాపు దశాబ్ద కాలంగా సీపీఐ(ఎం) నేతృత్వంలోని సంకీర్ణం అధికారంలో వున్న కేరళలో పార్టీ ముందున్న సవాలు రాజకీయ పరమైనవే గానీ సంస్థాగతం కాదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూసినట్లైతే, కేరళలో కొన్ని భాగాల్లో, కొన్ని వర్గాల్లో బీజేపీ విస్తరించింది. "లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మా సమీక్షలో, ఈ అంశం చాలా స్పష్టంగా బయట పడింది. అంతర్జాతీయంగా సాధారణంగా మితవాదుల వైపు ప్రజల్లోకి పాకుతున్నది. కేరళ సమాజంలోనూ అలాగే వుంది. ఈ రాష్ట్ర మహాసభలో తీవ్రంగా చర్చిస్తున్న పలు అంశాల్లో ఇది కూడా ఒకటి" అని కరత్ చెప్పారు. ఇటీవల అన్ని వర్గాల్లో మతతత్వం బాగా పెరిగిందని, మత తత్వ శక్తులు కూడా దాన్ని బాగా ఉపయోగించుకుంటున్నాయని కరత్ చెప్పారు. "ఇది హిందువు లను, ముస్లింలను, క్రైస్తవులను, ఇతరులను ప్రభావితం చేస్తోంది. భారతదేశానికి ఇది మంచిది కాదు, దీన్ని సాంస్కృతికంగా, సామాజికంగా పరిష్కరించడానికి కొన్నిమార్గాలను మేం రూపొందించాం" అని చెప్పారు.

ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

పోర్ట్‌లూయిస్ : ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్"ను మోడీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోడీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోడీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పదేండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హెూలీకి పది రోజులే ఉంది. ఈ సారి హెూలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం" అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రధాని విదేశీ పర్యటనలకు వెళ్లడమేంటని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి.

యూపీఐ చెల్లింపులపైనా ఫీజు..

న్యూఢిల్లీ : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ), రూపే డెబిట్ కార్డుల ద్వారా నిర్వహించే లావాదేవీలపై మర్చెంట్ ఫీజులను తిరిగి వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించిన బ్యాంకింగ్ అసోసియేషన్ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం యూపీఐ లావాదేవీలపైన ఎటువంటి అదనపు చార్జీలు లేవు. కాగా.. వార్షిక ఆదాయం రూ. 40 లక్షల కంటే ఎక్కువ ఉన్న వ్యాపారుల యూపీఐ చెల్లింపుల మీద మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను మళ్ళీ తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు కేంద్రానికి పంపించారు. ఇది త్వరలోనే అమల్లోకి రానుందని రిపోర్టులు వస్తోన్నాయి. వీసా కార్డు, మాస్టర్ కార్డు వంటి డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల లావాదేవీలపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ చెల్లిస్తున్నారు. అదే తరహాలో యూపీఐ, డెబిట్ కార్డుల చెల్లింపుల పైనా కూడా చార్జీలు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే రూ.40 లక్షల కంటే తక్కువ ఆదాయం కలిగిన వ్యాపారులపై ఎలాంటి చార్జీలు ఉండవు. ఫిన్‌టెక్ సంస్థల ప్రతినిధులు ఇటీవల ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో భేటీలోనూ ఎండీఆర్ అమలు అంశాన్ని ప్రస్తావించారు.

పనిభద్రత కోల్పోతున్నా పట్టదా?

ట్రేడ్ యూనియన్లపై కార్పొరేట్ మీడియా దాడిని తిప్పికొట్టండి

- 80 శాతం కంపెనీల్లో యూనియన్లే లేవు..ఉత్పత్తికి ఆటంకం అనేది అసత్యప్రచారం
- కార్మికులకు తక్కువ వేతనాలు.. కంపెనీలకు అధిక లాభాలు : యువ కార్మికుల సదస్సులో సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు



యువ కార్మికుల్లారా మేల్కొనండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'యువ కార్మికుల్లారా..కార్మిక చట్టాలపై దాడి జరుగుతున్నా, పనిభద్రత కోల్పోతున్నా పట్టదా? కార్పొరేట్ల చేతిలో బానిసలుగా మారే ప్రమాదం ముంచుకొస్తున్నది. మేల్కొనండి. హక్కుల కోసం కొట్లాడండి. ట్రేడ్ యూనియన్లు అభివృద్ధికి ఆటంకం అని కార్పొరేట్ మీడియా చేస్తున్న దాడిని తిప్పికొట్టండి' అని యువ కార్మికులకు సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. దేశంలోని 80 శాతం పరిశ్రమల్లో యూనియన్లే లేవనీ, అలాంటప్పుడు ఉత్పత్తికి ట్రేడ్ యూనియన్లు ఎలా ఆటంకం అవుతాయని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో యువ కార్మికుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్నవారిలో 40 ఏండ్ల లోపు ఉన్న యువ కార్మికులే 76 శాతం ఉన్నారని చెప్పారు. కంపెనీల్లో కార్మికుల వేతనాలు తగ్గడం, కార్పొరేట్లలాభాలు పెరుగుతుండటాన్ని బట్టే శ్రమదోపిడీ ఏ స్థాయిలో జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చునన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మిక వర్గంపై దాడి తీవ్రమైందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా భారత్‌లో అసమానతలు రోజురోజుకీ పెరుగుతున్న తీరును ఉదాహరణలతో వివరించారు. చాలా పరిశ్రమలు అనధికారికంగా ఎక్కువ పనిగంటలను అమలు చేస్తున్నాయనీ, రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పెంచుకుంటూ పోతున్నాయని చెప్పారు. ఇప్పుడు కొత్తగా అప్రెంటీస్ విధానాన్ని తీసుకొచ్చి కేవలం స్టయిఫండ్ ఇచ్చి కార్మికుల శ్రమదోపిడీ చేస్తున్న కంపెనీల తీరును ఎండగట్టారు. కంపెనీల్లో కార్మికులు కలిసి ఐక్యంగా ఉండకుండా రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అప్రెంటీస్, డైలీవేజ్ ఇలా అనేక రకాలుగా కార్మికులను విభజించి పనిచేయించుకుంటున్న తీరును వివరించారు. కార్మికులతో పాత పనులే చేయిస్తూ ప్రమోషన్ల పేరుతో వారిని ట్రేడ్ యూనియన్ల నుంచి తప్పిస్తున్న విషయాన్ని ఎండగట్టారు. కార్మికులు శ్రమకు తగ్గ వేతనం అడిగితే అభివృద్ధి నిరోధకులు ఎలా అవుతారని ప్రశ్నించారు. బేసిక్ వేతనం పెంచకుండా కేవలం ఇన్సెంటీవ్‌లు ఇచ్చే ధోరణి పెరగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ మీడియా తప్పుడు ప్రచారానికి కౌంటర్ వాదనలు ఇవ్వాలని యువ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికవర్గంపై జరుగుతున్న దాడిని తిప్పకొట్టేందుకు యువ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు మాట్లాడుతూ..ఉత్పత్తి రంగంలో కార్మికుల భాగస్వామ్యం కీలకమైనదని చెప్పారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి, వస్తున్న మార్పులకు అనుగుణంగా యువ కార్మికులు తమలోని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఏఐ టెక్నాలజీ ప్రభావం కార్మికవర్గంపై పెద్ద ఎత్తున పడే అవకాశమున్న నేపథ్యంలో సాంకేతికంగానూ పరిణతి సాధించాలన్నారు. సామ్‌సంగ్ కంపెనీలో కార్మికుల పోరాట విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని యువకార్మికులను పిలుపునిచ్చారు. పరిశ్రమల్లో యువ కార్మికులు నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని దిశానిర్దేశం చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికవర్గం పై దాడి తీవ్రమవుతున్న ఈ సందర్భంలో సమరశీల పోరాటాల్లో యువ కార్మికులు ముందుండాలని పిలుపునిచ్చారు. బలమైన కార్మిక ఉద్యమాలను క్షేత్రస్థాయి నుంచి నిర్మించాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ మాట్లాడుతూ..కేవలం పనికే పరిమితం కాకుండా కార్మిక చట్టాలపైనా, పరిశ్రమల ఉత్పత్తిపైనా యువ కార్మికులు దృష్టి సారించాలన్నారు. లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికులపై జరుగుతున్న దాడి గురించి అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్వీ.రమ, జయలక్ష్మి, జె.మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శులు మధు, బి.మల్లేశం, పద్మశ్రీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు ప్రారంభం
- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. అనంతరం సభ గురువారానికి వాయిదా పడనుంది. సమస్యలపై సర్కారును ఇరుకున పెట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, ఆ పార్టీతోపాటు బీజేపీ, ఇతర పక్షాల సవాళ్లకు ధీటుగా సమాధానం చెప్పేందుకు అధికారపక్షం సిద్ధమయ్యాయి. గత బడ్జెట్ సమావేశాలకు సాంకేతికంగా, మొక్కుబడిగా హాజరైన బీఆర్ఎస్ పక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ రాకపై ఈసారి కూడా సర్వత్రా ఆసక్తి నెలకొంది. గవర్నర్ ప్రసంగించే రోజైన బుధవారంతోపాటు బడ్జెట్ ప్రతిపాదించే రోజు మాత్రమే ఆయన సభకు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్, మంత్రులు, ఇతర కాంగ్రెస్ సభ్యుల నుంచి విమర్శలు ఎదుర్కోవటం, వాటికి సమాధానం ఇవ్వటం గులాబీ బాస్‌కు ఇష్టం లేదని ఆయా వర్గాలు అభిప్రాయపడ్డాయి. అందుకే సాంకేతికంగా రెండు రోజులపాటు ఆయన సభకు హాజరవుతారని వివరించాయి. ఆ తర్వాత శాసనసభలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మండలిలో కవిత... తమ పార్టీ సభ్యులను ముందుండి నడిపిస్తారని బీఆర్ఎస్‌కు చెందిన ఓ సీనియర్ నేత వ్యాఖ్యానించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన, సీఎం రేవంత్‌పై టీడీఆర్ కుంభకోణానికి సంబంధించిన ఆరోపణలు, సీఎం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరస్పర విమర్శలు, నిధుల కోసం కేంద్రంపై యుద్ధం చేస్తామంటూ ముఖ్యమంత్రి ప్రకటనలు, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాల నేపథ్యంలో ఈ దఫా బడ్జెట్ సమావేశాలు హాట్‌హాట్‌గా కొనసాగనున్నాయి. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, వాటికి వడ్డీలు, బకాయిలకు సంబంధించి అధికార, ప్రధాన ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకునే అవకాశముంది. మరోవైపు తనకు శాసనసభాపక్ష నేత పదవిని ఇవ్వనందుకు నిరసనగా అసెంబ్లీకి డుమ్మా కొడుతున్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఈసారైనా సభకు వస్తారా? లేదా? అనేది చూడాలి. బడ్జెట్‌తోపాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లులకు ఈ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పిస్తారా? లేదా? అనేది కూడా తేలాల్సి ఉంది. సభను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై గురువారం జరిగే సభా వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించి, ఒక నిర్ణయం తీసుకోనున్నారు.

లక్నోకు ఎదురుదెబ్బ!

గాయంతో మయాంక్ యాదవ్ ఔట్



ముంబయి : ఐపీఎల్ 18 సీజన్ ఆరంభానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యువ పేసర్ మయాంక్ యాదవ్ గాయంతో సీజన్ తొలి దశ మ్యాచులకు దూరం కానున్నాడు. నిరుడు అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌పై అరంగేట్రం చేసిన మయాంక్.. గాయం నుంచి కోలుకుంటున్నాడు. బెంగళూర్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇటీవల మయాంక్ సాధన షురూ చేశాడు. మయాంక్ వేగంగా కోలుకుంటున్నాడని, బౌలింగ్ వర్క్‌లోడ్ సైతం పెంచుకుంటూ వెళ్తున్నాడని సమాచారం. ఐపీఎల్ మలి దశ మ్యాచులకు మయాంక్ అందుబాటులో ఉండే అవకాశం కనిపిస్తోంది. రూ.20 లక్షల కనీస ధరకు 2024లో మయాంక్‌ను తీసుకున్న లక్నో సూపర్‌జెయింట్స్ ఈ సీజన్‌కు రూ.11 కోట్ల ధరతో యువ స్పీడ్‌స్టర్‌ను అట్టిపెట్టుకుంది.

అఫ్గాన్ సభ్యత్వం రద్దు చేయండి

ఐసీసీకి హ్యూమన్ రైట్స్ వాచ్ లేఖ



న్యూఢిల్లీ : అంతర్జాతీయ క్రికెట్‌లో పోటీపడకుండా అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి మానవ హక్కుల వాచ్ (హెచ్ఆర్‌డబ్ల్యూ) అనే స్వచ్ఛంద సంస్థ లేఖ రాసింది. 'ఆగస్టు 2021లో అధికారం చేపట్టిన నాటి నుంచి తాలిబన్ ప్రభుత్వం అఫ్గాన్‌లో మహిళల ప్రాథమిక హక్కులను కాలరాస్తోంది. విద్య, ఆటలతో పాటు స్వేచ్ఛ, సమానత్వం నిరాకరిస్తున్నారు. మెన్స్ జట్టును అనుమతిస్తూ, మహిళలపై నిషేధం విధించి వివక్ష నిరోధక విధానాన్ని అఫ్గాన్ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంది. 2021 నుంచి అమ్మాయిల క్రికెట్‌కు ఐసీసీ నిధులు నిలిపివేశారు. అఫ్గాన్ అమ్మాయిల క్రికెట్ జట్టు విదేశాల్లో తలదాచుకుంటోంది. మహిళా క్రికెటర్ల శిక్షణ, వసతి, సౌకర్యాలు కోసం ఐసీసీ యథావిధిగా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. లేదంటే, మానవ హక్కుల ఉల్లంఘన కింద అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని రద్దు చేయండి' అని ఐసీసీ రాసిన ఈమెయిల్‌లో హ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. ఎన్‌జీఓ లేఖపై ఐసీసీ అధికారులు స్పందించాల్సి ఉంది.

డబ్ల్యూఎఫ్ఐపై సస్పెన్షన్ ఎత్తివేత

కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ నిర్ణయం



న్యూఢిల్లీ : రెండేండ్లుగా వివాదాలకు చిరునామాగా మారిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)పై నిషేధం ఎత్తివేస్తూ కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకుంది. 2023, డిసెంబర్ 24న డబ్ల్యూఎఫ్ఐపై వేటు వేసిన క్రీడాశాఖ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడటంతో సస్పెన్షన్‌ను తొలగిస్తూ మంగళవారం ఉత్తర్వులు వెల్లడించింది. నిషేధం ఎత్తివేయటంతో దేశవాళీ టోర్నమెంట్ల నిర్వహణతో పాటు అంతర్జాతీయ ఈవెంట్లకు జాతీయ జట్లను ఎంపిక చేసేందుకు రెజ్లింగ్ సమాఖ్యకు లైన్ క్లియర్ అయ్యింది. నిషేధం తొలగిస్తూ.. క్రీడాశాఖ కొన్ని షరతులను సైతం విధించింది. ' ఆఫీస్‌బేరర్ల నడుమ అధికార సమతూకం ఉండాలి. సస్పెన్షన్‌కు గురైన లేదా తొలగించిన అధికారులతో సంబంధాలు కొనసాగించకూడదు. ఇందుకోసం ఎగ్జిక్యూటివ్ కమిటీ అండర్‌టేకింగ్ 4 వారాల్లో సమర్పించాలి. లేదంటే న్యాయపరమైన చర్యలతో పాటు స్పోర్ట్స్ కోడ్ ప్రకారం చర్యలు తీసుకుంటాం. అన్ని స్థాయిల్లో సెలక్షన్స్ అత్యంత పారదర్శకంగా జరగాలని' క్రీడాశాఖ తన ఉత్తర్వులో పేర్కొంది.

నిషేధం ఎత్తివేతపై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు సంజయ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. 'రెజ్లింగ్ సమాఖ్య కార్యాలయంను ఇప్పటికే మార్చాం. త్వరలోనే ఎగ్జిక్యూటివ్ సమావేశం ఏర్పాటు చేసి సెలక్షన్ ట్రయల్స్‌కు సర్క్యులర్ జారీ చేస్తాం. క్రీడాశాఖ సూచించిన రూల్స్ పాటించేందుకు మాకు ఎటువంటి ఇబ్బంది లేదని' సంజయ్ సింగ్ తెలిపారు. మార్చి 25 నుంచి జోర్డాన్‌లో ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనుండగా.. ఈ టోర్నమెంట్‌కు జాతీయ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించాల్సి ఉంది. బిజెపి మాజీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు సంజయ్ సింగ్ అత్యంత సన్నిహితుడు. మహిళా రెజ్లర్లపై వేధింపుల అంశంలో బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని భారత స్టార్ రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ తదితరులు తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే.

కార్తీక్ రాజుకు టెన్నిస్ టైటిల్

ముగిసిన జాతీయ స్థాయి టోర్నమెంట్



హైదరాబాద్ : హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హెచ్ఓటీఏ), జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో వ్యాపారవేత్త, ఔత్సాహిక క్రీడాకారుడు కలిదిండి కార్తీక్ రాజు సత్తా చాటాడు. పురుషుల సింగిల్స్ (30 ప్లస్) విభాగంలో కార్తీక్ రాజు చాంపియన్‌గా నిలిచాడు. జెఐసి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన టైటిల్ పోరులో సూర్య పవన్‌పై కార్తీక్ రాజు 10-6పై అలవోక విజయం సాధించాడు. పురుషుల డబుల్స్ (30 ప్లస్) విభాగం ఫైనల్లో కార్తీక్ రాజు, సూర్య పవన్ జోడీ రన్నరప్‌గా నిలిచారు. డబుల్స్ ఫైనల్లో సిద్ధార్థ్ ఆలపాటి, తేజస్విని రావు జోడీ చేతిలో 5-10తో కార్తీక్, పవన్‌లు పరాజయం పాలయ్యారు. జెఐసిలో జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమానికి మాజీ ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూతురు ఐరా రాజుతో కలిసి కార్తీక్ రాజు సింగిల్స్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను అందుకున్నారు.



లక్ష్యసేన్ శుభారంభం

ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్

బర్మింగ్‌హామ్ : భారత యువ షట్లర్ లక్ష్యసేన్ ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ (సూపర్ 1000)లో శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్‌లో చైనీస్ తైపీ షట్లర్‌పపై లి యాంగ్‌పై 13-21, 21-17, 21-15తో మూడు గేముల్లో గెలుపొందాడు. మరో షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ 19-21, 16-21తో వరుస గేముల్లో ఫ్రాన్స్ ఆటగాడి చేతిలో పరాజయం పాలయ్యాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ ముందంజ వేసింది. తొలి రౌండ్లో 21-13, 10-21, 21-17తో సింగపూర్ షట్లర్‌ను చిత్తు చేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్, ఆద్య జోడీ 6-21, 15-21తో చైనా జంట చేతిలో తేలిపోయింది.

'దిల్ రూబా'.. న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా



కిరణ్ అబ్బవరం

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న మూవీ 'దిల్ రూబా'. ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకుడు. న్యూ ఏజ్ కమర్షియల్ మూవీగా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.

ఈ నేపథ్యంలో మంగళవారం హీరో కిరణ్ అబ్బవరం మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

■ ఈ సినిమా ఫైనల్ అవుట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్ అందరికీ బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా ఉమెన్ రెస్పెక్ట్ ఫీలయ్యేలా ఉంటుంది. మిగతా వారితో పాటు మహిళా ప్రేక్షకులు ఈ సినిమాని బాగా ఇష్టపడతారు. 2 గంటల 20 నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీల్ అవ్వరు. థియేటర్స్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి మూవీ చూశామనే ఫీలింగ్‌తో వస్తారు. 'క' కంటే ముందు చేసిన సినిమా కదా ఇందులో కొత్తగా ఏదీ ఉండకపోవచ్చు అనుకుంటారు. కానీ ఓ 10 నుంచి 20% సీన్స్ ఎక్కడైనా చూసినట్లు అనిపించినా మిగతా మూవీ మొత్తం న్యూ ఏజ్ కమర్షియల్ దారిలో వెళ్తూ ఆకట్టుకుంటుంది.

■ ఈ సినిమా చూస్తున్నప్పుడు లవ్‌లోని మ్యాజిక్ మూవ్‌మెంట్స్‌ను ఎంజాయ్ చేస్తారు. హీరో క్యారెక్టరైజేషన్ బాగుంటుంది. మనం సారీ, థ్యాంక్స్ ఎలా పడితే అలా చెప్పేస్తుంటాం. కానీ హీరోకు అలా చెప్పడం నచ్చదు. సారీ, థ్యాంక్స్ మాటలకు ఒక విలువ ఉందనేది అతని వెర్షన్. ఎక్స్ లవర్, ప్రెజెంట్ లవర్స్‌ను కలపడం కొత్తగా ఉంటుంది. ఇప్పటిదాకా ఎక్స్ లవర్‌తో కూడా ఒక స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు, మోరల్ సపోర్ట్ ఇవ్వొచ్చనే మంచి పాయింట్ ను మా మూవీలో చూస్తారు.

సాయికుమార్‌కు కొమురం భీమ్ జాతీయ పురస్కారం



సాయికుమార్

నటుడు సాయి కుమార్‌కి అరుదైన గౌరవం లభించింది. 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికి సాయికుమార్‌ని ఎంపిక చేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్థ సారధి, కో-చైర్మన్ నాగబాల డి.సురేష్ కుమార్, కన్వీనర్ కొమురం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు ఓ అధికారిక ప్రకటనలో తెలిపారు. గత 12 సంవత్సరాలుగా 'భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్' సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్‌ను అందిస్తున్నారు. గతంలో ఈ కొమురం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారంతో సన్మానించారు. ఈ అవార్డుతో పాటు జ్ఞాపికను, యాభై ఒక వెయ్యి రూపాయల నగదు అందిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈనెల 23వ తేదీ ఈ పురస్కరోత్సవం కొమురం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రంలోని ప్రమీల గార్డెన్స్‌లో జరుగనుంది. శాసనసభ్యులు కోవా లక్ష్మి, బిజేపి నాయకులు అరిగెల నాగేశ్వర రావు పర్యవేక్షణలో ఈ వేడుక జరుగనుందని నిర్వాహకులు తెలిపారు.

నవచిత్రం

గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవానికి రంగం సిద్ధం



దిల్‌రాజు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

ఈ మేరకు విధి, విధానాలు ఖరారు చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈనెల 13 నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చు.

గత పదేండ్లుగా ఇవ్వని నంది పురస్కారాల స్థానంలో ఇక ప్రతి ఏటా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరిట ఇవ్వనున్నారు. ఈ అవార్డులను ఉగాది రోజునే ఇవ్వాలని నిర్ణయించారు. 2013 నుంచి గత ప్రభుత్వం సినిమా అవార్డులు ఇవ్వనందున వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఒక్కో ఏడాదికి ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారం ఇవ్వనున్నారు. ఇక 2024వ సంవత్సరానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వ్యక్తిగత అవార్డులతో పాటు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, బాలల చిత్రం, జాతీయ సమైక్యత చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల సినిమాలకు గద్దర్ అవార్డులు అందజేయనున్నారు.

అలాగే యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు తొలి ఫీచర్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్ విభాగాల్లోను పురస్కారాలు, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.

తెలుగు సినిమా పై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాసే ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు ఇస్తాం. అలాగే పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్ రెడ్డి పేర్లతో అవార్డులను కొనసాగించాలని నిర్ణయించాం అని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు.

గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. అవార్డులు అనేవి కళాకారులకు మరింత ఉత్సాహాన్నిస్తాయి. అలాగే మరిన్ని మంచి పాత్రలు చేయాలనే బాధ్యతని కూడా పెంచుతాయి అని దిల్‌రాజు అన్నారు.

'కళ్లలో కాన రాకున్నా..'



విక్రమ్, దుషార విజయన్

హీరో విక్రమ్ నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ 'వీర ధీర సూరన్ పార్ట్ 2'. ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ కీలక పాత్రలు పోషించారు. హెచ్ఆర్ పిక్చర్స్ రియా శిబు నిర్మించిన ఈ సినిమా ఒక యాక్షన్ థ్రిల్లర్. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది అని చిత్ర బృందం తెలిపింది.

మంగళవారం మేకర్స్ ఈసినిమా నుంచి 'కళ్లల్లో కాన రాకున్నా..' అంటూ సాగే సాంగ్‌ని రిలీజ్ చేశారు. జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. శరత్ సంతోష్, రేష్మ శ్యామ్ తమ ఫ్లజెంట్ వోకల్స్‌తో మెలోడీ, గ్రేస్‌ని మరింత ఎలివేట్ చేశారు. రాజేష్ గోపిశెట్టి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకుంటున్నాయి. ఈ సాంగ్‌లో విక్రమ్, దుషార విజయన్ కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా ఉంది. ఈ లవ్ ట్రాక్ ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచింది.

విక్రమ్-దర్శకుడు అరుణ్ కుమార్-నిర్మాత రియా శిబు కొలాబరేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై ట్రేడ్ వర్గాలు, ప్రేక్షకులలో చాలా అంచనాలు ఉన్నాయి. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈనెల 27 ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : తేని ఈశ్వర్, ఎడిటింగ్ : జి.కె. ప్రసన్న, ఆర్ట్ డైరెక్టర్ : సి.ఎస్. బాలచందర్.

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్



ఇంద్రా రామ్

క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం' సినిమాతో డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమా ద్వారా ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. దర్శకుడు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు.

నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి.చూడమణి సహ నిర్మాత. ఈ చిత్ర టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. పరీక్షలు ముగిసి, వేసవి సెలవులు ప్రారంభమౌతున్నందున ఈ రిలీజ్ డేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పర్ఫెక్ట్ టైం. వినోదాన్ని ఆస్వాదించాలనుకునే స్నేహితులకూ ఈ మూవీ ఒక సరదా ప్రయాణంగా ఉంటుంది.

ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్ర కథని సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. ఆయన ఈచిత్రానికి కెమెరా వర్క్ కూడా అందిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్ - శ్రీ నాగేంద్ర తంగాల, సంగీతం - దావ్‌జాండ్, ఎడిటర్ - ఉత్తర, సహ నిర్మాత - వి చూడామణి, కొరియోగ్రఫీ - విజయ్ బిన్ని, విజయ్ పోలాకి.

భిన్న డివోషనల్ థ్రిల్లర్



ఆది సాయికుమార్, అవికాగోర్

కొత్త తరహా కథలతో రూపొందే డివోషనల్ థ్రిల్లర్స్‌కు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు అదే తరహాలో ఓ ఇంట్రెస్టింగ్ డివోషనల్ కథతో రూపొందుతున్న చిత్రం 'షణ్ముఖ' కూడా ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతోంది.

డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు.

'శాసనసభ' అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ, 'విడుదలకు ముందే ఈ సినిమా అన్ని డిజిటల్ హక్కులు, అన్ని భాషల శాటిలైట్ హక్కులు, థియేట్రికల్ హక్కులు ఫ్యాన్సీ రేటుకు అమ్ముడు పోవడం ఆనందంగా ఉంది. ఈ సినిమా క్రెడిట్ అంతా దర్శక, నిర్మాత షణ్ముగం సాప్పనిదే. రవిబసూర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్తుంది. అవికాతో పనిచేయడం హ్యాపీగా ఫీలయ్యాను. మంచి సినిమాకు తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. అలాంటి ఓ మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈ సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

డ్రగ్స్ మాఫియాపై 'అభినవ్' పోరాటం



శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిల్మ్ నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్' చేజ్డ్ పద్మ వ్యూహ. ఈ చిత్ర పోస్టర్, ట్రైలర్‌ను తెలంగాణా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,'ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సమాజ శ్రేయస్సు కోసం, లాభాపేక్ష లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించడం అభినందనీయం. ఇలాంటి చిత్రాలకు ప్రభుత్వ సహకారం తప్పకుండా ఉంటుంది. ట్రైలర్ ఎంతో ఇన్‌స్పైరింగ్‌గా ఉంది' అని తెలిపారు.

'గంజాయి, డ్రగ్ మాఫియా కబంధ హస్తాల్లో ఇరుకున్న గిరిజన అనాథ బాల కార్మికులను, హైదరాబాద్‌లోని ప్రముఖ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు యోగ, ఆర్మీ శిక్షణ తీసుకుని, ఆ గంజాయి, డ్రగ్ మాఫియాను ఎలా అంతం చేసారు అనే కథాంశంతో చిత్రం ఉంటుంది. బాలల చిత్రం అయినా యాక్షన్ సన్నివేశాలతో బలమైన కథాంశంతో, పూర్తిగా ఉత్కంఠ భరితంగా ఉంటుంది. సారథి స్టూడియో సహకారంతో ఈ చిత్రాన్ని పూర్తి చేశాను. తెలంగాణ విద్యార్థులకు అతి త్వరలో నూన్ షోగా థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం' అని దర్శక, నిర్మాత డా. భీమగాని సుధాకర్ గౌడ్ చెప్పారు.

ఈ చిత్రానికి కథ మాటలు పాటలు, నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్, సంగీతం: వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్: నందమూరి హరి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కానిస్టేబుల్‌పై అంతర్రాష్ట్ర దొంగ కత్తితో దాడి

- నాలుగు చోట్ల తీవ్రగాయాలు, ఖమ్మం తరలింపు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఐడీ పార్టీ కానిస్టేబుల్ నరేశ్‌పై అంతర్రాష్ట్ర దొంగ ఒకరు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సోమవారం రాత్రి జరిగింది. విధి నిర్వహణలో భాగంగా కానిస్టేబుల్ నరేశ్ స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నిఘాలో ఉన్నారు. బస్టాండులో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటాన్ని కానిస్టేబుల్ గమనించాడు. అతడిని పట్టుకుందామని దగ్గరకు వెళ్లేలోపే గమనించిన సదరు వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేశాడు. అతన్ని వెంబడించి వేంసూరు రోడ్డు శివారులోని శ్రీమెట్టాంజనేయస్వామి ఆలయం వద్ద కానిస్టేబుల్ అడ్డగించాడు. దాంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో సదరు వ్యక్తి నాలుగు చోట్ల కానిస్టేబుల్ నరేశ్‌ను తీవ్రంగా గాయపర్చి పరారయ్యాడు. తలపై రెండుచోట్ల, నమరగంతకు కింది భాగంలో, ఛాతీపై తీవ్రంగా గాయపర్చడంతో కానిస్టేబుల్ నరేశ్ శరీరమంతా రక్తసిక్తమైంది. గమనించిన స్థానికులు నరేశ్‌ను 108లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. కానిస్టేబుల్ నరేశ్‌పై దాడికి పాల్పడింది ఏపీలోని చాట్రాయి మండలం చిత్తాపూర్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగ తిరువీధుల సురేందర్‌గా పోలీసులు గుర్తించారు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని స్థానిక పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. పోలీసు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

సింబియాసిస్ యూనివర్సిటీలో విద్యార్థి మృతి

- రంగారెడ్డి జిల్లా నందిగామలో ఘటన

నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్



ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని సింబియాసిస్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగింది. పోలీసులు, తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన షాగ్నిక్ బాసు (22) యూనివర్సిటీ హాస్టల్‌లో ఉంటూ న్యాయశాస్త్రం మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి బాత్‌రూమ్‌కి వెళ్ళిన షాగ్నిక్ ఎంతకీ బయటికి రాకపోవడంతో తోటి విద్యార్థులు కిటికీ లోంచి గమనించగా అపస్మారక స్థితిలో కిందపడి ఉన్నాడు. వెంటనే విద్యార్థులు కళాశాల సిబ్బందికి సమాచారం అందిం చారు. సిబ్బంది అక్కడికి చేరుకుని బాత్ రూమ్ తలుపులు పగులగొట్టి.. అతన్ని చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలిం చారు. షాగ్నిక్‌ను వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియరాలేదు. యువసత్తా యూత్ అధ్య క్షులు లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదుట యువకులు నిరసన తెలిపారు. విద్యార్థి మృతిపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



నవతెలంగాణ-చిట్యాల

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ-2 ఈశ్వరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్ గ్రామానికి చెందిన మోత్కూరి కుమారస్వామి(35) తనకున్న మూడు ఎకరాల భూమిలో రెండేండ్లుగా పత్తి, మిర్చి పంట వేయగా దిగుబడి సరిగా రాలేదు. దీంతో పెట్టిన పెట్టుబడి రాక చేసిన అప్పులు పెరిగి వాటిని ఎలా తీర్చాలోనని మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున తన చేను వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి మోత్కూరి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

'కాళేశ్వరం' అప్పుల్ని రీస్ట్రక్చర్ చేయలేం

- ఆర్బీఐ గైడ్స్ లైన్స్ పేరుతో కేంద్రం తప్పించుకునే యత్నం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు, సంక్షేమ పథకాల అమలుకు ప్రస్తుతం గుదిబండగా మారిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్(కేఐపీసీఎల్) అప్పులను రీ స్ట్రక్చర్ చేయలేమని కేంద్రం సుతిమెత్తగా చెప్పింది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గైడ్ లైన్స్ ను అడ్డుగా చూపే ప్రయత్నం చేసింది. ఈ మేరకు మంగళవారం రాజ్యసభలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం స్పెషల్ పర్పస్ వెహికల్స్(ఎస్పీవీ) కింద చేసిన అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ సమాచారం ప్రకారం తెలంగాణలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడానికి ఏర్పాటు చేసిన ఎస్పీవీల ద్వారా కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (పీఎఫ్సీ లిమిటెడ్), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ ఈసీ) నుంచి నిధులు సమకూర్చాయని పేర్కొన్నారు. ఇందులో పీఎఫ్ సీ నుంచి రూ. 37,737.11 కోట్లు, ఆర్ఈసీ నుంచి రూ. 30,536.08 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అప్పుగా పొందినట్లు వెల్లడించింది. అయితే ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు(ఎన్‌బీఎఫ్‌సీ) రుణ ఖర్చు ఆధారంగా, అప్పుల రేట్లను నిర్ణయిస్తారని తెలిపారు. కాగా, కేఐపీసీఎల్ అభ్యర్థన మేరకు ఆర్ఈసీ లిమిటెడ్ ఇప్పటికే డిసెంబర్, 2024 వరకు పనులు పూర్తి చేయడానికి సమయం పొడిగించిందని వెల్లడించారు.

బహుళ ధృవ ప్రపంచానికి కృషి చేయాలి

- సీపీఐ(ఎం) నేతలు
- రెండు పార్టీల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలి
- సోవియట్ యూనియన్ నాటి సంక్షేమ పథకాలు కాపాడేందుకు కమ్యునిస్టులు పోరాటం
- రష్యాలో విద్యా, వైద్యం ప్రయివేటీకరణ కాకుండా ఆపగలిగాం
- కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాల్లో యువకులే అధికం
- ఎన్నికల్లో అవకతవకలు జరగకపోతే మేమే గెలుస్తాం : సీపీఐ(ఎం) ప్రతినిధుల బృందాన్ని కలిసిన రష్యా ఎంపీల బృందం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బహుళ ధృవ ప్రపంచానికి కృషి చేయాల్సి ఉందని రష్యా కమ్యూనిస్టు పార్టీ ఎంపీలతో సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు. మంగళవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఎకె గోపాలన్ భవన్) వద్ద సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, సీపీఐ(ఎం) కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్‌తో రష్యాలోని మాస్కో పార్లమెంట్ సభ్యులు నికోలే జి. జుబ్రిలిన్, టిమోఖోవ్ సెర్గీ కాన్స్టాన్టినోవిచ్ సమావేశమయ్యారు. అనంతరం సీపీఐ(ఎం) ఎంపీలు రాధాకృష్ణన్, అమ్రారామ్, బికాష్ రంజన్ భట్టాచార్య, సచ్చితానందం, వి.శివదాసన్, ఎఎ రహీమ్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్‌తో కూడిన బృందంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రష్యా ఎంపీలు అక్కడి రాజకీయ పరిస్థితులను వివరించారు. కమ్యూనిస్టు పార్టీకి 20 శాతం ఓట్లు వచ్చాయని, ఎన్నికల్లో అవకతవకలు జరగకపోతే గెలిచేవాళ్లమని అన్నారు. ఎన్నికల్లో జరిగిన అవకతవకల వల్లే కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం వెల్లడికావటం లేదని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఓటింగ్ వంటి పద్ధతుల్లో ఎన్నికలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. ఈ పద్ధతుల్లో ఓటింగ్ నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నామని అన్నారు. సోవియట్ యూనియన్ కాలం నాటి ఉచిత విద్యా, వైద్యం, ఇల్లు సంక్షేమ పథకాలను కాపాడేందుకు కమ్యునిస్టులు పోరాటం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ప్రయివేటీకరణ చేయాలని ప్రయత్నాలు చేసినప్పటికీ, కమ్యూనిస్టుల పోరాటంతో విద్యా, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రయివేటీక రించకుండా ఆపగలిగామని తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీలో పాత తరం నేతలుంటారని ప్రచారం ఉందని, అయితే అది తప్పు అని, 30-34 ఏండ్ల యువకులు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. కార్మిక పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని అన్నారు. ఇటీవలి కార్మికుల వయస్సు పురుషులకు 65 ఏండ్ల నుంచి 60 ఏండ్లకు తగ్గించాలని, మహిళలకు 60 ఏండ్ల నుంచి 55 ఏండ్లకు తగ్గించాలని దేశవ్యాప్తంగా రెఫరెండం నిర్వహిస్తున్నామని తెలిపారు. రష్యా కమ్యూనిస్టు నేతలకు సీపీఐ(ఎం) నేతలు దేశంలోని పరిస్థితులను వివరించారు. అలాగే ఎప్పటి నుంచో రష్యన్ కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ(ఎం) మధ్య ఉన్న సత్సంబంధాలను కొనసాగించాల న్నారు. ఇండియా, రష్యా దేశాల మధ్య ఎప్పటి నుంచో మంచి సంబంధాలు ఉన్నాయని, అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అంతేకాక అమెరికా వైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అందుకే బ్రిక్స్, షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో)లను పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

మహేష్‌కుమార్‌ను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్, సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థులు అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, విజయశాంతి, నల్లికంటి సత్యం...టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆయన సన్మానించారు. వారితో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేయాలని కోరారు. మిత్రపక్షమైన సీపీఐకి తమ పార్టీ సంపూర్ణ సహకారం అందించిందనీ, ఇదే మైత్రి కొనసాగాలని ఆకాంక్షించారు.

హాజీపూర్ ఘటనలో నిందితుడు శ్రీనివాసరెడ్డికి శిక్ష వేయాలి :మాజీ ఎంపీ వి.హనుమంతరావు

హాజీపూర్‌లో ముగ్గురు అమ్మాయిలపై లైంగికదాడి, హత్యలకు పాల్పడిన నిందితుడు శ్రీనివాసరెడ్డికి శిక్ష వేయాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. విచారణలో పురోగతి లేదని విమర్శించారు. మంగళవారం హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన కూతురు అమృతను దళిత సామాజికతరగతికి చెందిన ప్రణయ్ పెండ్లి చేసుకున్నారనే కారణంగా మారుతిరావు హత్య చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిన వ్యక్తికి ఉరిశిక్ష, మిగతా వారికి యావజ్జీవ శిక్ష పడిందని తెలిపారు. అప్పటి ఎస్పీ రంగానాథ్, మహేష్ భగవత్ కష్టపడి కేసును ఛేధించారని తెలిపారు. హాజీపూర్‌లో శ్రీనివాస్‌రెడ్డికి ఇప్పటివరకు శిక్ష అమలు కాలేదని చెప్పారు. వెంటనే అమలు చేయాలని న్యాయవాదులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కేసుల అమలు విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు.

నిరుద్యోగులు ప్రజాపాలనలో భాగం పంచుకోవాలి :టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ తెలిపారు. ప్రజాపాలనలో నిరుద్యోగులు భాగం పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పదేండ్లలో సాధ్యం కానీ గ్రూప్1, 2 ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్‌లో సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ హయాంలో లీకేజీలతో నిరుద్యోగులు భయంతో పరీక్షలకు దూరమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలుకు వారధిగా ఉందని చెప్పారు. గ్రూప్-1 రద్దుకు బీఆర్ఎస్ కుట్ర చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల వైపు నిలిచిందని చెప్పారు. ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

మొక్కజొన్న విత్తనాలు, పురుగుమందులపై నివేదిక ఇవ్వండి :వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి ఆదేశం

ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన సాగుచేసే రైతులు అకారణంగా అనారోగ్యానికి గురవుతున్నారని వ్యవసాయ రైతు, సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న విత్తనాలు, పురుగు మందులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీనిపై వ్యవసాయ కమిషన్‌కు అక్కడి రైతులు లేఖ రాయడంతో... కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. మొక్క జొన్న సాగుచేసే రైతుల వివరాలు, వేసిన విత్తనం, వాడిన పురుగుమందుల కంపెనీల వివరాలతో కూడిన సమాచారం వెంటనే కమిషన్‌కు చేర్చాలని సూచించారు. దీనిపై ప్రభుత్వానికి నివేదికను ఇస్తామని తెలిపారు.

'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు'లో

నిబంధనలు ఏకపక్షం

- ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ భద్రత పేరుతో విదేశీయులకు ప్రవేశాన్ని నిరాకరించడంతోపాటు విదేశీయుల బస, ప్రయాణం, తిరిగి రావడం వంటి విషయాలపై నియంత్రణను కేంద్ర ప్రభుత్వానికి కల్పించే కొత్త 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025' ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర హోం మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లులోని నిబంధనలు ఏకపక్షంగా ఉన్నాయని, ఉన్న హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. దేశ భద్రతకు, సమగ్రతకు ముప్పుగా భావించే విదేశీయుల ప్రవేశాన్ని, బసను నిషేధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుందని కొత్త బిల్లులోని ప్రధాన నిబంధన. అయితే కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని విమర్శించే విదేశీ మేధావులు, జర్నలిస్టులు, ఇతరులకు భారత్‌లో ప్రవేశం నిరాకరించే ధోరణి ఇప్పటికే ఉందని ప్రతిపక్ష పార్టీల నేతలు అన్నారు. భారతీయ-అమెరికన్ రాజకీయవేత్త కలిమసావంత్, బ్రిటిష్-భారత రచయిత నితాషా కౌల్‌లకు ప్రవేశం నిరాకరించడం పెద్ద వివాదాస్పదమైంది. కొత్త బిల్లు ప్రకారం, అత్యవసర పరిస్థితుల్లో వారెంట్ లేకుండా ఇమ్మిగ్రేషన్ అధికారులు విదేశీయులను అరెస్టు చేయవచ్చు. విదేశీయుల ప్రయాణాన్ని పరిమితం చేయడానికి, రక్షిత ప్రాంతాలలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి సంబంధిత అధికారులకు అధికారం ఉంటుంది.

ఏజెన్సీ గ్రామాల్లో నీటి ఎద్దడి

- వాగుల్లోని చెలమల నీరే
- వారికి జీవనాధారం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఏండ్లు గడిచినా ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ గ్రామాల్లో మాత్రం నీటి ఎద్దడి తీరడం లేదు. వేసవికాలం ప్రారంభమైందంటే తాగు నీటి కోసం గిరిజనులు, గిరిజనేతరులు అరిగోస పడాల్సిందే. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గిరిజన గ్రామాలైన చలపాక, బానాజీ బందం, ఎలిశెట్టిపల్లి, అల్లవారి గణపురంతోపాటు గొత్తి కోయగూడాలైన పులుకమ్మ వాగు, గుర్రాలబావి, గంటల గుంట, గుండెం గవాయి గ్రామాలన్నీ వాగు తీరం ఒడ్డు వెంబడి ఉంటాయి. ఈ గ్రామాలు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండటంతో బోర్లు వేసుకోవడానికి అటవీశాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ అనుమతులిచ్చినా ఊరికి ఒకటో రెండు బోర్లు మాత్రమే వేసుకోవాల్సి ఉంటుంది. ఈ బోర్లలోని నీరు చిలుము వాసనగా ఉంటుం ది. ఇతర అవసరాలకు తప్ప తాగడానికి పనిచేయవు. ఒక్క ఊరికి సుమారు 150 నుంచి 200 మంది జనాభా ఉంటారు. వేసవి కాలం మొదలైతే ఈ ఊర్లో ఉన్న చెరువు నీరు కూడా అడుగంటి పోతుంది. దాంతో గిరిజనులు, గిరిజనే తరులందరూ పిల్లాపా పలతో వారి సమీపాన ఉన్న వాగు నీటిపై ఆధారపడతారు. ప్రస్తుతం ఉదయం, సాయం త్రం సమయంలో వాగుల్లోకి వెళ్లి చలమలు తీసి ఆ నీటిని తెచ్చుకుంటున్నారు. మార్చి, ఏప్రిల్, మే ఈ మూడు నెలలు మాత్రం వారికి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. వేసవిలో గిరిజనులు ఆ వాగుల్లో నీటినే జీవనాధారంగా భావిస్తారు. సంవత్సరాలుగా నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఏజెన్సీ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

జనాభా విధానంపై ప్రత్యేక దృష్టి

పాపులేషన్ డైనమిక్స్ సెమినార్‌లో చంద్రబాబు

- పెద్ద కుటుంబాలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- ఇద్దరు పిల్లలకన్నా తక్కువ ఉంటే పోటీకి అనర్హులు చేయడంపై ఆలోచన



అమరావతి: రాష్ట్రంలో జనాభా విధానం రూపకల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పణాళిక శాఖ, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయాల అధ్వర్యంలో మంగళవారం పాపులేషన్ డైనమిక్స్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ జనాభాను సరైన రీతిలో పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిఉందని చెప్పారు. అంతకుముందు ఇదే అంశంపై వివిధ ప్రాంతాలు, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన డెమోగ్రఫీ నిపుణులు చర్చలు జరిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో జనాభా పెరుగుతుండగా, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గుతోందని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొత్తలో జనాభా పెరుగుతోందితప్ప భూమి, నీరు, ఆహారం వంటివి పెరగడం లేదని గుర్తించానని, అప్పట్లో ఒకరు లేదా ఇద్దరు చాలని కూడా చెప్పానని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితులతో తాను కూడా రియలైజ్ అవ్వాల్సివస్తోందన్నారు. పిల్లలు, యువత, వృద్ధుల మధ్య వయసు అంతరం పెరుగుతోందని, అందుకే పిల్లలు పెరగాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు వివరించాఉరు. జననాల రేటు అత్యధికంగా బీహార్‌లో మూడు శాతం ఉండగా, రాష్ట్రంలో 1.5 శాతం ఉందని, తమిళనాడులో ఽ1.4 శాతంగా ఉందని చెప్పారు. దేశంలోని అనేక మంది విదేశాలకు వెళ్లిపోతున్నం దున కూడా సమస్య పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో స్టెరిలైజేషన్ రేటు కూడా 70 శాతంగా ఉందని వివరించారు. సాధారణ ప్రసవమే ఉత్తమమైనదని, అయితే ఆసుపత్రుల్లో ఆపరేషన్ల ద్వారానే ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయని సదస్సుల్లో నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలపైనా ఆయన స్పందించారు. దీనివల్ల మహిళలు ట్యూబెక్టమీకి మొగ్గు చూపిస్తున్నారని, సంతానం తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణమని వ్యాఖ్యానించారు. అందుకే ఇకపై కొత్త విధానాలను తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇద్దరు కన్నా తక్కువ పిల్లలు కనేవారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా చేసే బిల్లును తీసుకువచ్చే విషయమై ఆలోచన చేస్తామని అన్నారు. విద్యా దీవన పథకాన్ని కూడా నలుగురు పిల్లలు ఉంటే నలుగురికీ 40 వేలు ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇక పెద్ద కుటుంబాలకు కూడా రేషన్ సరుకులు వంటివి ఎక్కువగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

ఆర్థికభారం వల్లనే

నేటితరం మహిళలు కొన్ని కారణాల వల్ల పిల్లలు కనేందుకు వెనకడుగు వేస్తున్నారని ఎస్ఆర్ఎం ఛాన్సలర్ పారివేందర్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా మహిళలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా భయపడుతున్నట్లు తాను భావిస్తున్నానని వ్యాఖ్యానించారు.. అలాగే ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కూడా పెరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్‌పై ప్రభావం

జననాల రేటు తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనపైనా ప్రభావం పడుతుందని అనేక మంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరగుతుండడం, దక్షణాదిలో తగ్గుతుండడం వల్ల సీట్లపై కూడా ప్రభావం పడుతుందన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు. ప్రసవ సమయంలో ఎక్కువగా జరుగుతున్న సిజేరియన్ల వల్ల కూడా మహిళల్లో భయం పెరుగుతోందని, అందుకే ట్యూబెక్టమీకి సిద్ధమవుతున్నారని అభిప్రాయపడ్డారు. కాగా మళ్లీ జనాభా పెరిగితే ఉద్యోగాల కల్పన పెద్ద సమస్యగా మారుతుందని కొంతమంది విద్యార్థులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం విశేషం. అయితే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుందని చంద్రబాబు బదులిచ్చారు. ఎఆర్ఎం యూనివర్శిటీ ద్వారా ఏటా 50 వేల మంది విద్యార్థులను భావి తరాలకు అందించాలని, వారికి ఉద్యోగాలు కల్పించే బాధ్యతను తాను తీసుకుంటామని హామీనిచ్చారు.

జమిలి పై సూచనలు, సలహాలకు వెబ్‌సైట్

న్యూఢిల్లీ : ఒక దేశం ఒక ఎన్నిక బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ త్వరలోనే ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రజల నుండి సూచనలు, సలహాలను ఆహ్వానించేందుకు వెబ్‌సైట్‌ను ప్రారంభించనుంది. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, 2024, కేంద్ర పాలిత ప్రాంతాలు (సవరణ) బిల్లు, 2024లను పరిశీలిస్తున్న సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్, బిజెపి నేత పి.పి.చౌదరి మాట్లాడుతూ, కమిటీ పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని చెప్పారు. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై తమ అభిప్రాయాలను పంచుకునేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని భావిస్తున్నామన్నారు. దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి, రాజ్యసభ సభ్యుడుడ రంజన్ గగోయ్, ఢిల్లీ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రాజేంద్ర మీనన్‌ల అభిప్రాయాలను కూడా ప్యానెల్ విందన్నారు. కమిటీ సభ్యులందరికీ వెబ్‌సైట్ ప్రజంటేషన్ ఇచ్చినట్లు చౌదరి చెప్పారు. 1952 నుండి 1967 వరకు దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయని, ఆ తర్వాతే ఆ సైకిల్ విచ్ఛిన్నమైందన్నారు. ఒకేసారి ఎన్నికల నిర్వహణకు 1980ల నుండి వివిధ వర్గాల నుండి డిమాండ్లు వస్తున్నాయన్నారు.

రెండు నెలల్లో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అన్ని అనుమతులు

- ఆ తర్వాత కేంద్ర ఆమోదం కోసం ప్రధానికి ఫైల్
- కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి గడ్కరీ హామీ : మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వెల్లడి
- నేషనల్ ప్రాజెక్టులు, రోప్ వే, ఇతర అంశాలపై గడ్కరీతో కోమటిరెడ్డి భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి అన్ని అనుమతులు ఇచ్చి, క్యాబినెట్ ఆమోదం కోసం ప్రధానికి పంపుతామని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్టు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం నాడిక్కడ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల, రఘువీర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఆర్అండ్‌బీ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్- విజయవాడ ఆరు లైన్ల రోడ్డు, 12 ఆర్వోబీలు తదితర అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఆ తర్వాత రాష్ట్రంలో పలు విమానాశ్రయాల గురించి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌ను కలిసి చర్చించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 2018-19లో రీజనల్ రింగ్ రోడ్డు ప్రకటించగా.. అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తర్వాత 14 నెలలుగా కేంద్రంతో టచ్‌లో ఉంటూ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసికెళుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే జంగారెడ్డి-భువనగిరి వరకు టెండర్లు పిలిచామన్నారు. '95శాతం భూసేకరణను కూడా క్లియర్ చేశాం. కేంద్రం నుంచి క్లియరెన్స్ వచ్చాక వారికి పరిహారం అందిస్తాం. అయితే, ఇంతకంటే ముందు కేంద్రం ఆమోదం కావాల్సి ఉన్న తరుణంలో కేంద్ర మంత్రితో చర్చలు జరిపాం. రెండు నెలల్లోనే అన్ని క్లియరెన్స్‌లు చేసి, కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపుతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు' అని మంత్రి తెలిపారు. అలాగే చౌటుప్పల్ (ఎన్‌హెచ్ 65పై) - అమంగల్ - షాద్‌నగర్ - సంగారెడ్డి (ఎన్‌హెచ్ 65పై) మీదుగా నిర్మిస్తున్న ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఫైనలైజ్ ప్రకటన చేస్తూ ఆమోదం తెలపాల్సిందిగా కోరినట్టు వివరించారు.

రెండు ప్యాకేజీలుగా హైదరాబాద్-విజయవాడ రహదారి

హైదరాబాద్-విజయవాడ ఆరు లైన్‌ల రహదారిని రెండు ప్యాకేజీలుగా నిర్మించాలని కోరగా... అందుకు కేంద్ర మంత్రి గడ్కరీ ఆమోదం తెలిపారని మంత్రి చెప్పారు. ఈ ఆరు లైన్‌ల రహదారిని మచిలీపట్నం వరకు విస్తరిస్తామని, ఇందుకు కన్సల్టెంట్‌ను పిలిచినట్లు గడ్కరీ చెప్పారన్నారు. అయితే, హైదరాబాద్-విజయవాడ వరకు ఇప్పటికే భూసేకరణ పూర్తైనందున త్వరితగతిన ఈ ప్రాజెక్ట్‌కు టెండర్లు పిలవాలని కేంద్రమంత్రిని కోరానన్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్యాకేజీలుగా ఈ రహదారిని నిర్మించేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. మొదటి ప్యాకేజీలో మల్కాపూర్-విజయవాడ, రెండో ప్యాకేజీలో విజయవాడ-మచిలీపట్నం వరకు నిర్మాణం జరిపేందుకు గడ్కరీ ఒప్పుకున్నారని, ఇప్పటికే ఆశాఖ అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. రూ.1,000 కోట్లతో రెండు ఆర్వోలు (రోడ్డు ఓవర్ బ్రిడ్జి) మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అలాగే శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 62 కిలోమీటర్లు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళుతుండటంతో అటవీ అనుమతుల కారణంగా అభివృద్ధి జరగలేదని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. దక్షిణ కాశీగా 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలం ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం కేంద్రప్రభుత్వం హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.1,200 కోట్లతో సోమశీల వద్ద కేబుల్ బ్రిడ్జి కోసం టెండర్లు పిలవడానికి, పర్వతమాల ప్రాజెక్ట్ కింద ఐదు రోప్‌లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. ఇందులో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి (2 కి.మీ) రోప్‌వే, భువనగిరి కోటకు (1 కి.మీ) రోప్‌వే, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు (2 కి.మీ) రోప్‌వే, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా (5 కి.మీ) నాగార్జునకొండను కలుపుతూ రోప్‌వే. మంథనిలోని రామగిరి కోట (2 కి.మీ) కు రోప్‌వే ప్రాజెక్టులు ఉన్నాయని వెల్లడించారు.

రామగుండం, కొత్తగూడెం ఎయిర్‌పోర్టులు మంజూరు చేయండి

అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి కోమటి రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రామగుండం, కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎయిర్‌పోర్టులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈప్రాంతాల్లో టెక్నికల్ ఫీజిబులిటి రిపోర్టును మరోసారి పరిశీలించాలని కోరారు. దాదాపు 20 ఏండ్లుగా మామునూరు ఎయిర్‌పోర్ట్ పేరు వింటున్నా... కార్యరూపం దాల్చలేదని చెప్పారు. కానీ.. సీఎం రేవంత్ ప్రత్యేక చొరవతో ఈ ఎయిర్ పోర్ట్‌కు లైన్ క్లియర్ అయ్యిందని గుర్తు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు, భారీ విమానాలు సైతం ల్యాండ్ అయ్యేలా ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరినట్లు చెప్పారు. మామునూర్ ఎయిర్‌పోర్టుకు 15 రోజుల్లో భూసేకణ పూర్తి అవుతుందన్నారు. తమ విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి... రాబోయే రెండున్నర ఏండ్లలో మామునూర్ ఎయిర్ పోర్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

వారం, పది రోజుల్లో తెలంగాణ భవన్ టెండర్లు

ఢిల్లీ తెలంగాణ భవన్‌కు సంబంధించిన డిజైన్లను పూర్తి చేసినట్టు మంత్రి తెలిపారు. వచ్చే వారం, పది రోజుల్లో పటౌడి హౌజ్‌లోని ఐదున్నర ఎకరాల్లో తెలంగాణ భవన్‌కు టెండర్లు పిలవ బోతున్నట్టు చెప్పారు. గత పదేండ్లు ఇరు రాష్ట్రాల మధ్య భూ పంపకాలు జరగనందున ఈ కొత్త భవన్ నిర్మాణం ఆలస్యమైందన్నారు. కానీ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు రోజుల్లోనే 42:58 నిష్పత్తిలో భూ విభజన సమస్యను పరిష్కరించిందని గుర్తు చేశారు. ఢిల్లీలో ఏ రాష్ట్రానికి లేనటువంటి గెస్ట్ హౌజ్ నిర్మాణం ఇక్కడ ఉంటుందన్నారు. 'రాష్ట్ర భవన నిర్మాణం అంటే ఆషామాషీ కాదు. కట్టినమంటే 500 ఏండ్లు ఉండాలి. ఢిల్లీలో నిజాం కట్టిన హైదరాబాద్ హౌజ్ చూడండి ఎలా ఉందో. అలా చెక్కుచెదరకుండా తెలంగాణ భవన్ నిర్మాణం చేస్తాం. అన్ని సదుపాయాలతో ఈ భవనం ఉంటుంది. తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ నే ఈ భవనాన్ని నిర్మిస్తోందని స్పష్టం చేశారు. ఎవరికీ ఇచ్చేది లేదు' అని స్పష్టం చేశారు.